www.truepointnews.com
ESTD 2024
PointNewsDaily
pointnewsdaily
ARN No: T/TG/2024/1040
Vol.I ISSUE 273
*Air Surcharge Extra Applicable

# పాయింట్

**Published From :** Vijaywada - Hyderabad - Delhi - Bengaluru
శనివారం 19, జూలై, 2025 | పేజీలు :12

# గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ.. 5,500 మందికి ఉద్యోగ, ఉపాధి

**అమరావతి:**




రాష్ట్రాన్ని 'గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ'గా అభివృద్ధి చేస్తామన్నారు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు. రాజధాని అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం నుంచి రెండు రోజులపాటు నిర్వహించే 'గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ 2025'ను సీఎం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలంటే ప్రస్తుతం కేజీకి రూ.400 ఖర్చు అవుతోందని, దీనిని రూ.100లోపు ఖర్చుకు తీసుకొచ్చినప్పుడే ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్‌ను తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ మేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని సూచించారు. వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరిగిన నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందన్నారు. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని దీని ఉత్పత్తి పెద్దఎత్తున జరగాలని సీఎం చెప్పారు.సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్‌దే. ఇంధన రంగంలో ఇదొక 'గేమ్ చేంజర్'గా మారుతుందని తెలిపారు. అయితే, తక్కువ ఖర్చుతో సామాన్యులకు అందుబాటులోకి తేవాలి. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించాం. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసేందుకు ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే, కాకినాడలో 'గ్రీన్ అమ్మోనియా' ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుంది. 160 మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. దీనివల్ల 7.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయి. 3 గిగావాట్ల సామర్థ్యంతో ఎలక్ట్రోలైజర్ల ద్వారా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తితో పాటు ఏపీలో సౌర, పవన, పంప్డ్ విద్యుత్ ఉత్పత్తికి అపారమైన వనరులు ఉన్నాయి. అమరావతిలో ఏఐ కేంద్రంగా క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దుతాం. రెండు రోజుల సదస్సులో 'అమరావతి గ్రీన్ హైడ్రోజన్' డిక్లరేషన్‌ను ప్రకటించాలి. ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలుపై సమీక్షిస్తా.

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు సీఎం సమక్షంలో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ప్రభుత్వం తరఫున అధికారులు, ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 10లక్షల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. దీనిద్వారా 5,500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రూ.35వేల కోట్ల పెట్టుబడితో కేఎస్ఏహెచ్ ఇన్‌ఫ్రా మచిలీపట్నంలో 150 టన్నుల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజన్, 600 టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. ఈ ప్లాంటు ద్వారా 5 వేల మంది ఉద్యోగాలు దక్కనున్నాయి. 2070 నాటికి కార్బన్ రహిత ఇంధనాలు వాడాలన్నది జాతీయ లక్ష్యమని పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, నిల్వ చేయడంపై దృష్టి సారించాలన్నారు. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్, పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు రాష్ట్రం ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. ఇంధన రంగంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలి. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్ర కాలుష్యం బారిన పడుతున్నామని చెప్పారు సీఎం. 'నెట్ జీరో' కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారం. రాష్ట్రంలో ఎకో సిస్టమ్‌ని ప్రారంభిస్తున్నాం. 400 కేటీపీఏ హైడ్రోజన్ డిమాండ్ ఉంది. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు నిర్మించేందుకు కృతనిశ్చయంతో ఉన్నాం. పరిశ్రమల ఏర్పాటుకు దేశంలో ఎక్కడా లేని విధంగా రాయితీలు ఇస్తున్నాం. ఇక్కడి కంటే వేరే రాష్ట్రంలో తక్కువగా ఇస్తుంటే ఆ విషయాన్ని మా దృష్టికి తీసుకొస్తే సరి చేసుకుంటాం.

గ్రీన్ హైడ్రోజన్‌కు గత పదేళ్లలో ప్రాధాన్యం ఏర్పడిందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ప్రస్తుత విద్యుత్ అవసరాల కోసం 40శాతం మేర.. ఇతర దేశాలపై ఆధారపడుతున్నామన్నారు. గ్రీన్ హైడ్రోజన్‌కు కేంద్రం 20 వేల కోట్ల బడ్జెట్ కేటాయించిందని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆయన సూచించారు. 2023, జనవరి 4న 'నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్'కు కేంద్ర కేబినెట్ అనుమతిచ్చిందని తెలిపారు. భవిష్యత్‌లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు ఏర్పాటే లక్ష్యంగా యువత వినూత్నంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. 'గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ 2025' సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన యువత కొన్ని గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులను ప్రదర్శనలో ఉంచారు. గ్రీన్ హైడ్రోజన్‌ను తక్కువ ఖర్చుతో ఎలా తయారు చేయాలి? దీనికి అవసరమైన మౌలిక వసతులు, వనరులు, సాంకేతిక పరికరాలు ఏమిటి? అనే అంశాలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు ఆసక్తిగా తిలకించారు. ఆయా ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకుని, వారిని సీఎం చంద్రబాబు అభినందించారు.

**పోలవరం ఎత్తుపైన రాజకీయం**

రాష్ట్ర విభజన కంటే వైసీపీ పాలన కాలంలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామనాయుడు అన్నారు. వైసీపీ చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ పాలనగాడిలో పెడుతున్నామన్నారు. వెంటిలేటర్ మీద ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐసీయూలోకి తీసుకొస్తున్నామని తెలిపారు. 2047 నాటికి తెలుగు జాతిని నెంబర్ వన్‌గా ఉంచాలని శ్రమిస్తున్నామని వెల్లడించారు. ప్రతిపక్ష హోదా లేని వ్యక్తి జగన్ అడుగడుగునా రాక్షసతత్వంతో అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్ట్ 41.5 నుంచి 45.7 మీటర్ల ఎత్తుపైన రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. పోలవరానికి విధ్వంసం తీసుకువచ్చింది జగన్ అంటూ విరుచుకుపడ్డారు. 2027, డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని.. 2025, డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి చేస్తామని మరోసారి స్పష్టం చేశారు. 45.72 మీటర్ల ఎత్తులో ఎలాంటి మార్పు లేదన్నారు. సెకండ్ ఫేజ్‌లో నిర్వాసితులకు పూర్తిగా క్లియర్ చేసి అప్పుడు దాన్ని 45.7 నీటిని నిల్వ చేస్తామని వెల్లడించారు. పోలవరం నిధులను కూడా మళ్లించిన వ్యక్తి జగన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. పోలవరం ఈ ఏడాది లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా నీటిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. పోలవరంలో, బనకచర్లలో వృధాగా పోయిన నీటిని, రాయలసీమకి పంపించాలన్నది తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. గోదావరిలో సుమారు మూడు వేల టీఎంసీల నీరు సముద్రంలో కలిసిపోతుందన్నారు. వరద సమయంలో మాత్రమే 200 టీఎంసీలు తరలించాలని ఆలోచన చేస్తున్నామన్నారు. రాష్ట్రాలు వేరు కావచ్చు పార్టీలు వేరు కావచ్చు కానీ తెలుగు ప్రజలందరూ ఒక్కటే అని.. ఆ నీటిని వినియోగించుకుని లబ్ధి పొందాలని చెప్తున్నామన్నారు. జగన్ పొరుగు రాష్ట్రానికి మేలు చేకూర్చే విధంగా మాట్లాడిన మాటలు విచిత్రంగా ఉన్నాయన్నారు. ఎగువ రాష్ట్రాల హక్కులు తీరిన తర్వాత వృధా జలాల సముద్రంలో కలిసిపోతున్నాయన్నారు. బనకచర్ల ప్రాజెక్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు ప్రైవేట్ వ్యక్తులను కూడా భాగస్వామి చేస్తామని చెప్పారు. ఆ ప్రాజెక్టు ద్వారా కచ్చితంగా ఆదాయం సమకూరే మార్గాలని చూస్తామని తెలిపారు. హంద్రీనీవకు జగన్ ఒక తట్టమట్టి గానీ, ఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రయత్నం చేస్తామన్నారు మంత్రి. వంశధార, తోటపల్లి ఏడాదిలో పూర్తిచేయాలని ఆలోచన చేస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు అందరం కలిసి చేస్తామని.. పార్టీ కార్యక్రమం ఎవరికి వారే చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.



# సీఎం తిరుపతి టూర్

**అమరావతి:**

ఇవాళ తిరుపతి పర్యటనలో పర్యటిస్తారు సీఎం చంద్రబాబు. గన్నవరం ఎయిర్ పోర్టు నుండి 10 గంటలకు బయలుదేరి.. 11 గంటలకు రేణిగుంట ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారు. 11.30 గంటలకు తూకివాకంలోని ఇంటిగ్రేటెడ్ వేస్ట్ మేనేజ్మెట్ యూనిట్ ను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 12.15 గంటలకి కపిల తీర్థం ఆలయం కపిలేశ్వర స్వామి వారి దర్శించుకొని.. మధ్యాహ్నం 1.15 గంటలకు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తారు. సాయంత్రం 4 గంటలకు సీఎం అలిపిరి కంచి పీఠం సందర్శిస్తారు. సాయంత్రం 5 గంటలకు రేణిగుంట ఎయిర్ పోర్టు నుండి విజయవాడకు తిరిగి బయలుదేరుతారు.

# ఏ క్షణమైనా మిథున్‌రెడ్డి అరెస్టు



**విజయవాడ:**

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది . ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. మిథున్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. ఆయనకి వ్యతిరేకంగా తీర్పు వెలువరించింది. ముందస్తు బెయిల్ పిటిషన్ ను కొట్టేసింది. దీంతో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఏ క్షణమైనా అరెస్టయ్యే అవకాశం కనిపిస్తోంది. హైకోర్టు, సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేయడంతో ఆయనపై అరెస్టు వారంట్ జారీ కోసం సిట్ అధికారులు శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో వేశారు. అయితే హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలకు సంబంధించి పూర్తి వివరాల్ని దానికి అనుబంధంగా సమర్పించాలని ఆదేశిస్తూ న్యాయాధికారి ఆ మెమో రిటర్న్ చేయటంతో.. వాటిని ఆఘమేఘాల పై సమర్పించారు. ఇప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లిపోయిన మిథున్‌రెడ్డి ఎక్కడ ఉన్నారో గుర్తించేందుకు సిట్ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ఆయన విదేశాలకు పారిపోకుండా ఉండేందుకు సిట్ ఇప్పటికే లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేసింది. ఆయన ఎక్కడ ఉన్నా పట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. మరోవైపు మిథున్‌రెడ్డి ఇవాళ మధ్యాహ్నం సిట్ ఎదుట విచారణకు హాజరై.. లొంగిపోతారనే ప్రచారం జరుగుతోంది.లిక్కర్ కేసులో తన ప్రమేయం లేకపోయినా.. రాజకీయ కక్షలో భాగంగా తనను అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని మిథున్ రెడ్డి పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ జరిపిన జస్టిస్ జెబి పార్థివలా, జస్టిస్ మహదేవన్ ధర్మాసనం.. అరెస్ట్ చేయకుండా ఛార్జ్ షీట్ ఎలా దాఖలు చేస్తారని ప్రశ్నించింది. సరెండర్ కావడానికి వారం రోజులు గడువు ఇవ్వాలని మిథున్ రెడ్డి తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వి ధర్మాసనాన్ని కోరగా.. దానికి సుప్రీం కోర్టు నిరాకరించింది. అయితే ఏపీ లిక్కర్ కేసులో మిథున్‌రెడ్డి ఏ4గా ఉన్నారు.



# తాడిపత్రిలో మళ్లీ టెన్షన్..టెన్షన్

అనంతపురం జిల్లా తాడిపత్రిలో మళ్లీ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. వైసీపీ ఆధ్వర్యంలో రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయితే ఈ సమావేశానికి పెద్దారెడ్డి హాజరుకాకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. పెద్దారెడ్డి మినహా మిగిలిన వైసీపీ నేతలు హాజరు కావచ్చని సూచించారు. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పెద్దారెడ్డి పిలుపునిచ్చారు. అయితే పెద్దారెడ్డి వ్యాఖ్యలపై టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి స్పందించారు. పెద్దారెడ్డిని తాడిపత్రిలో అడుగు పెట్టనివ్వబోమని హెచ్చరించారు. దీంతో తాడిపత్రిలో టెన్షన్ వాతావరణం నెలకొంది.అయితే తాడిపత్రిలో వైసీపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి న వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్టీ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ పలువురు హాజరయ్యారు. 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లు, క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరించారు నాయకులు. పెద్దారెడ్డిని తాడిపత్రికి రాకుండా కుట్రలు చేస్తున్నారంటూ వైసీపీ నేత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. జమిలి వచ్చినా, సాధారణ ఎన్నికలు వచ్చినా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి మనమంతా మిగతా 2లో..

# తల్లికి వందనం..'ప్రైవేటు'కు వరం.. ప్రభుత్వ బడులకు విద్యార్థులు దూరం!

**అమరావతి:**




ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ప్రోత్సహించడం కోసమే ప్రభుత్వాలు అమ్మఒడి, తల్లికి వందనం పేర్లతో అమ్మల ఖాతాలకు నగదు బదిలీ చేస్తున్నాయి. ప్రతి పథకంలో రాజకీయం ఉన్నప్పటికీ.. ఉద్దేశం ఏదైనా లక్ష్యం మంచిదే. కానీ, తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి బిడ్డకు రూ.13వేలు సమకూరుతుండడంతో తల్లిదండ్రులు ప్రభుత్వ స్కూళ్లు కాకుండా ప్రైవేట్ వైపు దారి మళ్లుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంట్లో ఉన్న పిల్లలు ఎంత మంది ఉన్నా డబ్బులు ఇస్తుండడంతో అందరినీ ఫీజులు ఇంకొంచెం కష్టపడి మరికొంత కట్టుకునైనా కార్పొరేట్ స్కూళ్లలో చదివించాలనుకునే తల్లిదండ్రుల సంఖ్య ఎక్కువవుతోంది. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గుతోంది. బడులకు వెళ్లే విద్యార్థులు భారీగా బారులు తీరుతున్నారని ప్రభుత్వం చెప్పుకుంటున్న విషయం వాస్తవమే కానీ, వారంతా ప్రభుత్వ బడులకు వెళ్లటం లేదన్నది అంతే నిజం.

క్షేత్రస్థాయి పరిశీలనలు చూస్తే, తాజా గణాంకాలు చెబుతున్నదేంటంటే 32.50 లక్షల మంది విద్యార్థులుండగా , ఈ ఏడాది వారి సంఖ్య 29.65 లక్షలు మాత్రమే. అంటే దాదాపుగా 3 లక్షల మంది విద్యార్థుల సంఖ్య తగ్గుదల ఈ ఏడాది నమోదైంది. రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న 43,922 పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి. మరో వైపు గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం చేపడుతున్న తరగతుల విలీనం కూడా విద్యార్థుల సంఖ్య తగ్గడానికి కారణంగా కనబడుతోంది. 3,4,5 తరగతులను కిలోమీటర్ల దూరం ఉన్న పాఠశాలలకు పంపడం వలన అక్కడ 1,2 తరగతుల విద్యార్థుల సంఖ్య 10 నుంచి 15 లోపే ఉండడంతో ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మిగులుతున్నాయి. దీంతో అలాంటి పాఠశాలలకు పంపేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సుముఖంగా లేరన్నదీ వాస్తవం. అవసరమైతే ఇంటి ముందుకే పాఠశాల బస్సును పంపే ప్రైవేటు బడివైపే మొగ్గు చూపడం కూడా సహజం.

అమ్మఒడి, తల్లికి వందనం పథకాలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు కూడా అమలు చేయడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య అమాంతంగా పడిపోతుందన్నది క్షేత్రస్థాయి పరిశీలన. దీంతో ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతోంది. మరో పక్క 4,750 ప్రభుత్వ మిగతా 2లో..




## తల్లికి వందనం..'ప్రైవేటు'కు వరం.. ప్రభుత్వ బడులకు విద్యార్థులు దూరం!

**మొదటిపేజీ తరువాయి**

బడుల్లో ఒక్క విద్యార్థి చేరలేదంటే పరిస్థితులెలా ఉన్నాయో తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారు 29.65 లక్షల మంది విద్యార్థులు కాగా, ప్రైవేట్ స్కూళ్లలో 38.90 లక్షల మంది చదువుతున్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. 202122 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 45.60 లక్షలుగా ఉన్న విద్యార్థుల సంఖ్య నాలుగేళ్లలో 29.65 లక్షలకు పడిపోయింది. యువ నాయకుడు నారా లోకేశ్ ఇప్పటికే విద్యాశాఖపై ప్రత్యేక దృష్టి సారించి మంచి సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారు. ఇదే పద్ధతిలో ప్రభుత్వ బడుల్లో పిల్లల సంఖ్య తగ్గకుండా చూసేందుకు తగిన సమాలోచనలు చేయాలి. ప్రభుత్వ బడుల్లో చదివే వారికే తల్లికి వందనం ఇవ్వాలని అనేవారు లేకపోలేదు. కానీ, దాని వల్ల రాజకీయంగానూ చిక్కుముడులు ఉంటాయి. మెగా డీఎస్సీతో టీచర్ల సంఖ్యను పెంచేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుంది. అదే విధంగా ప్రభుత్వ బడుల్లో కనీస వసతులు, అడ్వాన్స్డ్ కోర్సులు, ప్రస్తుత తరాలు కోరుకునే రోబోటిక్స్, ఇంగ్లీష్ ల్యాబ్, క్రాఫ్ట్ డిజైనింగ్, మ్యూజిక్, స్పోర్ట్స్, అమ్మాయిలు తమను తాము రక్షించుకునే తరహాలో కరాటే వంటి శిక్షణలను ప్రభుత్వ బడుల్లోనూ నేర్పించాలి. తద్వారా ప్రైవేట్ లో దొరికేవన్నీ ప్రభుత్వ బడుల్లో ఉన్నాయని తల్లిదండ్రులకు అవగాహన కలిగించినపుడు ప్రైవేట్‌ను దీటుగా ఎదుర్కొని ప్రభుత్వ బడుల్లో చిన్నారులు చదువుకునేందుకు ఆసక్తి చూపించే సంస్కరణలు చేపట్టడం అవసరం.




## తాడిపత్రిలో మళ్లీ టెన్షన్..టెన్షన్

**మొదటిపేజీ తరువాయి**

సమిష్టిగా పని చేయాలని కార్యకర్తలు, నేతలకు సూచించారు. అధికారులకు, పోలీసులకు నియోజకవర్గాల ఎమ్మెల్యేలే బాస్ లు గా మారిపోయారన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా భిన్నమైన రాజకీయ పరిస్థితులు ఉన్నాయన్నారు. తాడిపత్రి నియోజకవర్గంలోకి పెద్దారెడ్డిని ఎందుకు రానివ్వడం లేదు.? కోర్టు ఆదేశాలు కూడా అధికారులు పట్టించుకోవడం లేదుని ప్రశ్నించారు. తాడిపత్రిలో అహంకారపూరితంగా వ్యవహరిస్తున్న వారిపై కలిసికట్టుగా పోరాడుదామన్నారు. తాడిపత్రిలో పోలీసులు అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని.. ఇలాంటి వారికి ఎవరు భయపడాల్సిన అవసరం లేదన్నారు వెంకట్రామిరెడ్డి.

## హంద్రీనీవాపై చర్చకు సిద్ధమా..
# గడికోట సవాల్

**కర్నూలు:**

16 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతూ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. చంద్రబాబు ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టును కూడా ప్రారంభించలేదని, పూర్తి చేయలేదని విమర్శించారు. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. వ్యవసాయ రంగానికి దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఐదేళ్లలో హంద్రీనీవా పూర్తి చేయాలని వైఎస్సార్ భావించారని చెప్పారు. ప్రాజెక్టులను నాశనం చేసిన చంద్రబాబు... మళ్లీ జగన్ ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. కర్నూలు నుంచి హైకోర్టును, లా యూనివర్సిటీని తరలించారని విమర్శించారు. చంద్రబాబు చేస్తున్న ద్రోహం గురించి ప్రజలు ఆలోచించాలని చెప్పారు. 16 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఏం సాధించారో చెప్పాలని డిమాండ్ చేశారు.

అనంతపురం కరువు నుంచి బయట పడింది అంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి చలవేనని శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన చేపట్టిన ప్రాజెక్ట్ ద్వారా కియా పరిశ్రమకు నీరు అందుతున్నదని, ఇప్పుడు వైఎస్సార్ పేరు చెప్పకుండా తానే మొత్తం చేస్తున్న అని చంద్రబాబు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో వైఎస్సార్ పని చేశారని, 98లో మీరు ఇచ్చిన జీవో, 2004లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన జీవో గురించి చర్చించడానికి మీరు, మీ నాయకులు సిద్ధమా? అని శ్రీకాంత్ రెడ్డి సవాల్ విసిరారు. చంద్రబాబుకు చిత్త శుద్ధి ఉంటే గుండ్రేవుల, వేదవతి, రాయలసీమ లిఫ్ట్ పూర్తి చేస్తామని చెప్పాలని డిమాండ్ చేశారు. రాయలసీమను రత్నాల సీమ చేస్తానని మాట్లాడుతున్న చంద్రబాబు.. కర్నూలులో హైకోర్టు ఎందుకు వద్దన్నారని, ఇక్కడ ఉన్న లా యూనివర్సిటీ ఎందుకు తరలించారని ప్రశ్నించారు.




## వేల ఎన్‌కౌంటర్లు.. వందల మంది హతం..తప్పు చేస్తే అక్కడంతే!



శాంతిభద్రతలు గాడితప్పుతూ.. గూండారాజ్ కొనసాగుతున్న యూపీలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'బుల్లెట్ రాజ్'తో బుద్ధి చెబుతున్నారు. శాంతిభద్రతలు కాపాడటంతో పాటు నేరనిర్మూలనే లక్ష్యంగా నేరస్థులపై కఠిన వైఖరి అవలంబిస్తున్నారు. ఒక్క రోజులో 14 ఎన్‌కౌంటర్లు జరిగాయంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోంది. "ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాల మేరకు నేరస్థులపై ఉక్కుపాదం మోపుతున్నామంటూ అక్కడి పోలీసులు బుల్లెట్ల మోత మోగిస్తున్నారు.

ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 15వేల ఎన్‌కౌంటర్ ఘటనలు నమోదైనట్లు యూపీ పోలీసులు వెల్లడించారు. అంటే ఎనిమిదేళ్ల కాలంలో దాదాపు 30 వేలమందికిపైగా నిందితులను అరెస్టు చేసి జైల్లో పెట్టారు. పోలీసులపై దాడి చేసిన ఘటనలకు కొదవలేదు. అందుకే అలా ఎదిరించిన వారి బెండు తీసి చిప్పకూడు తినిపిస్తున్నారు. పోలీసులపై తిరగబడిన కేసుల్లో సుమారు 9వేల మంది కాళ్లకు తుపాకీ గాయాలైనట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. పరారీలో ఉన్నవారు, తరచూ నేరాలకు పాల్పడే వారికోసం చేపట్టిన ఆపరేషన్లలో 238 మంది చనిపోయినట్లు యూపీ రాష్ట్ర డీజీపీ రాజీవ్ కృష్ణ వెల్లడించారు.


"మేరఠ్ జోన్‌లో ఎన్‌కౌంటర్లు అత్యధికంగా చోటుచేసుకున్నాయి. 7969 మంది నేరస్థులను అరెస్టు చేశారక్కడ. ఆగ్రా జోన్‌లో 5529 మంది, బరేలీ జోన్‌లో 4383, వారణాసిలో 2029 మంది నేరస్థులను అదుపులోకి తీసుకున్నారు. కమిషనరేట్‌ల విషయానికొస్తే.. గౌతమ్‌బుద్ధ నగర్‌లో అత్యధికంగా 1983 మంది నేరస్థులను అరెస్టు చేయగా 1180 మందికి గాయాలయ్యాయి. ఘాజియాబాద్‌లో 1133 మందిని అరెస్టు చేసినట్లు పోలీస్ బాస్ స్పష్టం చేశారు. ఇలా అసాంఘిక శక్తుల పీచమణచడం వల్లే 2017 నుంచి తీసుకున్న కఠిన చర్యలతో ఇప్పు డు దేశంలోనే యూపీ అత్యంత సురక్షిత రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందన్నారు.

## దేశవ్యాప్తంగా బిల్లులు బెంబేలెత్తిస్తుంటే
# అక్కడ మాత్రం ఫ్రీ కరెంట్!



దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలో చూసినా కరెంట్ బిల్లులు సామాన్యులను బెంబేలెత్తిస్తున్నాయి. కానీ ఆ రాష్ట్రంలో మాత్రం ప్రభుత్వం కరెంట్ ఫ్రీ అని ప్రకటించింది.అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నవేళ..బీహార్ ప్రజలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. ఉచిత విద్యుత్ పథకాన్ని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ప్రకటించారు. గృహ వినియోగదారులందరికీ ప్రతి నెలా 125 యూనిట్ల విద్యుత్ ఉచితంగా పంపిణీ చేస్తామని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. దీనివల్ల 1.67 కోట్ల కుటుంబాలకు లబ్ది చేకూరుతోందన్నారు. ఉచిత విద్యుత్ పథకాన్ని ఆగస్ట్ నుంచే అమల్లోకి తీసుకు వస్తున్నట్లు సీఎం నితీశ్ స్పష్టం చేశారు. అంటే జూలై కరెంట్ బిల్లు కూడా కట్టనవసరం లేదన్నమాట. 125 యూనిట్ల విద్యుత్ వాడకంపై బిల్లు వసూలు చేయరు. ఇప్పటికే బీహార్ ప్రజలకు చౌకగా విద్యుత్ సరఫరా అందిస్తోంది. వచ్చే మూడేళ్లలో 'కుటీర్ యోజన పథకం' కింద రాష్ట్రంలో 10వేల మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ముందుకువెళుతోంది. గృహ వినియోగదారులకు 125 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం వల్ల..బీహార్ ప్రభుత్వ ఖజానాపై రూ.16వేల కోట్ల భారం పడనుంది. మూడేళ్లలో బీహార్ ను 10వేల మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యానికి పెంచుతామని ఆయన ప్రకటించారు. 'కుటీర్‌జ్యోతియోజన' పథకం కింద పేదలకు సోలార్ ప్యానెళ్లను ప్రభుత్వమే ఖర్చు భరించి అమరుస్తుందని స్పష్టం చేశారు.అయితే ఫ్రీ కరెంట్ అనేది అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సీఎం నితీశ్ ప్రకటన ఓ రాజకీయ డ్రామాగా ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్ కొట్టిపారేశారు. ఇప్పటి వరకూ ఏ ఒక్కరికీ ఉచిత కరెంట్ ఇవ్వలేదన్నారు. ట్విస్ట్ ఏంటంటే, కూటమికి సారథ్యం వహిస్తోన్న తేజస్వి ప్రతాప్ కు అధికారమిస్తే గృహ వినియోగదారులకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా పంపిణీ చేస్తామని ప్రకటించడం సంచలనంగా మారింది.

## 26నుంచి రాష్ట్రవ్యాప్త పర్యటన



రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు పాత్ర పోషిస్తానని, అందులో భాగంగా ఈ నెల 26నుంచి రాష్ట్రవ్యాప్త పర్యటనకు శ్రీకారం చుడుతున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. విశాఖలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముందుగా రాయలసీమ జిల్లాలు, అనంతరం ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో పర్యటిస్తానని పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పరశురామరాజు పాల్గొన్నారు.

జాతీయవాదం లేని గ్రామం లేదు. బీజేపీ వాసన లేని వీధి లేదు. సబ్ కా సాథ్... సబ్ కా వికాస్.. అంటూ ప్రతి ఇంటికీ వెళతాం. రాష్ట్రంలో ప్రతిగ్రామగ్రామాన కాషాయ జెండా రెపరెపల్ని చూడటమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. దేశంలో ఏ పార్టీకైనా బలోపేతం అవ్వాలన్నదే లక్ష్యంగా ఉంటుంది. మేం అందుకు అతీతం కాదు. అయితే దేశ ప్రయోజనాలే బీజేపీకి ముఖ్యం. అందులో భాగంగానే రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ పెద్దలతో లాబీయింగ్ చేసి రాష్ట్ర అభివృద్ధి కోసం ఏపీ బీజేపీ కృషి చేస్తుందని చెప్పారు. అదే సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వంతో కలసి కృషి చేస్తాం. కూటమి పార్టీలు ఉమ్మడిగానే స్థానిక సంస్థల్లో అభ్యర్థుల్ని పోటీకి దించుతాయి. బీజేపీ శ్రేణులకు సముచిత ప్రాధాన్యం ఉంటుంది. మరో మూడేళ్లలో అమరావతి, పోలవరం పూర్తి చేసి ప్రజల మెప్పు పొందుతాం' అని అన్నారు

## రాష్ట్రంలో ఐదు రోజులు
# విస్తారంగా వర్షాలు



విశాఖపట్నం: రాబోయే ఐదు రోజులు.. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. పిడుగులతో కూడిన వర్షాలతోపాటు ఈదురు గాలులు వీచే అవకాశముందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలకు అవకాశం ఉందన్నారు. ఆదివారం ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నామన్నారు. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చన్నారు. శుక్రవారం డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, ప్రకాశం, ఏలూరు, అల్లూరి సీతారామరాజు, కృష్ణా, పల్నాడు, అనకాపల్లి తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి.



## అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**తాళ్లపూడి:**

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి తెలిపారు. తాళ్లపూడి, పెద్దేవం, వేగేశ్వరపురం అన్నదేవరపేటలో అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలనే దృఢసంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నట్లు చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో ప్రజలంతా ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అనే పదానికి అర్థం లేకుండా చేశారని విమర్శించారు. తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి.. శుక్రవారం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లాపరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. పెద్దేవం గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్ కమ్ డ్రైన్ పనులకు శంఖుస్థాపన చేశారు. రైతులకు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సబ్సిడీ పై మంజూరైన డ్రోన్, పవర్ టిల్లర్లు పంపిణి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేగేశ్వరపురం గ్రామంలో ఆర్ డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ జెజెఎం నిధులతో ఓహెచ్ఎస్ఆర్ 40కెఎల్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే తాళ్లపూడి, అన్నదేవరపేట, సూరయ్యపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.




## వైసీపీ నేతలపై మంత్రి దుర్గేష్ ఆసక్తికర కామెంట్స్

పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో పర్యటించారు మంత్రి. పురపాలక సంఘ పరిధి లో 9,10వ వార్డులో ఆర్.టీ.సి బస్ జంక్షన్ నుండి వీక్లీ మార్కెట్ జంక్షన్ వరకు సి.సి రోడ్ మరియు డ్రైన్ కి శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రతిపక్షాలపై మండిపడ్డారు దుర్గేష్. ఒక నాయకుడు నిడదవోలు అభివృద్ధి లేదని అన్నారు.. ఆయనకు కనపడకపోతే పోతే కళ్ల డాక్టర్ దగ్గరికి వెళ్లిచూయించుకోండి.. వినబడకపోతే ఈఎన్టీ దగ్గరికి వెళ్లాలని ఎద్దేవా చేశారు. గడిచిన 5 సంవత్సరంలో పట్టణ అభివృద్ధికి నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. అన్ని చోట్ల నుండి నిధులు సమీకరించి అభివృద్ధి తోడ్పడుతున్నామని చెప్పారు. కల్లబొల్లి మాటలు చెప్పి కొబ్బరికాయలు కొట్టారు కానీ దానికి కావాల్సిన వనరులు సమకూర్చలేకపోయారన్నారు. పట్టణ సుందరీకరణ, స్టేడియంను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రిగా సమయం సరిపోకపోయినా మీకోసం పనిచేస్తానన్న మంత్రి.. గుంతల పడిన రోడ్లపై గత ప్రభుత్వంలో గుప్పెడు మట్టి కూడా వేయలేదు అన్నారు. ఉత్తిత్తి శాంక్షన్ చేసే ప్రభుత్వం కాదు మావన్నీ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్లు చేసే ప్రభుత్వం, అభివృద్ధికి అవసరమైన ప్రాతిపదికలు తయారుచేసి అభివృద్ధిని చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలి

రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు టీడీపీ ఎంపీలకు సూచించారు. ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రి నారా లోకేశ్, ఎంపీలు హాజరయ్యారు. "పార్లమెంట్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా ఎంపీలకు చంద్రబాబు సూచించారు. రైతులకు మద్ధతు ధర, నదీ జలాలు, పారిశ్రామికీకరణ వంటి అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తాలన్నారు. ఆయా అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలను వివరించడంతో పాటు కేంద్రం నుంచి ఆశిస్తున్న సాయాన్ని పార్లమెంట్ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.



పార్లమెంట్‌లో మన ఎంపీల పని తీరు బాగుది.. క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరవుతున్నారంటూ ప్రశంసించారు చంద్రబాబు. చర్చించే అంశాలపై రాష్ట్ర వాదనను సమర్థవంతంగా వినిపిస్తున్నారని కొనియాడారు. పార్లమెంట్ సభ్యుల హాజరులో దేశవ్యాప్తంగా సగటున 85 శాతం ఉండగా టీడీపీ సభ్యులది 86.2 శాతం హాజరుతో అగ్రస్థానంలో ఉన్నారని మెచ్చుకున్నారు. చర్చల్లో పాల్గొనడం, ప్రశ్నలు అడగటంలోనూ తెలుగుదేశం ఎంపీలు తొలి స్థానంలో ఉన్నారన్నారు.

పార్లమెంట్‌లో రాష్ట్రానికి సంబంధించిన అంశాలను ప్రస్తావించడంతో పాటు ప్రధాని మోదీ చేస్తున్న మంచి పనులను కూడా సభలో ప్రస్తావించాలని సూచించారు చంద్రబాబు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో టెర్రరిస్టులకు గట్టి సమాధానం ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్, ఎమర్జెన్సీకి 50 ఏళ్లు వంటి అంశాలపై జరిగే చర్చలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరును సమర్థించాలి" అని సీఎం సూచించారు.

ఎంపీలకు కొన్ని శాఖల వారీగా బాధ్యతలు అప్పజెప్పాం. మీకు కేటాయించిన విభాగాలకు సంబంధించిన సమస్యలు, పెండింగ్ అంశాలపై కేంద్రమంత్రులతో నిరంతరం మాట్లాడాలి... రాష్ట్ర యంత్రాంగంతోనూ సమన్వయం చేసుకోవాలని చెప్పారు. నిరంతరం సంప్రదింపులు జరపడం వల్లే 'నరేగా'కు సంబంధించి రూ.180 కోట్ల ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను తిరిగి ప్రక్రియలో పెట్టగలిగామని గుర్తుచేశారు. ఇదే విధంగా జల్ జీవన్ మిషన్, ఆరోగ్య మిషన్ వంటి పథకాలపైనా దృష్టిపెట్టి అదనపు నిధుల సాధనకు కృషిచేయాలన్నారు. మామిడి రైతులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయం వచ్చేలా చూడాలి. పల్ప్ పరిశ్రమలకు జీఎస్టీ తగ్గించే అంశంపైనా సంప్రదింపులు జరపాలి. ఇటీవల ఏపీలో జరిగిన పరిణామాలను వివరించాలి. రాష్ట్రంలో జరుగుతున్న ప్రగతిని పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లాలి. సమయానుకూలంగా వ్యవహరించి సభలో క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, జనాభా నిర్వహణ, పీ4 వంటి అంశాలను వివరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇదే సమయంలో నేరపూరిత రాజకీయ అంశాల ప్రస్తావన వచ్చినప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను వివరించాలి" అని అన్నారు. ప్రతి అంశంపై ఎంపీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి, సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జరిగే రాజకీయ పరిణామాలపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలి. నేను కచ్చితమైన సమాచారంతో ఉండబట్టే ఢిల్లీలో జరిగిన తెలుగురాష్ట్రాల సీఎంల సమావేశంలో రాష్ట్రానికి మేలు కలిగేలా వాదనలు వినిపించగలిగాను" అని చంద్రబాబు వివరించారు.

రాష్ట్రం సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రజలు మనకు ఓట్లు వేసి అధికారం ఇచ్చారు... పెద్ద సంఖ్యలో ఎంపీలను ఇచ్చారు. దీన్ని మనం రాష్ట్రాభివృద్ధి కోసం వినియోగించుకోవాలన్నారు. ఎంపీలు ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు. అనవసర విషయాల్లో ఎంపీలు ఎక్కడా జోక్యం చేసుకోవద్దని సూచించారు. వన్ టైం ఎంపీలుగా ఉండేలా ప్రవర్తించవద్దు. ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షల మేరకు మీరు పని చేయాలన్నారు. క్రిమినల్స్ రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందనేది జగన్ ప్రవర్తనతో అర్థమవుతోందని చెప్పారు. "జగన్ కారుకింద పడి తన భర్త చనిపోయాడని సింగయ్య భార్య ఫిర్యాదు చేస్తే... ఆ కేసులో నిందితుడిగా ఉన్న జగన్, సింగయ్య కుటుంబాన్ని పరామర్శ పేరుతో తన ఇంటికి పిలిపించుకుని 'లోకేశ్ నాకు కోటి రూపాయలు ఇస్తానని ఆశ చూపారు... అందుకే కేసు పెట్టాను' అని బెదిరించి మరీ ఆమెతో చెప్పించారు. ఇలాంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని ఎంపీలుగా మీరూ అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్యం చేయాలి" అని ఎంపీల సమావేశంలో అన్నారు. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశ అంశాలను కూడా ఎంపీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

# సౌమ్ము కాంగ్రెస్‌ది.. సోకు టీడీపీది

**కడప :**

హంద్రీ నీవా విషయంలో సొమ్మొకరిది సోకొకరిది అన్నట్లుందని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1983 లో స్వర్గీయ ఎన్టీఆర్ అనంతపురం జిల్లాలో ఈ ప్రాజెక్టుకు శంకు స్థాపన చేశారని, కానీ 2004 వరకు 21 సంవత్సరాలలో ఈ ప్రాజెక్టు పై ఖర్చు చేసింది కేవలం రూ 13.75 కోట్లు మాత్రమేనన్నారు. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టు పనులు ఊపందుకున్నాయని, ఈ ప్రాజెక్టును జల యజ్ఞం క్రింద చేర్చి 2005 లో ఉరవకొండ వద్ద కాంగ్రెస్ ముఖ్య మంత్రి రాజశేఖర్‌రెడ్డి శంకు స్థాపన చేశారన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 834 అడుగుల ఎత్తు నుండి రోజుకు 3850 క్యూసెక్కుల నీటిని 120 రోజుల పాటు తీసుకొని రాయలసీమలో 6.02 లక్షల ఎకరాలకు సాగు నీరు, 33 లక్షల మందికి త్రాగు నీరు అందించే విధంగా రూపకల్పన జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో రూ.6948 కోట్లు ఖర్చు చేయడం ద్వారా తొలి దశ పూర్తి అయిందని, రెండవ దశ లో 80 శాతం పనులు పూర్తి అయ్యాయన్నారు. 2012 లోనే అనంతపురం జిల్లాలో జీడిపల్లి రిజర్వాయర్ లో నీళ్లు నింపి జాతికి అంకితం చేయడం జరిగిందని, 201213 లో 1.1 టిఎంసి, 2013 24 లో 10.12 టిఎంసీలు విడుదల చేయడం జరిగిందన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ నుంచి 795 అడుగుల నుంచి హంద్రీ నీవా ప్రధాన కాలువ లోకి నీళ్లు ఎత్తి పోసే విధంగా 2007 ఆగష్టు 31 న ముచ్చుమర్రి ప్రాజెక్టుకు శంకు స్థాపన చేసి 90 శాతం పనులు కాంగ్రెస్ పాలన లో పూర్తి చేయడ



జరిగిందన్నారు. కూటమి పాలనలో కొంత విస్తరణ, లైనింగ్ పనులు మాత్రమే జరిగాయన్నారు. కానీ తానే శంకు స్థాపన చేసినట్లు, పూర్తి చేసినట్లు, ప్రారంభం చేసినట్లు చంద్ర బాబు డబ్బా కొట్టుకోవడం హాస్యాస్పదమని తులసి రెడ్డి విమర్శించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్టు ఆచరణ సాధ్యం కాదని, రాష్ట్రానికి గుదిబండగా తయారై రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేస్తుందని, ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని అయన కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు పోలవరం బనక చర్ల ప్రాజెక్టును తెలంగాణా ప్రభుత్వం ఒప్పుకుంటే కృష్ణా గోదావరి నదులపై తెలంగాణా ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అడ్డు చెప్పదని ముఖ్య మంత్రి చంద్ర బాబు చెప్పడం సమంజసం కాదని, ఇది దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు ఆశని పాతమవుతుందన్నారు. కృష్ణా నది పై తెలంగాణా ప్రభుత్వం బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు లేకుండా, కేంద్ర జల శక్తి కమీషన్, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు. అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండా 90 టిఎంసిల సామర్థ్యంతో పాలమూరు రంగారెడ్డి, 30 టిఎంసిల సామర్థ్యంతో డిండి ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తోందని, విభజన చట్టంలో పై ప్రాజెక్టుల ప్రస్తావనే లేదన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే క్రింది రాష్ట్ర మైన ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా, వెలిగొండ, ఎసిఆర్బీసి, సాగర్, కృష్ణా డెల్టాకు నీరు అందక రాయల సీమ తో పాటు రాష్ట్రం ఎడారి అవుతుందన్నారు. కాబట్టి పోలవరం బనక చర్ల ప్రాజెక్టు కోసం ఆంధ్ర ప్రదేశ్ ను తెలంగాణాకు తాకట్టు పెట్టవద్దని, రాష్ట్రాన్ని ఎడారి చేయవద్దని తులసి రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# పిఠాపురం నియోజకవర్గం ప్రజలకు మరో గుడ్ న్యూస్

**అమరావతి:**

పిఠాపురం నియోజకవర్గం ప్రజలకు మరో గుడ్ న్యూస్ చెప్పారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. నియోజకవర్గంలోని ఉప్పాడను చాలా కాలంగా వేధిస్తున్న తీర ప్రాంత కోత సమస్యకు త్వరలోనే చెక్ పెట్టబోతున్నామని చెప్పారు. ఉప్పాడ తీర ప్రాంత సమస్య పరిష్కారానికి రూ.323 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు ఎన్డీయే ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తోందని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాంతంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న సముద్ర తీర ప్రాంత కోత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందని పవన్ కల్యాణ్ వెల్లడించారు. గత ఐదేళ్లలో సగటున ఏటా 1.23 మీటర్ల తీరం కోతకు గురైంది. దీంతో సుమారు 12 మీటర్ల తీరం కోల్పోయింది. ఇది సమీప గ్రామాలపై, ముఖ్యంగా మత్స్యకారుల గృహాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఎన్‌డీఏ ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి, అవసరమైన అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం, ఎన్‌డీఎంఏ ద్వారా కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ప్రతిపాదనలను సమర్పించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారని, హోం మంత్రి అమిత్ షా కాకినాడ ప్రజల ఆకాంక్షలను గుర్తిస్తారని ఆశిస్తున్నామని చెప్పారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉదారంగా సహకరిస్తున్న నేపథ్యంలో, ఈ ప్రాజెక్టు ఆమోదం పొంది, బాధితులకు వారు ఎప్పటి నుంచో కోరుకున్న ఊరట లభిస్తుందని పవన్ కల్యాణ్ తన ట్వీట్‌లో ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే రాష్ట్రంలో కూటమి సర్కార్ లో ప్రధాన భాగస్వామిగా ఉంటూనే ప్రజలకు తాను ఇచ్చిన హామీల్ని నిలబెట్టుకోవడంలో మాత్రం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ముఖ్యంగా తనను తొలిసారి గెలిపించి అసెంబ్లీకి పంపిన పిఠాపురం నియోజకవర్గం విషయంలో అయితే అస్సలు రాజీపడటం లేదు. ఇదే క్రమంలో పవన్ కల్యాణ్ పిఠాపురం పరిధిలోకి వచ్చే గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. ఏపీలో గత ఎన్నికల సమయంలో తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ఉప్పాడ గ్రామం వద్ద తీర ప్రాంతం భారీగా కోతకు గురవుతున్న విషయం పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. దీంతో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తీర ప్రాంతం కోతకు గురి కాకుండా కాపాడతామంటూ పవన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు కేంద్రం వద్దకు ఇక్కడ తీర ప్రాంత రక్షిత గోడ కట్టాలని ప్రతిపాదనలు తయారు చేయించి పంపారు.



ఉప్పాడ వద్ద తీర ప్రాంతం కోతకు గురవుతుండటంతో ఈ గ్రామ ప్రజల ఇళ్లు సముద్రంలో కలిసి పోతున్నాయి. అంతే కాదు సముద్రం ఎప్పుడు వచ్చి తమ ఇళ్లను ముంచేస్తుందో, తనలో కలిపేసుకుంటుందో తెలియక ఇక్కడి మత్స్యకారులకు నిద్రపట్టడం లేదు. ఈ సమస్యను గమనించిన పవన్ కళ్యాణ్ కేంద్రానికి ఉప్పాడ వద్ద రక్షణ గోడ నిర్మాణం కోసం రూ.323 కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ పంపిన విజ్ఞప్తికి కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది. పవన్ కళ్యాణ్ పంపిన ఉప్పాడ రక్షిత గోడ నిర్మాణానికి అవసరమైన రూ.323 కోట్ల నిదుల కేటాయింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు జనసేన పార్టీ తన 'ఎక్స్' హ్యాండిల్ ఈ విషయాన్ని సంతోషంగా షేర్ చేసింది. కేంద్రం ఇచ్చే నిధులతో ఉప్పాడ వద్ద రక్షిత గోడ నిర్మాణం జరిగితే ఇక అక్కడ గ్రామానికి సముద్ర ముప్పు తొలగిపోతుంది. ముఖ్యంగా తుఫానులు వచ్చినప్పుడు, సముద్ర ఆటుపోట్లకు సైతం తీరం కోతకు గురికాకుండా ఉంటుందని అంచనా వేస్తున్నారు.



## తగ్గువ ధరలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు

**అమరావతి:**

ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో మార్కెట్ ధరల పర్యవేక్షణపై మంత్రుల బృందం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షత వహించగా, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలపై రోజువారీ సమీక్ష, ఎప్పటికప్పుడు నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రుల కమిటీ వివరించారు. ద్రవ్యోల్బణ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయం చేయడంతో పాటు వరిపై మార్కెట్ రుసుమును 2% నుండి 1%*కి తగ్గించే ప్రతిపాదనపై చర్చ చేస్తున్నట్లు తెలిపారు, టమాటా ఉత్పత్తిపై బేరిజూ వేసుకుంటూ ధరలను నియంత్రణకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేయాలని నిర్ణయం చేశామని తెలిపారు. సిబ్బంది కొరత నివారించేందుకు ఇతర శాఖల నుంచి అర్హులైన ఉద్యోగులను శిక్షణతో నియమించాలని అధికారులను ఆదేశించారు. తూనికలు కొలతల శాఖ & ఫుడ్ సేఫ్టీ విభాగం సంయుక్తంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి ప్రాంతాల్లో ఆహార నాణ్యతపై అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు అవగాహన కల్పించి, సన్న రకం ధాన్యం సాగు చేయించేందుకు వ్యవసాయ శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# AIMSలో పీఐసీయూ, ఎన్ఐసీయూ సేవలు ప్రారంభం

**మంగళగిరి:**

పేద ప్రజల ఆరోగ్య ప్రదాత మంగళగిరి ఎయిమ్స్ లో మరో విభాగం ప్రారంభమయ్యింది. ఇప్పటికే మంగళగిరి ఎయిమ్స్‌లో అనేక విభాగాలు పనిచేస్తున్నప్పటికీ, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ), నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ)లను గురువారం ప్రారంభించారు. ఇన్ పేషెంట్ బ్లాకులోని మూడో అంతస్థులో ఏర్పాటు చేసిన ఈ కాంప్లెక్సును ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈవో అహంతెం శాంతాసింగ్ లాంఛనంగా ప్రారంభించారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలతో కూడిన పీఐసీయూ, ఎన్ఐసీయూ సేవలు పిల్లలకు మెరుగైన వైద్యం అందించేందుకు దోహదం చేస్తాయని ఆయన చెప్పారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న నవజాత శిశువులు, చిన్నారులకు 24 గంటలూ అత్యవసర వైద్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎయిమ్స్ అందించే సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకుని ఆరోగ్యవంతులు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

# జగన్ నీమైండ్ సెట్ మార్చుకో



**ఎన్టీఆర్ జిల్లా:**

అభివృద్ధిని అడ్డుకునే కుట్ర వైసీపీ అధినేత, మాజీ సీఎం చేస్తున్నారంటూ తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు అరాచకం, హింసపై దృష్టి సారిస్తే.. ఇప్పుడు చంద్రబాబు అభివృద్ధి పైన దృష్టిపెట్టారని చెప్పారు. జగన్ ఇటీవల కాలంలో యువత, కార్యకర్తలను తప్పుదారి పట్టించే విధంగా సమావేశాలు నిర్వహిస్తున్నారని.. ఏ అంశాలైతే శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తాయో అదే విధంగా మాజీ సిఎం జగన్ మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు సీఎం. హైదరాబాద్‌లో మత కల్లోలు కంట్రోల్ చేయడం వల్లే అక్కడ పెట్టుబడులు పెద్ద ఎత్తున వచ్చాయన్నారు. కోట్లమంది యువతకు ఉపయోగపడే విధంగా పెట్టుబడుల ప్రోత్సాహక మండలి 8వ సమావేశం నిన్న చంద్రబాబు అధ్యక్షతన జరిగిందన్నారు. 39 వేల500 కోట్ల పెట్టుబడు దారులు మన రాష్ట్రానికి వచ్చారు. 39,800 మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడ్డనున్నాయని తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు కంపెనీలు సీఎం చంద్రబాబు చేసిన కృషికి నిదర్శనం అన్నారు. లోకేష్ చెప్పినట్టు 20 లక్షలు ఉద్యోగాల కల్పన జరగాలి... ఆమేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలు కలగాలంటే జగన్మోహన్ రెడ్డి మైండ్ సెట్ మారాలన్నారు.



# దుర్గమ్మ ఆశీస్సులతోనే రాజధానిలో పనుల్లో వేగం

**విజయవాడ**

ఇంద్రకీలాద్రి పై అమ్మవారి ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి వల్లే రాష్ట్రం పురోగభివృద్ధి దిశగా పయనిస్తూ ప్రజలందరూ సంతోషంగా వున్నారని కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ఇంద్రకీలాద్రి కొలువుదీరిన కనక దుర్గ అమ్మవారిని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్ శుక్రవారం దర్శించుకున్నారు. కేంద్రమంత్రి, ఎంపీలకు ఆలయ అధికారులు మేళ తాళాలతో ఘనస్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆశీర్వచన మండపంలో వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి వారికి తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్ర పటం, పట్టు వస్త్రములు అందజేశారు. అమ్మవారి అనుగ్రహం, సీఎం చంద్రబాబు సంకల్పంతో రాజధాని అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు చెప్పారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించేలా అమ్మవారి కరుణా కటాక్షాలు వుండాలని వేడుకున్నట్లు ప్రజాప్రతినిధులు వెల్లడించారు.

ఆలయంలో సంగీత దర్శకుడు ఎస్.ఎస్.థమన్ ఇంద్రకీలాద్రి పై అమ్మవారి దర్శనం కోసం విచ్చేసిన సంగీత దర్శకుడు ఎస్.ఎస్.థమన్‌కు కేంద్ర పౌరవిమానాయన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ లు తారసపడ్డారు. దీంతో థమన్ వారి వద్దకు వచ్చి పలకరించారు. ఆలయ ప్రాంగణంలో ఈ ముగ్గురు సరదాగా కాసేపు మాట్లాడుకున్నారు.

# ఎయిర్‌పోర్ట్ దగ్గర చెత్తకు నిప్పు.. తప్పిన ప్రమాదం

కృష్ణాజిల్లా :గన్నవరం విమానాశ్రయం ప్రక్కన నేషనల్ హైవే వెంబడి చెత్తకు నిప్పు పెట్టారు గ్రామపంచాయతీ సిబ్బంది. దీంతో భారీగా మంటలు, పొగ వ్యాపించింది. పొగ వ్యాపించడంతో పక్కనే ఉన్న గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లోని హైవేపై విమానాలకు అంతరాయం ఏర్పడింది. స్థానికుల సమచారంతో సకాలంలో చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటను అదుపులోకి తెచ్చారు. ఈఘటనతో గ్రామ పంచాయితీ సిబ్బంది తీరుపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్యం ధోరణి మర్చుకోవడం లేదని మండిపడ్డారు.




# ప్రభుత్వ విధానాలను తూచా తప్పకుండా పాటించాలి

**విజయవాడ:**

రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ శ్రీ. చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన సంబందిత శాఖ అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార కమీషన్ కార్యాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశములో ప్రజా పంపిణి వ్యవస్థ, మహిళా, శిశు అభివృద్ధి సంస్థ (అంగన్వాడీ), మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్ధుల వసతులు, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకాల అమలు తీరును, ఇతర లోటు పాట్ల గురించి ఆయా శాఖల అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ శ్రీ. చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రేషన్ సరుకులు కార్డు దారులకు సక్రమంగా అందేల చూడాలని, అంగనవాడి సెంటర్లలో గర్భిణి స్త్రీలు/ బాలింతలు/ పిల్లలకు ప్రభుత్వ నిబంధనల మేరకు భోజనం, గుడ్లు, బాలామృతం, బాల సంజీవని వంటి పోషకాహారాలను సక్రమంగా పంపిణి చేయాలని సూచించినారు. అలాగే పాఠశాలల్లో, సంక్షేమ హాస్టళ్ళలో ఉండే విద్యార్ధులకు ప్రభుత్వం నిర్ణయించిన "మెనూ" ప్రకారం భోజనం, గుడ్లు, చిక్కిలు అందించాలని తెలిపారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం క్రింద గర్భిణి స్త్రీలకు మొదటి కాన్పుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ. 5,000/లతో పాటు అదనం గా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతం వారికి రూ. 1,000/మరియు పట్టణ ప్రాంత ప్రజలకు రూ. 600 / మరియు రెండవ కాన్పుకు ఆడ శిశువు అయితే 6,000 ఒకేసారి ఇస్తారని వాటిని సక్రమం గా అందించాలని సూచించారు. పథకాల అమలులో ఎటువంటి లోటు పాట్లు ఉన్న సవరించడం, సంబంధిత అధికారులను అప్రమత్తం చేయటం, తప్పులు ఎక్కువగా ఉన్నచో సుమోటోగా తీసుకోని కేసులు పెట్టడం, జరిమానాలు విధించడం, అవకతవకలకు పాల్పడిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవలసినదిగా సంబంధిత శాఖల ఉన్నత అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని ఆహార కమిషన్ చైర్మన్ హెచ్చరించారు.




# వైసీపీ నాయకులను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు



**విజయవాడ:**

వైసీపీ నాయకులు ఇంటింటికి వెళితే ప్రజలు తరిమి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 41వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు ఎంపీ. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. వారి అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజల సమస్యలపై ఆరా తీశారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీయే కూటమి ముందుకెళ్తోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి గురించి ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలోనే గాడి తప్పిన రాష్ట్రాన్ని ట్రాక్‌లో పెట్టారని తెలిపారు. వైసీపీ నాయకులు చెప్పే బూటకపు మాటలు నమ్మటానికి ప్రజలెవరూ సిద్దంగా లేరన్నారు. ఇంటింటికి వస్తామన్నా ఆపార్టీ నాయకుల జాడే లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. విజయవాడ నగరంలో 41వ డివిజన్‌లోని అన్ని బూతుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ముందుగా పూర్తి , ఇందుకు కృషి చేసిన డివిజన్ అధ్యక్షుడు సంతోష్ కుమార్ తో పాటు ఆ డివిజన్ టిడిపి నాయకులను అభినందించారు ఎంపీ కేశినేని చిన్ని. ప్రజలకు ఏమైనా చిన్న చిన్న సమస్యలు వుంటే వాటిని నమోదు చేసుకుని అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే... అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తూ, నిత్యం ప్రజలతోనే ఉంటున్నామన్నారు. వైసీపీకి ప్రజలు 11 సీట్లు ఇచ్చినా పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి ఇంకా బుద్ధి మారలేదన్నారు. . గంజాయి బ్యాచ్, బ్లేడ్ బ్యాచ్, రౌడీలను ప్రోత్సహిస్తూ , వాళ్లను వెనకేసుకొని తిరుగుతూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నాడని మండిపడ్డారు. ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే అసెంబ్లీకి రాకుండా జగన్ ప్రెస్ మీట్ లకే పరిమితం అయ్యాడన్నారు. ఆ ప్రెస్ మీట్స్ లో కూడా బుద్ధి జ్ఞానం లేకుండా ఒక డిజిపి స్థాయి వ్యక్తిని రౌడీగా చిత్రీకరించి మాట్లాడటం జగన్ వక్రబుద్ధికి నిదర్శనం అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా వున్నారని తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు అభివృద్ధి లక్ష్యాలను ఏ విధంగా సాధించాలనే అంశం పై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.



## స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో కడపకు ర్యాంకుల పంట

**కడప:**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకుల్లో కడప నగరపాలక సంస్థ రాష్ట్రంలో 3, జాతీయస్థాయిలో 31 వ ర్యాంకులు సాధించింది. ఈ ర్యాంకుల పరంపర పట్ల హర్షం వ్యక్తం చేశారు కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి. శుక్రవారం అమె నివాసంలో మీడియాతో మాట్లాడుతూ వందకు వంద శాతం ఇంటింటి చెత్త సేకరణలో భాగంగా ఈ ర్యాంకులను సాధించడం జరిగిందన్నారు. గత సంవత్సరం రాష్ట్రంలో 6 ర్యాంకును జాతీయ స్థాయిలో 58వ ర్యాంకును సాధించిన కడప నగరపాలక సంస్థ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత "మన కడప స్వచ్ఛ కడప" పేరుతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నూటికి నూరు శాతం చెత్త సేకరణ సాధించి విజయాన్ని సాధించామన్నారు. రానున్న రోజుల్లో "బెస్ట్ కడప, బెస్ట్ కార్పొరేషన్" స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దుతామన్నారు. పబ్లికే హెల్త్, పారిశుద్ధ్య కార్మికులు, అధికారుల కృషి ఫలితంగా మంచి ర్యాంకులు సాధించామన్నారు. రాబోయే రోజుల్లో మొదటి ర్యాంకు సాంధిచడమే లక్ష్యంగా ముందుకెళ్తామన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రం పాల్గొన్నారు.



## గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు

**బొబ్బిలి:**

విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టీ, బొబ్బిలి సబ్ డివిజినల్ పోలీస్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించి, తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మరియు ఇతర పోలీసు అధికారులు రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టికి స్వాగతం పలికారు. పోలీసు సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం, సబ్ డివిజినల్ పోలీసు కార్యాలయాన్ని ప్రాంగణంను పరిశీలించి, సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం, ఫోక్సో, ఎస్సీ మరియు ఎస్టీ కేసుల సిడి ఫైల్స్ ను పరిశీలించి, ఆయా గ్రేవ్ కేసుల్లో దర్యాప్తును నిర్దిష్ట సమయంలోగా పూర్తి చేయాలని, నిందితులపై చార్జిషీట్లును దాఖలు చేయాలని ఆదేశించారు. గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలన్నారు. సబ్ డివిజను పరిధిలోని వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన గంజాయి కేసుల్లో ప్రధాన మూలాలను గుర్తించి, వాటిని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి నియంత్రణకు ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల పనితీరును, సబ్ డివిజనులోని ప్రధాన శాంతిభద్రతల విషయాలను డిఎస్పీని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డిఎస్పీ భవ్యారెడ్డిని విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి ఆదేశించారు.



## నిడదవోలు ఏఎంసీ ఛైర్మన్ గా గాలింకి జిన్నాబాబు

నిడదవోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నిడదవోలు నియోజకవర్గంలోని ఉండ్రాజవరం మండలం చివటం గ్రామానికి చెందిన గాలింకి జిన్నాబాబు ఎన్నికయ్యారు. టీడీపీలో నిబద్ధత, అంకితభావంతో పని చేసిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. అలాగే ఈయన చివటం గ్రామ టీడీపీ యూనిట్ ఇన్చార్జిగా గత ఐదేళ్లు నుంచి కొనసాగుతున్నారు. జిన్నాబాబు ఎంపిక కావడంపై రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్, నిడదవోలు నియోజకవర్గం ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు, కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి కోమట్లపల్లి వెంకట సుబ్బారావు తదితరులు ఈ నేపథ్యంలో జిన్నాబాబుని అభినందించారు

# చంద్రబాబుపై ప్రజలు తిరగబడే రోజులు వస్తాయి

**శ్రీకాళహస్తి:**



ప్రజలను ఆశతో వంచించి గెలిచిన చంద్రబాబు.. తీరా గెలిచాకా ఇచ్చిన హామీలను ఎగ్గొట్టి మోసం చేశారని చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి. ఇచ్చిన హామీలు అమలు చేయాలని కూటమి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. ప్రభుత్వ తీరును ఎండగడతూ శ్రీకాళహస్తిలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాని భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేసిన నాయకుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకోగా.. ఇవాళ జరిగే కార్యక్రమానికి కట్టిన బ్యానర్లు చూసికూడా టీడీపీ నేతలు భయపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మున్సిపల్ అధికారులను ముందు పెట్టుకొని బ్యానర్లు తొలగించడం చూస్తుంటే హామీలు అమలు చేయలేదని ప్రజలు వాళ్ల మీద తిరగబడతారనే భయం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇటువంటి అరాచక పాలన గత చరిత్రలో ఎప్పుడు చూడలేదు అన్నారు. ఈరోజు చేస్తున్న టిడిపి నాయకుల అరాచకాలకు శ్రీకాళహస్తి లో జగనన్న చెప్పిన 2.0 కంటే డబుల్ ఉంటుంది గుర్తు పెట్టుకోండి అంటూ వార్నింగ్ ఇచ్చారు. వడ్డీతో కాదు చక్రవడ్డీతో కచ్చితంగా చెల్లిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సంస్కారం లేకుండా నోటికి వచ్చినట్లు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు అన్నిటికి కాలమే సమాధానం చెబుతుందన్నారు. రెడ్ బుక్ మీరు రాస్తే... నేను బ్లడ్ తో డైరీ రాస్తున్నా. నా కార్యకర్తల జోలికొచ్చిన ఏ ఒక్కరిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని వార్నింగ్ ఇచ్చారు. శ్రీకాళహస్తి చరిత్రలో ఏ ఒక్క ఎమ్మెల్యే ఇంతటి దారుణాలు చేయలేదు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చేసిన వంచనను గుర్తు చేయడమే.. ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. ఎంత దుర్మార్గ పరిస్థితులు శ్రీకాళహస్తి లో ఉన్నాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం చాలా చైతన్యవంతులు ఉన్న ప్రాంతం, అణగ తొక్కితే పులుల్లా తిరగబడతారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన మోసం ఇది అని ప్రజలకు తెలియజేయాలంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మా ఆడబిడ్డ కోట వినుతపై దాడి చేస్తారా అని ప్రశ్నించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారు? మీ ఆడబిడ్డ హత్య కేసులో ఇరుక్కుంది.. పవన్ కళ్యాణ్ వైపున ఎందుకు ప్రశ్నించలేదు? రాయుడు చెల్లెలు రోదన మీకు ఎందుకు వినిపించడం లేదు. మౌన మునిలా ఎందుకు మారిపోయారుని కరుణాకర్ రెడ్డి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి వేయాలని పిలుపునిచ్చారు.

# మోడీ, చంద్రబాబు తో రాష్ట్రానికి ఒరిగిందేమీలేదు

**కడప:**




దేశాన్ని ప్రగతి పథాన నడిపించడంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, కేవలం విచ్ఛిన్న రాజకీయాలతోనే పాలన సాగుతోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.ఈశ్వరయ్య విమర్శించారు. భారత కమ్యూనిస్టు పార్టీ కడప నగర సమితి 7వ మహాసభలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కడప నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ సమావేశ మందిరం వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశ ఆర్థిక పురోగతిపై ప్రధాని మోదీ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. జపాన్‌తో పోల్చి ప్రపంచంలోనే ఆర్థిక వృద్ధిలో నాలుగవ స్థానంలో ఉన్నామని ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలు ఒక్కటి కూడా మోదీ ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. 2కోట్ల మందికి ఉద్యోగావకాశాలు, విదేశీ బ్యాంకుల్లో నల్ల ధనం తీసుకువచ్చి ప్రజలకు పంచుతామ హామీల అమలు గాలికొదిలేశారన్నారు. మోదీ 11సంవత్సరాల పాలనలో అన్ని రంగాల్లోను విఫలం చెందారని కేవలం అదానీ, అంబానీలకు, కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెట్టడంలో సఫలం అయ్యారని పేర్కొన్నారు. దేశంలో ఒక శాతం ఉన్న బడా బాబుల చేతుల్లో 40శాతం సంపద ఉందని, 50శాతం ఉన్న ప్రజల వద్ద మాత్రం 3శాతం సంపద మాత్రమే ఉందన్నారు. దేశంలో అనేక కులాలు, మతాలకు చెందిన ప్రజలు ఐక్యంగా ఉన్నారంటే కేవలం బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగతోనే అని తెలిపారు. మోదీ, బాబు డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చేసిందని... సంవత్సరం కాలంలో చంద్రబాబు ఢిల్లీకి 21సార్లు వెళ్లడం జరిగిందని... కేవలం అప్పులు కోసమే ఈ పర్యటనలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల ఢిల్లీ పర్యటనలో కేంద్రమంత్రుల్ని కలిసి రూ.3600కోట్లు అప్పు తేవడంలో చంద్రబాబు విజయవంతమయ్యారని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్రం చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను ప్రక్కన పెట్టి బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం అంశాన్ని తెర మీదకు తీసుకురావడాన్ని తప్పుబట్టారు. అపరేషన్ బుడమేరు అంశాన్ని విస్మరించారని, పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టకపోవడం సరికాదన్నారు. అమరావతి రాజధాని పేరుతో ఇప్పటికే రైతుల నుంచి 56వేల ఎకరాలు తీసుకున్నారని, భూములు ఇచ్చిన వారికి న్యాయం జరగలేదన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం కోసం మరో 40వేల ఎకరాలు భూ సేకరణ, మెట్రో రైలు అంటూ అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విధానాల్లో డొల్లతనాన్ని పార్టీ శ్రేణులు ప్రజల్లో తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## వాయు కాలుష్య రహిత నగరం

విజయనగరం పట్టణాన్ని వాయు కాలుష్యంలేని నగరంగా తీర్చి దిద్దడానికి కృషి చేయాలనీ జిల్లా అధికారులకు కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం క్రింద కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం అయన ఛాంబర్ లో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్.సి.ఏ.పి క్రింద పార్కుల, రహదారుల అభివృద్ధికోసం జిల్లాలో 14 పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపగా 2.84 కోట్ల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని , అందులో నుండి 202425 ఆర్థిక సంవత్సరానికి 12 పనులకు 71 లక్షల రూపాయలను విడుదల చేసిందని తెలిపారు. ఈ నిధులతో విజయనగరం పొరేషన్ పరిధిలో 4 పార్కులను అభివృద్ధి చేయుటకు అలాగే బి.టి రోడ్లు, ఉద్యాన వనాల పెంపకం , డ్రైనేజి లు, ఫుట్ పాత్స్ అబివృద్ధి చేయుటకు ప్రతిపాదనలు చేయడం, ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు. వాహనాల ద్వారా వెలువడే వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని, అందుకోసం మెప్మా వారి ద్వారా మొబైల్ పొల్యూషన్ చెకింగ్ వాహనాలను ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని, ఆరు బయట చెత్తను కాల్చి పొగ వెలువడేలా చేయకుండా నివారించాలని సూచించారు. నగరమంతటా గ్రీన్ బెల్ట్ ను పెంపొందించాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు చెట్లను కొట్టేటప్పుడు కొమ్మలను మాత్రమే నరకాలని, పూర్తిగా చెట్లను తొలగించకూడదని అన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వేగం పుంజుకోవాలి



**ఆత్మకూరు:**

మనం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు పరిటాల శ్రీరామ్. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వేగం పుంజుకోవాలని రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు పరిటాల శ్రీరామ్ సూచించారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ప్రస్తుతం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఎంతవరకు వచ్చిందన్నది.. పోలింగ్ బూత్ ల వారీగా ఆయన వివరించారు. చాలా చోట్ల తక్కువగా నమోదు కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ బూత్ ఇన్చార్జిలు ఏం చేస్తున్నారని ఆయన ఆరా తీశారు. ఐదేళ్లపాటు వైసీపీని ఎదుర్కొని మనం అధికారంలోకి వచ్చామన్నారు. ఇప్పుడు ఆర్థికంగా ఎంతో లోటు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి ఏడాదిలోనే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో 2014 నుంచి 2019 వరకు మనం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించ లేకపోయమన్నారు. దీని కారణంగానే 2019లో ఓటమిని చవిచూసామన్నారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండకుండా తొలి ఏడాదిలోనే మనం చేసిన అభివృద్ధి గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ అధిష్టానం ఆదేశించిందన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశం ఏదైనా సరే మనం పాటించి తీరాలన్నారు. ఇక్కడ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా మనం ప్రజల్లోకి వెళ్లేందుకు ఒక మంచి అవకాశం అని.. ఇంకా ప్రజలకు ఏమైనా చేయాలన్నది తెలుసుకోవచ్చన్నారు. ప్రభుత్వానికి కూడా మనం అవసరమైనవి అడిగే అవకాశం ఉంటుందని శ్రీరామ్ అన్నారు. ఇంత మంచి కార్యక్రమం విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని నిర్ణీత గడువు లోపు టార్గెట్ చేరుకోవాలని సూచించారు..

# సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం

**కడప :**

సూపర్ సిక్స్ పేరుతో ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టి.. ఇప్పుడు హామీలు నెరవేర్చకుండా పూటకో ఒక అపద్ధం చెప్తూ ప్రజలను చంద్రబాబు మోసం చేస్తున్నారని కడప జిల్లా వైసీపీ అధ్యక్షులు రవీంద్రనాథరెడ్డి విమర్శించారు. బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్లలో పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఎన్నికల ముందు బాబు సూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అని చెప్పి.. ఇప్పుడేమో బాబు సూరిటీ మోసం గ్యారంటీలా మార్చేసారని ఎద్దేవా చేశారు వైసీపీ నేతలు. రైతులకు ఇస్తానన్న రూ.20 వేలు ఏమైందని, ఆడబిడ్డలకు నెలకు రూ.1500లు ఇస్తానన్న పథకాలు ఏవి? ఆడబిడ్డలకు ఇస్తామన్న ఉచిత బస్ ఏమైందని ప్రశ్నించారు. ఇంటి ఇంటికి ఒక ఉద్యోగం అన్నారు.. ఇప్పుడా ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నిరుద్యోగులకు నెల నెల రూ. 3 వేలు చొప్పున ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. 50 సంవత్సరాలు దాటిన యస్సి, యస్టి, బిసి మైనారిటీ లకు ఇస్తా అన్న పెన్షన్ మరిచారని, ప్రభుత్వ లెక్కల ప్రకారం 15 లక్షల మంది 50 సంవత్సరాలు దాటిన వారు ఉన్నారని, వీరి అందరికీ పెన్షన్ ఇవ్వకుండా మోసం చేశారన్నారు. నిజంగా మీరు చెప్పిన హామీలు నెరవేర్చింటే సచివాలయాల వారిగా సంక్షేమ పథకాలు బోర్డులు డిస్‌ప్లే చేయాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వంలో సచివాలయాల వారిగా ఏ పథకం ద్వారా ఎంత మంది లబ్ధి పొందుతున్నారో ప్రజలకు స్పష్టంగా చెప్పామని, అదే ధైర్యం ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు.



# ఎబిలిజం vs ప్రత్యేక అవసరాలు

## విద్యలో విధాన సవాళ్లు మరియు సామాజిక తప్పిదాలు..!


ఎబిలిజం vs ప్రత్యేక అవసరాలు : "ఏబిలిజం" మరియు "ప్రత్యేక అవసరాలు" అనే పదాలు రెండు వేర్వేరు కానీ ఒకదానితో ఒకటి సంబంధం కలిగిన భావనలను సూచిస్తాయి, ఇవి వ్యక్తుల అనుభవాలను ప్రపంచవ్యాప్తంగా గాఢంగా ప్రభావితం చేస్తాయి, తరచుగా వివక్షకు దారితీస్తాయి. "ప్రత్యేక అవసరాలు" అనేది శారీరక, మానసిక, బౌద్ధిక, లేదా ఇంద్రియ సంబంధిత అవసరాలను సూచిస్తుంది, ఇవి వివిధ అడ్డంకులతో సంకర్షణలో, సమాజంలో పూర్తి భాగస్వామ్యాన్ని అడ్డుకోవచ్చు. ఏబిలిజం అనేది ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులపై వివక్ష మరియు సామాజిక పక్షపాతం, ఇది సాధారణ సామర్థ్యాలు ఉన్నతమైనవి అనే నమ్మకంలో మూలాలు కలిగి ఉంటుంది. ఈ విస్తృత భావజాలం స్పష్టంగా మరియు సూక్ష్మంగా వ్యక్తమవుతుంది, ప్రభుత్వ విధానాలలో ముఖ్యమైన సవాళ్లను సృష్టిస్తూ, ముఖ్యంగా విద్యలో విస్తృతమైన సామాజిక అపోహలను పెంపొందిస్తుంది. నిజంగా సమ్మిళిత మరియు సమాన సమాజాలను నిర్మించడానికి ఈ సమస్యలను పరిష్కరించడం చాలా కీలకం.



ఏబిలిజం యొక్క సారాంశం ఏమిటంటే, ప్రత్యేక అవసరాలు లేని వ్యక్తులు ఆదర్శ మానవ రూపాన్ని సూచిస్తారని ఊహిస్తుంది, ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులు "సరిచేయబడాలి" లేదా స్వాభావికంగా "తక్కువ" అని సూచిస్తుంది. ఈ నమ్మకం ప్రతికూల దృక్పథాన్ని కొనసాగిస్తుంది, ప్రత్యేక అవసరాలను "వైకల్యం" అని చిత్రీకరిస్తుంది, ఇది మానవ అనుభవంలో సహజమైన వైవిధ్యం కాకుండా లోపంగా భావిస్తుంది. ఏబిలిజం బెదిరింపు వంటి శత్రుత్వ చర్యల నుండి, ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులను హానిచేసే కానీ దయగల దృక్పథాల వరకు విస్తరిస్తుంది, వారిని బలహీనులుగా లేదా జాలిపడవలసిన వస్తువులుగా చూస్తుంది. వ్యవస్థాగతంగా, ఇది సామాజిక నిబంధనలు మరియు శక్తి నిర్మాణాలలో ఇమిడి ఉంటుంది, తరచుగా అపశక్తిగా పనిచేస్తుంది, దానిని గుర్తించడం మరియు పరిష్కరించడం సవాలుగా ఉంటుంది. ప్రత్యేక అవసరాలు మరియు సామాజిక సవాళ్లను అర్థం చేసుకోవడానికి సామాజిక నమూనా ఒక కీలకమైన దృక్పథం. వైద్య నమూనా ప్రత్యేక అవసరాలను వ్యక్తిగత లోపంగా చూస్తుంది, కానీ సామాజిక నమూనా సవాళ్లు సామాజిక అడ్డంకుల నుండి ఉత్పన్నమవుతాయని పేర్కొంటుంది. ఈ అడ్డంకులు, వ్యక్తి యొక్క పరిస్థితి కాదు, భాగస్వామ్యాన్ని పరిమితం చేస్తాయి. ఉదాహరణకు, వీల్‌చైర్ ఉపయోగించే వ్యక్తి వారి చలనశీలత వల్ల పరిమితం కాదు, కానీ ర్యాంపులు లేకపోవడం లేదా సులభంగా అందుబాటులో లేని రవాణా వల్ల పరిమితం అవుతారు. ఈ దృక్పథం బాధ్యతను సమాజంపైకి మారుస్తుంది, అడ్డంకులను తొలగించడానికి అనుగుణంగా మార్చడానికి, వ్యక్తులను "వైకల్యం" గలవారిగా లేబుల్ చేయడం కాదు. "వైకల్యం" మరియు "డిసేబుల్" అనే పదాలే సమస్యాత్మకమైనవి; వ్యక్తులను వారు సాధారణంగా చేయలేని పనుల ద్వారా నిర్వచించడం కాకుండా, వారు విభిన్నంగా పనులు చేయగలరని అభినందించి, వారిని "విభిన్న సామర్థ్యం కలిగినవారు"గా గుర్తించాలి. ప్రభుత్వ విధానాలు, తరచుగా ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశంతో ఉన్నప్పటికీ, వాటి రూపకల్పన మరియు అమలులో ఏబిలిజాన్ని కొనసాగిస్తాయి. సులభంగా అందుబాటులో లేని వాతావరణాలు మరియు పాఠ్యాంశాలను సృష్టించడం మరియు నిర్వహించడం ఒక ప్రధాన సవాలు. పబ్లిక్ ప్రదేశాలు, రవాణా, మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో సార్వత్రిక రూపకల్పనను తప్పనిసరి చేయడంలో విధానాలు తరచుగా విఫలమవుతాయి, దీనివల్ల ర్యాంపులు లేని మెట్లు, అందుబాటులో లేని టాయిలెట్లు, వీడియోలు మరియు చిత్రాలపై ఆడియో వివరణలు లేకపోవడం, లేదా సహాయక సాంకేతికతలతో అనుకూలంగా లేని సంక్లిష్ట ఆన్‌లైన్ సేవలు వంటి భౌతిక అడ్డంకులు ఏర్పడతాయి. ఈ వ్యవస్థాగత పర్యవేక్షణ విభిన్న సామర్థ్యం కలిగిన వ్యక్తులను అవసరమైన సేవలు, ఉపాధి, మరియు పౌర భాగస్వామ్యం నుండి మినహాయిస్తుంది. చారిత్రాత్మకంగా, విధానాలు యూజెనిక్స్ ఉద్యమం లేదా ఓటు హక్కులను నిరాకరించడం వంటి స్పష్టమైన వివక్షను కలిగి ఉండేవి. నీటిగా, విద్య, ఆరోగ్య సంరక్షణ, మరియు ఉపాధిలో సౌకర్యాలకు తగిన నిధులు లేకపోవడం లేదా ప్రయోజనాలను పొందడానికి సంక్లిష్టమైన బ్యూరోక్రాటిక్ ప్రక్రియల ద్వారా విధానాలు పరోక్షంగా వివక్షను కొనసాగిస్తాయి. అంతేకాక, రాజకీయ కార్యాలయాలలో ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తుల ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం వల్ల వారి ప్రత్యేక దృక్పథాలు తరచుగా విధాన రూపకల్పనలో పట్టించుకోబడవు, ఇది అసమర్థమైన పరిష్కారాలకు దారితీస్తుంది. విద్యలో, పాతబడిన బోర్డులు మరియు పద్ధతులు ఈ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తాయి. సాంప్రదాయ పెన్‌అండ్‌పేపర్ వ్యవస్థలు, తీక్షణమైన కళ్ళు, చెవులు, మరియు నరాలను డిమాండ్ చేస్తాయి, అనుకూల జ్ఞాన సముపార్జన మరియు వివరణను సమకూర్చడంలో విఫలమవుతాయి. ఇది విభిన్న సామర్థ్యం కలిగిన విద్యార్థులు వృద్ధి చెందడానికి సంఘర్షించే వ్యవస్థను కొనసాగిస్తుంది. గుర్తుంచుకోండి, విరిగిన వ్యక్తులను సరిచేయడం కంటే బలమైన పిల్లలను నిర్మించడం ఎల్లప్పుడూ సులభం, సామాజిక వైఫల్యం మరియు నిరుద్యోగం వల్ల ఈ సమాజాల వృద్ధుల ఆధారపడటం మరియు నైపుణ్యాల కొరతను చూస్తే. విధాన వైఫల్యాలతో సమాంతరంగా, ప్రత్యేక అవసరాల గురించిన విస్తృత సామాజిక తప్పిదాలు సవాళ్లను గణనీయంగా తీవ్రతరం చేస్తాయి. ఇది హానికరమైన స్టీరియోటైప్‌లలో వ్యక్తమవుతుంది: ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులు శాశ్వతంగా ఆధారపడేవారు, సామాజిక భారం, లేదా విషాద వ్యక్తులుగా చూడబడతారు. దీనికి విరుద్ధంగా, కొందరు రోజువారీ జీవితాన్ని నావిగేట్ చేయడం ద్వారా "ప్రేరణాత్మక" అని చూడబడతారు, దీనిని "ఇన్‌స్పిరేషన్ పోర్న్" అని పిలుస్తారు, ఇది వారి అనుభవాలను ఒక వినోదంగా తగ్గిస్తుంది. ఈ స్టీరియోటైప్‌లు వ్యక్తుల స్వయంప్రతిపత్తిని లాగేస్తాయి, అతిరక్షణ, దయగల దృక్పథాలు, మరియు వారు సంతృప్తమైన జీవితాలను గడపలేరని లేదా ఉత్పాదకంగా ఉండలేరని ఊహించడం వంటి ఫలితాలకు దారితీస్తాయి. సూక్ష్మమైన మాటలు లేదా ప్రవర్తనల ద్వారా వ్యక్తమయ్యే మైక్రోఅగ్రెషన్‌లు, ఏబిలిస్ట్ భాష లేదా ఆక్రమణాత్మక ప్రశ్నలు వంటివి, రోజువారీగా సంచితంగా, మానసిక ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. వ్యక్తులను వారి ప్రత్యేక అవసరాల ద్వారా మాత్రమే నిర్వచించడం, వారి బహుముఖ గుర్తింపులను గుర్తించకపోవడం, సామాజిక బహిష్కరణకు మరింత దోహదం చేస్తుంది. ఏబిలిస్ట్ ప్రభుత్వ విధానాలు మరియు విస్తృత సామాజిక తప్పిదాల యొక్క సంచిత ప్రభావం గాఢమైనది. ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులు ఎక్కువ నిరుద్యోగం, పేదరికం, మరియు ఒంటరితనం రేట్లను ఎదుర్కొంటారు. అంధత్వం కలిగిన వ్యక్తులకు ఇది 99% మరియు చెవిటివారికి సమానంగా ఉంటుంది. వారు నాణ్యమైన విద్య, ఆరోగ్య సంరక్షణ, మరియు సమాజ భాగస్వామ్యానికి గణనీయమైన అడ్డంకులను ఎదుర్కొంటారు. ఆశ్చర్యకరంగా, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల విద్య కోసం ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయలు కేటాయించబడతాయి, ఇవి తరచుగా జీతాలు మరియు కార్యక్రమ ఖర్చులలో అదృశ్యమవుతాయి, విద్యా సమానత్వం లేదా శ్రేష్ఠతపై ఏమీ ఫలితం ఇవ్వవు. ఈ నిధులలో ఒక పెద్ద భాగం, సీఎస్ఆర్ నిధులతో సహా, ప్రత్యేక పాఠశాలలను నడిపే ఎన్జీవోలకు వెళ్తుంది, తరచుగా పిల్లలు ఆధారపడే చక్రాన్ని కొనసాగిస్తాయి, టాక్స్‌చెల్లించే పౌరులుగా మారడం కంటే పెన్షన్‌లకు అనుగుణంగా ఉంటాయి. వ్యవస్థాగత అడ్డంకులు మరియు పక్షపాత దృక్పథాలతో నిరంతరం పోరాడటం దీర్ఘకాల ఒత్తిడి, మానసిక ఆరోగ్య సవాళ్లు, మరియు జీవన నాణ్యత తగ్గడానికి దారితీస్తుంది. అంతేకాక, ఈ బహిష్కరణ వల్ల సమాజం నష్టపోతుంది, విభిన్న సామర్థ్యం కలిగిన వ్యక్తులు అందించే విభిన్న ప్రతిభ, దృక్పథాలు, మరియు సహకారాలను కోల్పోతుంది.



ముగింపుగా, ప్రత్యేక అవసరాలను జీవన అనుభవంగా మరియు ఏబిలిజాన్ని వివక్షాపూరిత భావజాలంగా వేరు చేయడం న్యాయమైన ప్రపంచాన్ని పెంపొందించడానికి పునాదిగా ఉంటుంది. ప్రభుత్వ విధానాలలోని సవాళ్లు—సులభంగా అందుబాటులో లేని మౌలిక సదుపాయాల నుండి వివక్షాపూరిత అభ్యాసాల వరకు—మరియు హానికరమైన స్టీరియోటైప్‌లు మరియు మైక్రోఅగ్రెషన్‌ల ద్వారా కొనసాగించబడే విస్తృత సామాజిక తప్పిదాలు సమిష్టిగా విభిన్న సామర్థ్యం కలిగిన వ్యక్తుల పూర్తి సమ్మిళనం మరియు సమానత్వానికి గణనీయమైన అడ్డంకులను సృష్టిస్తాయి. ఈ సవాళ్లను అధిగమించడానికి సమన్వయ ప్రయత్నం అవసరం: ప్రభుత్వాలు నిజంగా సమ్మిళిత విధానాలను రూపొందించి, కఠినంగా అమలు చేయాలి, సార్వత్రిక అందుబాటు మరియు సమాన అవకాశాలను నిర్ధారించాలి. అదే సమయంలో, సామాజిక దృక్పథాలు జాలి మరియు పక్షపాతం నుండి నిజమైన గౌరవం, అవగాహన, మరియు విభిన్న సామర్థ్యం కలిగిన వ్యక్తులను విభిన్న, సమర్థ, మరియు మానవ సమాజంలో అంతర్భాగంగా గుర్తించడం వైపు రూపాంతరం చెందాలి. వారి స్వరాలు మరియు అనుభవాలను కేంద్రీకరించడం ద్వారా, మనం ఏబిలిస్ట్ నిర్మాణాలను ధ్వంసం చేసి, అందరికీ నిజంగా అందుబాటులో ఉండే మరియు సమానమైన భవిష్యత్తును నిర్మించవచ్చు.



**రామ్ కమల్, సోషల్ ఇంజినీర్, ఏపీ సమగ్ర విద్య సలహాదారు**

# జర్నలిస్టులు అంటే ఆయుధాలు లేని సైనికులు..!

సైనికుడు అనగానే, శారీరక ఆయుధాలతో సన్నద్ధమై, యుద్ధభూమిలో లేదా సాంకేతికంగా ఏదైనా కారణం కోసం పోరాడే వ్యక్తి మన కళ్ళ ముందు కనిపిస్తాడు. అయితే, విలేఖరి మాత్రం ఆయుధాలతో కాక, జ్ఞానం, పదాలు, మరియు సమాచారం ప్రపంచాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అనే లోతైన అవగాహనతో సన్నద్ధమై ఉంటాడు. అయితే, ఈ సామ్యం ఇంకా లోతుగా ఉంది: సైనికులు మరియు విలేఖరులు ఇద్దరూ తమ రంగాలలో ముందు వరుసలో ఉంటారు—శారీరకంగా మరియు సాంకేతికంగా. సైనికులు ఒక దేశాన్ని లేదా కారణాన్ని రక్షించడానికి పోరాడుతుంటే, విలేఖరులు సత్యం, ప్రజాస్వామ్యం, మరియు సమాచారం యొక్క సమగ్రతను రక్షించడానికి పోరాడతారు.



**సత్యం యొక్క యుద్ధభూమి**

సైనికుడి లక్ష్యం స్పష్టంగా ఉంటుంది: శత్రువును తటస్థీకరించడం, సహచరులను రక్షించడం, మరియు భూభాగాన్ని సురక్షితం చేయడం. విలేఖరి యొక్క లక్ష్యం, అంత స్పష్టంగా కనిపించకపోయినా, ఏ మాత్రం తక్కువ కీలకం కాదు: సత్యాన్ని వెలికితీయడం, అధికారాన్ని బాధ్యతగా ఉంచడం, మరియు ప్రజలను సమాచారం అందించడం. యుద్ధ ప్రాంతాలలో, విలేఖరులు సైనికుల వలె శారీరక ప్రమాదాలను ఎదుర్కొంటారు, కానీ వారు సేకరించే మరియు పంచే సమాచారం ఖచ్చితమైనది మరియు రాజకీయ అజెండాలు లేదా ప్రచారం ద్వారా కలుషితం కాకుండా ఉండేలా చూసుకోవడం అనే అదనపు సవాలును కూడా ఎదుర్కొంటారు.

రెండు సందర్భాలలోనూ, "యుద్ధభూమి" అధికార పాత్రలను కలిగి ఉంటుంది, మరియు కథనంను నియంత్రించే వారు—ఆయుధాల ద్వారా లేదా పదాల ద్వారా—ఘటనల దిశను రూపొందిస్తారు.

**ప్రభావం యొక్క సాధనాలు**

సైనికులు ప్రత్యక్ష శారీరక సంఘర్షణలో పాల్గొనడానికి ఆయుధాలను ఉపయోగిస్తారు, కానీ విలేఖరులు తమ వృత్తి సాధనాలను—కలం, కెమెరా, మైక్రోఫోన్, మరియు ఇంటర్నెట్—ప్రజల అవగాహనను ప్రభావితం చేయడానికి ఉపయోగిస్తారు. సరైన నివేదిక, సరైన ఫోటో, లేదా సరైన డాక్యుమెంటరీ సామాజిక ఉద్యమాలను రేకెత్తించవచ్చు, ప్రభుత్వాలను కూల్చవచ్చు, లేదా చరిత్ర గతిని మార్చవచ్చు.

ఉదాహరణకు, 1972లోని "నాపామ్ గర్ల్" ఫోటో లేదా పోలీసు హింస యొక్క వీడియో ఫుటేజ్ వంటి చిత్రాలు సైనికులు, రాజకీయ నాయకులు, లేదా మీడియా స్వయంగా కూడా ఊహించని విధంగా ప్రజల అభిప్రాయాన్ని మార్చగలవు. ఈ క్షణాలు, పదాలు మరియు చిత్రాలు స్వయంగా ఆయుధాలుగా ఉంటాయని గుర్తు చేస్తాయి, మరియు విలేఖరులు తరచూ ప్రజాస్పృహ యొక్క ముందు వరుసలో ఉంటారు.

**యుద్ధ బాధితులు**

సైనికులు మరియు విలేఖరులు ఇద్దరూ తమ "యుద్ధాల" లో బాధితులుగా మారవచ్చు. సైనికులు యుద్ధభూమిలో తమ ప్రాణాలను పణంగా పెడతారు; విలేఖరులు, ముఖ్యంగా యుద్ధ ప్రాంతాలలో, జైలు శిక్ష, చిత్రహింసలు, లేదా మరణం వంటి ప్రమాదాలను ఎదుర్కొంటారు. జమాల్ ఖషోగ్గి, డాఫ్నే కరువానా గలిజియా, లేదా మేరీ కోల్విన్ వంటి ప్రముఖ విలేఖరులను గుర్తు చేసుకోండి, వారు సత్యాన్ని చెప్పడానికి తమ జీవితాలను త్యాగం చేశారు.

ఈ "ఆయుధాలు లేని సైనికులు" సైనికుల రక్షణ కవచం కలిగి ఉండకపోవచ్చు, కానీ వారు సత్యాన్ని డాక్యుమెంట్ చేయడానికి అచంచలమైన నిబద్ధతను కలిగి ఉంటారు—గొప్ప వ్యక్తిగత ప్రమాదం ఉన్నప్పటికీ. సైనికులు తమ త్యాగాల కోసం హీరోలుగా కీర్తించబడినట్లే, ఈ ప్రమాదాలను ఎదుర్కొనే విలేఖరులు అణచివేత వ్యవస్థలను సవాలు చేయడంలో లేదా అసౌకర్య సత్యాలను వెల్లడించడంలో వారి ధైర్యం కోసం తరచూ గౌరవించబడతారు.

**నైతిక మరియు ధార్మిక ముందు వరుసలు**

సైనికుడు మరియు విలేఖరి ఇద్దరూ తీసుకోవలసిన నైతిక మరియు ధార్మిక నిర్ణయాలలో కూడా ఈ సామ్యం నిలుస్తుంది. సైనికుడు తన చర్యల యొక్క ఖర్చును ఆలోచించాలి—యుద్ధం యొక్క నైతిక పరిణామాలు ఏమిటి, మరియు ఆత్మరక్షణ ఎప్పుడు దాడిగా మారుతుంది? అదేవిధంగా, విలేఖరి "సత్యాన్ని నివేదించడం యొక్క బాధ్యత ఏమిటి?" అనే నైతిక ప్రశ్నను ఎదుర్కొంటాడు. కేవలం వాస్తవాలను నివేదించడం సరిపోతుందా, లేక అన్యాయాన్ని సవాలు చేయడం, అధికారాన్ని బాధ్యతగా ఉంచడం, మరియు స్వయంగా మాట్లాడలేని వారి కోసం న్యాయవాదిగా మారడం కూడా చేయాలా?

**పెద్ద లక్ష్యం ముఖ్యం**

ఇద్దరూ కష్టమైన పరిస్థితులలో కఠినమైన ఎంపికలను ఎదుర్కొంటారు—అది ట్రిగ్గర్ లాగడం కావచ్చు లేదా జీవితాలను ప్రమాదంలో పడవేసే సున్నితమైన కథనాన్ని ప్రచురించాలా వద్దా అని నిర్ణయించడం కావచ్చు. వస్తునిష్ఠత మరియు కార్యకర్తవాదం మధ్య గీత చాలా సన్నగా ఉంటుంది, కానీ ఇది తరచూ పెద్ద లక్ష్యం కోసం నడవబడుతుంది.


**ప్రతిఘటన మరియు స్థితిస్థాపకత**

ప్రతిఘటన ఉద్యమాలలోని సైనికుల వలె, విలేఖరులు కూడా ఆయుధాలతో నేరుగా పోరాడకపోయినా, మార్పు యొక్క ఏజెంట్లుగా ఉంటారు. అవినీతిని బయటపెట్టే, పర్యావరణ ప్రమాదాలను బహిర్గతం చేసే, లేదా మానవ హక్కుల ఉల్లంఘనలపై దృష్టి తెచ్చే పరిశోధనాత్మక విలేఖరులను గురించి ఆలోచించండి. వారు సవాలు చేసే అధికారాలచే ఎల్లప్పుడూ ప్రశంసించబడరు, మరియు తరచూ ప్రతీకారాన్ని ఎదుర్కొంటారు, అయినప్పటికీ వారి పని ప్రజాస్వామ్య సమాజాల ఆరోగ్యానికి కీలకమైనది.

**విలేఖరులు ఎక్కువ స్వేచ్ఛను అనుభవిస్తారు**



పత్రికా స్వేచ్ఛ బెదిరింపులకు గురవుతున్న దేశాలలో, విలేఖరులు తరచూ వ్యవస్థాగత అణచివేతను ఎదుర్కొంటారు — అధికార శాసన రాజ్యాలలో సైనికులు తాము నమ్మని యుద్ధాలలో పోరాడవలసి వచ్చినట్లే. అయితే, ఈ "ఆయుధాలు లేని సైనికుల" స్థితిస్థాపకత కొన్నిసార్లు ఇంకా శక్తివంతంగా ఉంటుంది, ఎందుకంటే వారు పోరాడడానికి ఉపయోగించే సాధనాలు—కలం, స్వరం, మరియు సత్యం—తీసివేయడం చాలా కష్టం. కాబట్టి, సంక్షిప్తంగా చెప్పాలంటే, "ఆయుధాలు లేని సైనికుడు" అనే సామ్యం, విలేఖరులు సాంప్రదాయ ఆయుధాలతో సన్నద్ధం కాకపోయినా, ధైర్యం, స్థితిస్థాపకత, మరియు తరచూ వ్యక్తిగత త్యాగం అవసరమైన అధికపణంగా యుద్ధంలో పాల్గొంటారని వివరిస్తుంది. వారి శక్తి కథనాలను రూపొందించడంలో, ప్రస్తుత స్థితిని సవాలు చేయడంలో, మరియు చివరికి, చరిత్ర గతిని మార్చడంలో ఉంది.



**సుబ్బారావు, సీనియర్ జర్నలిస్ట్.**

# ఢిల్లీ స్కూళ్లకు వరుసగా నాలుగోసారి బాంబు బెదిరింపులు..!

**టీపీఎన్, న్యూఢిల్లీ :**



దేశ రాజధాని ఢిల్లీలో స్కూళ్లకు బాంబు బెదిరింపు ఈమెయిళ్లు ఆగడం లేదు. గత వారం రోజుల్లో నాలుగోసారి 20కి పైగా స్కూళ్లకు బెదిరింపు ఈమెయిళ్లు వచ్చాయి. ఈ మెయిళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఎవరు పంపిస్తున్నారనేది పోలీసులు కూడా గుర్తించలేకపోతున్నారు. దీంతో స్కూల్ యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రభుత్వ యంత్రాంగం ఆందోళనకు గురవుతున్నారు.

**బెదిరింపు ఈమెయిళ్ల వివరాలు**

ఈ రోజు ఢిల్లీలో 20కి పైగా స్కూళ్లకు బాంబు బెదిరింపు ఈమెయిళ్లు వచ్చాయి. స్కూల్ ఆవరణలో పేలుడు పదార్థాలు అమర్చామని, బెదిరింపును పట్టించుకోకపోతే పిల్లలు ముక్కలవుతారని అగంతకులు ఈమెయిళ్లలో పేర్కొన్నారు. రోహిణి సెక్టార్ 3లోని అభినవ్ పబ్లిక్ స్కూల్, పశ్చిమ విహార్‌లోని రిచ్మండ్ గ్లోబల్ స్కూల్ సహా పలు స్కూళ్లకు ఈ బెదిరింపులు వచ్చాయి. వెంటనే స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులను ఇంటికి పంపి, పోలీసులకు సమాచారం అందించాయి. పోలీసులు, బాంబు స్క్వాడ్, అగ్నిమాపక సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి, ఎటువంటి పేలుడు పదార్థాలు లేవని నిర్ధారించారు.

**బెదిరింపు ఈమెయిల్‌లో ఏముంది?**

ఢిల్లీ స్కూళ్లు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతాయి. అయితే, ఈ బెదిరింపు ఈమెయిళ్లు ఉదయం 5:26 నుంచి 8:12 గంటల మధ్య వస్తున్నాయి. ఈమెయిల్‌లో, తాము తరగతి గదుల్లో ట్రినిట్రోటోలుయెన్ (TNT) పేలుడు పరికరాలను నల్లటి ప్లాస్టిక్ సంచుల్లో దాచిపెట్టామని, అందరినీ తుడిచిపెట్టేస్తామని, ఎవరూ బతకరని బెదిరించారు. "మీ చావు వార్తలు చూసి నవ్వుతాను, పిల్లల శరీర భాగాలు ముక్కలుగా పడి ఉండటం చూస్తాను. మీరు బాధపడటానికి అర్హులు," అని రాశారు.
ఈ బెదిరింపు రాసిన వ్యక్తి తన జీవితం పట్ల అసహ్యం వ్యక్తం చేస్తూ, పేలుడు తర్వాత ఆత్మహత్య చేసుకుంటానని, మనోరోగ వైద్యులు, మనస్తత్వవేత్తలు తనను పట్టించుకోలేదని, మానసిక మందులు హానికరమని ఆరోపించారు. "మీరు నాలాగే బాధపడాలి," అని ఈమెయిల్‌లో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

**వారంలో నాలుగోసారి బెదిరింపులు**

ఈ వారంలో ఢిల్లీ స్కూళ్లకు బాంబు బెదిరింపులు వచ్చిన నాలుగో సందర్భం ఇది. జూలై 16న ఎనిమిది స్కూళ్లకు, గత వారంలో మొత్తం 28 స్కూళ్లకు బెదిరింపులు వచ్చాయి. ఈ బెదిరింపులు స్కూల్ యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పరిపాలనా వ్యవస్థలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. బెదిరింపులు రాగానే విద్యార్థులను స్కూళ్ల నుంచి ఖాళీ చేస్తున్నారు. తల్లిదండ్రులు హుటాహుటిన స్కూళ్లకు చేరుకొని పిల్లలను ఇళ్లకు తీసుకెళ్తున్నారు.
వసంత్ కుంజ్‌లోని వసంత్ వ్యాలీ స్కూల్, హౌజ్ ఖాస్‌లోని మదర్ ఇంటర్నేషనల్, పశ్చిమ విహార్‌లోని రిచ్మండ్ గ్లోబల్ స్కూల్, పితంపురాలోని ప్రుడెన్స్ స్కూల్, లోధి ఎస్టేట్‌లోని సర్దార్ పటేల్ విద్యాలయం, సెయింట్ థామస్ స్కూల్‌లకు బెదిరింపులు వచ్చాయి.

**ఒక విద్యార్థి అరెస్ట్**

జూలై 15న ద్వారకలోని సెయింట్ థామస్ స్కూల్‌కు బాంబు బెదిరింపు ఈమెయిల్ పంపినందుకు 12 ఏళ్ల విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం మరో బాంబు బెదిరింపు ఈమెయిల్ పంపిన బాలుడిని గుర్తించి, కౌన్సెలింగ్ ఇచ్చి అతని కుటుంబానికి అప్పగించినట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ద్వారక) అంకిత్ సింగ్ తెలిపారు.

**కేంద్ర హోంశాఖ జోక్యం**

ఢిల్లీ స్కూళ్లకు వస్తున్న బాంబు బెదిరింపులపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఐపీ అడ్రస్‌లను మార్చడం, డార్క్ వెబ్ ద్వారా ఈమెయిళ్లు పంపడం వల్ల బెదిరింపులకు పాల్పడుతున్న వారిని పట్టుకోవడం కష్టతరంగా ఉంది. ఈ బెదిరింపులు ఢిల్లీ శాంతిభద్రతలకు సవాలుగా మారడంతో కేంద్ర హోంశాఖ సీరియస్‌గా స్పందించింది. వరుస బాంబు బెదిరింపు ఈమెయిళ్లపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఢిల్లీ పోలీసులకు ఆదేశించింది. ప్రస్తుతం ఈ ఫేక్ బాంబు బెదిరింపులపై దర్యాప్తు కొనసాగుతోంది.

# ఇండియా కూటమికి ఆమ్ ఆద్మీ పార్టీ షాక్..!

**టీపీఎన్, న్యూఢిల్లీ :**



ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఇండియా కూటమికి ఊహించని షాక్ ఇచ్చింది. 2024 లోక్‌సభ ఎన్నికల వరకే తమ కూటమి పరిమితమని ఆప్ స్పష్టం చేసింది. ఆప్ పార్లమెంటు సభ్యుడు సంజయ్ సింగ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ మరియు కాంగ్రెస్ ఇండియా కూటమి కింద కలిసి పనిచేశాయని, అయితే ఆ తర్వాత జరిగిన హర్యానా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు పార్టీలు స్వతంత్రంగా పోటీ చేశాయని తెలిపారు.
"మేము మా వైఖరిని చాలా స్పష్టంగా చెప్పాము. ఇండియా కూటమి పొత్తు లోక్‌సభ ఎన్నికలకే పరిమితం. పార్లమెంటులో ప్రభుత్వం తప్పుడు విధానాలను అమలు చేస్తే, మేము ఎప్పుడూ వాటిని ఎండగడుతాము. బీహార్, యూపీ, పూర్వాంచల్‌లో ఇళ్లు, దుకాణాలను బుల్డోజర్లతో కూల్చేస్తున్నారు. ఈ అంశాన్ని మేము పార్లమెంటులో లేవనెత్తబోతున్నాము," అని సంజయ్ సింగ్ అన్నారు. ఢిల్లీలోని మురికివాడలను బీజేపీ నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం కూల్చేస్తోందని ఆయన ఆరోపించారు. జూలై నుంచి ఆగస్టు 21 వరకు జరిగే పార్లమెంటు సమావేశాల్లో ఈ అంశాన్ని తమ పార్టీ ప్రస్తావిస్తుందని చెప్పారు.
ఇంతకు ముందు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కూడా ఢిల్లీలోని స్లమ్ ఏరియాలను కూల్చడంపై బీజేపీ ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన నిరసన ర్యాలీలో, పేదలకు గూడు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. "50 డిగ్రీల ఎండలో మురికివాడలను కూల్చేస్తుంటే, పేదలు నిస్సహాయంగా రోడ్లపై కాలం గడుపుతున్నారు. ఎన్నికల ముందు నేను ఒక వీడియో విడుదల చేశాను. బీజేపీ కళ్లు పేదల భూములపైనే ఉన్నాయని, ఏడాదిలోగా వాటిని కూల్చేస్తారని, ఓటు వేసి పొరపాటు చేయవద్దని చెప్పాను. కానీ, ఐదు నెలల్లోనే బుల్డోజర్లతో ఢిల్లీని ధ్వంసం చేశారు,



## నా చావుకు నా భార్యే కారణం

- **సెల్ఫీ వీడియోలో ఓ యువకుడి ఆవేదన**

**టీపీఎన్, న్యూఢిల్లీ :**

ఢిల్లీలోని నిహాల్ విహార్ ప్రాంతానికి చెందిన వికాస్ అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తన చావుకు తన భార్య కారణం అంటూ సెల్ఫీ వీడియో ద్వారా తన బాధను వెలుబుచ్చాడు. తన భార్యకు వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం కారణంగా తాను తీవ్ర మనస్తాపానికి గురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశాడు. నా భార్య ఆమె కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తుందని చెప్పాడు. నా కొడుకును నా తల్లిదండ్రులకు..సోదరికి అప్పగించాలని కోరారు. అప్పుల కారణంగా తన భార్య నాలుగేళ్ల బిడ్డను వదిలేసి షకీబ్ అనే యువకుడితో తిరుగుతోందని, నేను చాలా అప్పుల్లో కూరుకుపోయానని, దాని వల్ల ఇంట్లో గొడవలు జరిగాయని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు నేను అప్పులన్నీ తీర్చేశాను, చనిపోతున్నాను. పోలీసులు ఈ విషయంపై సమగ్ర దర్యాప్తు చేయాలని సూచించారు. గత కొన్ని రోజులుగా, ముఖ్యంగా పురుషులు, గృహ కలహాలతో ఇబ్బంది పడుతున్న వ్యక్తులు వీడియోల ద్వారా తమ అభిప్రాయాలను వ్యక్తపరిచి ఆత్మహత్య చేసుకున్న అనేక కేసులు వెలుగులోకి వచ్చాయని మీకు తెలియజేద్దాం. ఈ సందర్భంలో, అతుల్ సుభాష్ కేసు చాలా చర్చనీయాంశమైంది.

# ఆన్‌లైన్‌లో ఇండియా బ్లాక్ వర్షా కాల సమావేశాలపై చర్చ

**టీపీఎన్, న్యూఢిల్లీ :**




రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు వ్యూహాన్ని రూపొందించడానికి కాంగ్రెస్ ఈ శనివారం ఒక ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహించనుంది. ప్రతిపక్ష నాయకుల విస్తృత భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి ఢిల్లీలోని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో ముందుగా జరగాల్సిన సమావేశాన్ని ఆఫ్‌లైన్ నుంచి ఆన్‌లైన్‌కు మార్చింది. చాలా మంది సీనియర్ నాయకులు తక్కువ సమయంలో ఢిల్లీకి రాలేకపోతున్నామని ప్రకటించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం ఇండియా బ్లాక్‌లోని దాదాపు అందరు ప్రముఖ నాయకులు వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా హాజరుకానున్నారు. వీరిలో అఖిలేష్ యాదవ్ (సమాజ్‌వాదీ పార్టీ), ఉద్ధవ్ థాకరే (శివసేనయుబిటి) , ఎంకె స్టాలిన్ (డిఎంకె) వంటి నాయకులు ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్ (TMC) ఈ సమావేశంలో పాల్గొనడాన్ని ధృవీకరించిందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ లేదా సీనియర్ నాయకుడు అభిషేక్ బెనర్జీ ఆన్‌లైన్‌లో ఈ సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా బ్లాక్ సమావేశంలో TMC పాల్గొనడం ఇదే మొదటిసారి. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా జరిగిన సమావేశాలకు ఆ పార్టీ ఇంతకుముందు దూరంగా ఉంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ (AAP) పాల్గొనడం గురించి ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతోంది.

# కమిటీ నివేదికను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన జస్టిస్ యశ్వంత్‌వర్మ..!

**టీపీఎన్, ఢిల్లీ :**

తన ఇంట్లో నగదు దొరికిన కేసులో జడ్జీల కమిటీ ఇచ్చిన నివేదికను సవాల్ చేస్తూ అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా దర్యాప్తు చేపట్టారని ఆయన ఆరోపించారు. ఢిల్లీ హైకోర్టు జడ్జిగా పనిచేస్తున్న సమయంలో, 2025 మార్చి 14న ఆయన ఇంటిలో భారీగా నోట్ల కట్టలు బయటపడిన విషయం తెలిసింది. పంజాబ్ మరియు హర్యాణా హైకోర్టు చీఫ్ జస్టిస్ శీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జీఎస్ సంధవాలియా, కర్నాటక హైకోర్టు జస్టిస్ అను శివరామన్‌తో కూడిన ఇన్‌హౌస్ కమిటీ మే 4న ఓ నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికలో జస్టిస్ వర్మ ఇంటి స్టోర్‌రూమ్‌లో నగదు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ రిపోర్టు ఆధారంగా, అప్పటి సీజేఐ సంజీవ్ ఖన్నా, మే 8న జస్టిస్ వర్మను తొలగించాలని రాష్ట్రపతి మరియు ప్రధానమంత్రిని కోరారు. జస్టిస్ వర్మ, తనను తొలగించాలన్న సీజేఐ ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమని, ఇన్‌హౌస్ దర్యాప్తు తీరును ప్రశ్నిస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సమాంతర రాజ్యాంగ వ్యవస్థను సృష్టించి విచారణ సాగించినట్లు ఆయన ఆరోపించారు. 1968 జడ్జీల రక్షణ చట్టం ప్రకారం ఇన్‌హౌస్ దర్యాప్తు జరగలేదని, అధికారిక ఫిర్యాదు లేకుండానే విచారణ చేపట్టడం అక్రమమని ఆయన పేర్కొన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేశారని ఆయన అన్నారు.
మార్చి 14 రాత్రి 11:35 గంటలకు జస్టిస్ వర్మ ఇంటి స్టోర్‌రూమ్‌లో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఆయన ఢిల్లీ హైకోర్టు జడ్జిగా ఉన్నారు. ఫైర్ ఇంజన్లు మంటలను 15 నిమిషాల్లో ఆర్పివేశాయి. అయితే, స్టోర్‌రూమ్ నుంచి గుర్తు తెలియని నగదు రికవరీ అయింది. మంటల్లో కాలిపోతున్న నోట్ల కట్టలకు సంబంధించిన వీడియో కూడా బయటకు వచ్చింది. ఈ ఆరోపణల నేపథ్యంలో జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు.






# పృథ్వీII , అగ్నిI పరీక్షలు విజయవంతం

**టీపీఎన్, చాందీపూర్ :**

భారతదేశ బలం మరింత పెరిగింది. తన రక్షణ సామర్థ్యాలను మరింత బలోపేతం చేసుకుంటూ, భారతదేశం ఒడిశాలోని చాందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ (ఐటిఆర్) నుండి రెండు స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను పృథ్వీII , అగ్నిI విజయవంతంగా పరీక్షించింది. ఈ విషయాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

**పృథ్వీ-II క్షిపణి లక్షణాలు**

పృథ్వీII అనేది దేశీయంగా అభివృద్ధి చేయబడిన ఉపరితలం నుండి ఉపరితలానికి ప్రయోగించే స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణి (SRBM). దీనిని రక్షణ పరిశోధన , అభివృద్ధి సంస్థ (DRDO) ఇంటిగ్రేటెడ్ గైడెడ్ క్షిపణి అభివృద్ధి కార్యక్రమం (IGMDP) కింద అభివృద్ధి చేసింది. ఈ క్షిపణి 250 350 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంటుంది. 5001000 కిలోల పేలోడ్‌ను మోసుకెళ్లగలదు. ఈ క్షిపణి అణ్వాయుధాలను మోసుకెళ్లగల సామర్థ్యం కలిగి ఉంది. అధిక ఖచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించడానికి వీలు కల్పించే అధునాతన జడత్వ నావిగేషన్ వ్యవస్థను కలిగి ఉంది. పృథ్వీIIని 2003లో భారతదేశ వ్యూహాత్మక దళ కమాండ్‌లో చేర్చారు. అదే సమయంలో పృథ్వీII క్షిపణిని అధిక పేలుడు, చొచ్చుకుపోయే శక్తి, క్లస్టర్ మందుగుండు సామగ్రి, ఫ్రాగ్మెంటేషన్, థర్మోబారిక్, రసాయన ఆయుధం , వ్యూహాత్మక అణ్వాయుధాలతో అమర్చవచ్చు.





# రాహుల్‌పై సీఎం హిమంత ఆగ్రహం

**టీపీఎన్, అసోం :**

రాహుల్ గాంధీపై అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునేందుకు కబ్జాదారులను.."భూ జిహాదీలను" బహిరంగంగా ప్రోత్సహించారని ఆరోపించారు. అటవీ భూమిలో ప్రజలు స్థిరపడలేరని విషయం ఆయనకు అర్థం కాలేదన్నారు. కానీ ఆక్రమణదారులకు అదే స్థలంలో పునరావాసం కల్పించి, ఇళ్లు ఇస్తామని రాహుల్ వ్యాఖ్యలు చేయడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల పైకాన్ రిజర్వ్ ఫారెస్ట్‌లో కొంత భాగాన్ని ఆక్రమించుకుని ఇళ్లు కట్టుకున్నారు. వాటిని కూల్చివేయడానికి వెళ్లిన అటవీ గార్డులు , పోలీసు సిబ్బందిపై ఆక్రమణదారులు కర్రలతో దాడి చేశారని .. వారిపై రాళ్ళు రువ్వారని గోల్‌పారా జిల్లా కమిషనర్ ప్రొదీప్ తిముంగ్ తెలిపారు. ఈ ఘర్షణల్లో 21 మంది పోలీసులు గాయపడ్డారు . పోలీసు కాల్పుల్లో ఒక ఆక్రమణదారుడు మరణించాడు. గాయపడిన మరో ఇద్దరు ఆసుపత్రి పాలయ్యారు. రాహుల్ గాంధీ ర్యాలీలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని..వాటిని పరిశీలిస్తామన్నారు శర్మ.



# సీఎం ఫడ్నీవీస్‌తో ఉద్ధవ్ రహస్య సమావేశం

**టీపీఎన్, ముంబై :**

మహారాష్ట్రలో రాజకీయాలు అనూహ్య మలుపులు తిరుగుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే , ప్రస్తుత ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ శాసన మండలి చైర్మన్ రామ్ షిండే ఛాంబర్‌లో 20 నిమిషాల పాటు సమావేశం అయ్యారు. ఆదిత్య థాకరే.. పలువురు శివసేన (యుబిటి) ఎమ్మెల్యేలు హాజరయ్యారు. థాకరే, ఫడ్నవీస్ మధ్య పెరుగుతున్న సాన్నిహిత్యం గురించి ఊహాగానాలకు దారితీసింది. ఇది మహాయుతి కూటమిలోని ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన వర్గానికి ముప్పుగా పరిణమించింది. ఇద్దరు నాయకుల మధ్య జరిగిన చర్చలో అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి నియామకం, వివాదాస్పద త్రిభాషా విధానం వంటి కీలక అంశాలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో ఉద్ధవ్ థాకరే ఫడ్నవీస్ కు 'వై షుడ్ హిందీ బి ఇంపోజ్డ్?' అనే పుస్తకాన్ని బహుమతిగా ఇచ్చారు. ముఖ్యమంత్రి దానిని త్రిభాషా విధానాన్ని సమీక్షించడానికి ఏర్పాటు చేసిన కమిటీ చైర్మన్ నరేంద్ర జాదవ్ కు అందజేయాలని సూచించారు. దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ ప్రతిపక్ష నాయకుడి పదవి అసెంబ్లీ స్పీకర్ అధికార పరిధిలోకి వస్తుందని, దీనిపై ఇంకా నిర్ణయం పెండింగ్ లో ఉందరన్నారు.

# TRF ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన అమెరికా

**టీపీఎన్, అమెరికా :**
రెసిస్టెన్స్ ఫ్రంట్ అనేది పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన ఒక ఫ్రంట్ సంస్థ మరియు కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులను నిర్వహిస్తుంది. ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గామ్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడికి TRF బాధ్యత వహించింది, ఈ దాడిలో పాకిస్తాన్ మద్దతుగల ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను కాల్చి చంపారు.
అమెరికా ప్రభుత్వం ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (TRF) ను 'విదేశీ ఉగ్రవాద సంస్థ'గా ప్రకటించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గామ్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఉగ్రవాద దాడికి TRF బాధ్యత వహించింది. ఈ దాడిలో పాకిస్తాన్ మద్దతుగల ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను కాల్చి చంపారు.
రెసిస్టెన్స్ ఫ్రంట్ (TRF) అనేది పాకిస్తాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా (LeT) యొక్క ప్రధాన సంస్థ . కాశ్మీర్‌లో ఉగ్రవాద దాడులను నిర్వహిస్తుంది. ఈ ఉగ్రవాద సంస్థను పాకిస్తాన్‌లో ప్రధాన కార్యాలయం ఉందని.. ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు ఒక ఫ్రంట్ అని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అభివర్ణించారు.TRF ను ఉగ్రవాద సంస్థగా పేర్కొనడం ట్రంప్ పరిపాలన మన జాతీయ భద్రతా ప్రయోజనాలను కాపాడటం, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం , పహల్గామ్ దాడికి



న్యాయం కోరడం పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందని రూబియో ఒక ప్రకటనలో తెలిపారు. పహల్గామ్ దాడికి TRF బాధ్యత వహించిందని 2008లో లష్కరే తోయిబా ముంబై దాడుల తర్వాత భారతదేశంలో పౌరులపై జరిగిన అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడిగా అమెరికా అధికారులు దీనిని అభివర్ణించారు.కశ్మీర్‌లో భద్రతా దళాలపై అనేక దాడులు TRFను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా పేర్కొనడం వల్ల దాని సభ్యులపై కఠినమైన ఆర్థిక , ప్రయాణ ఆంక్షలు విధించబడతాయి. ఉగ్రవాద నిరోధక ప్రయత్నాలలో ప్రపంచ భాగస్వాములతో వాషింగ్టన్ సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాయి. భారత భద్రతా దళాలను లక్ష్యంగా చేసుకుని అనేక దాడులతో కూడా ఈ ఉగ్రవాద సంస్థ సంబంధం కలిగి ఉందని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది.ఈ ఏడాది ఏప్రిల్ 22న, జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లోని బైసరన్ లోయలోకి సాయుధ ఉగ్రవాదులు ప్రవేశించి పర్యాటకులపై కాల్పులు జరిపి 26 మందిని చంపారు. ఈ దాడి భారతదేశం అంతటా తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఉగ్రవాదంపై పోరాటంలో అమెరికాతో సహా అనేక ప్రపంచ దేశాలు భారతదేశానికి సంఘీభావం ప్రకటించాయి. ఈ ఉగ్రవాద దాడి జరిగిన వెంటనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఫోన్ చేసి మృతులకు సంతాపం తెలిపారు.



# ఉగ్రవాదం పై భారత్ అమెరికా ఉక్కుపాదం

**టీపీఎన్, అమెరికా :**
ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (TRF) ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించడంపై అమెరికా నిర్ణయాన్ని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ శుక్రవారం స్వాగతించారు. ఈ చర్యను భారత దేశంఅమెరికా ఉగ్రవాద వ్యతిరేక సహకారానికి బలమైన నిదర్శనంగా అభివర్ణించారు. TRF పై చర్య తీసుకున్నందుకు అమెరికా కార్యదర్శి మార్కో రూబియోకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నిషేధిత లష్కరే తోయిబా ప్రతినిధి అయిన టిఆర్ఎఫ్, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పౌరులు మరణించారు. ఉగ్రవాదాన్ని సమూలంగా రూపుమాపేందుకు అమెరికా, భారత్ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఇటీవలి సంవత్సరాలలో కాశ్మీర్‌లో పౌరులపై జరిగిన అత్యంత ఘోరమైన దాడి పహల్గామ్ దాడి. అమెరికా నిర్ణయం సీమాంతర ఉగ్రవాదానికి వ్యతిరేకంగా బలమైన సందేశంగా పరిగణించబడుతుంది.

# ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన AK-203 రైఫిల్

**టీపీఎన్, భారత్/రష్యా :**
భారత దేశ రక్షణ స్వావలంబనకు పెద్ద అడుగు పడింది. ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన మేడ్ ఇన్ ఇండియా రైఫిల్ ను తయారు చేస్తోంది. భారత సైన్యానికి 48 వేల AK203 తుపాకులు అందాయి. 2030 నాటికి 6 లక్షల రైఫిల్స్ లక్ష్యంగా తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. 'షేర్' అని పిలువబడే ఈ రైఫిల్ సైన్యాన్ని బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచ మార్కెట్‌లో భారతదేశ జెండాను ఎగురవేస్తుంది.ఇండోరష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (IRRPL) ఉత్తరప్రదేశ్‌లోని అమేథిలో 'మేడ్ ఇన్ ఇండియా' AK203 రైఫిల్స్‌ను తయారు చేస్తోంది. గత 18 నెలల్లో 48000 రైఫిల్స్‌ను భారత సైన్యానికి అప్పగించారు. 2025 ఆగస్టు 15 నాటికి మరో 7000 రైఫిల్స్‌ను అందజేయనున్నారు. ప్రతి నెలా 12000 రైఫిల్స్ తయారవుతాయి. అంటే ప్రతి 100 సెకన్లకు ఒక రైఫిల్.




ఏటా సుమారు 1.5 లక్షల రైఫిల్స్ ఉత్పత్తి చేయబడతాయి.

**AK-203 యొక్క లక్షణాలు**
AK203 7.62×39mm బుల్లెట్లను కాల్చగలదు. ఇది నిమిషానికి 700 రౌండ్లు కాల్చగలదు. 800 మీటర్ల పరిధిని కలిగి ఉంటుంది. ఈ రైఫిల్ తేలికైనది, మన్నికైనది కూడా. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లోనైనా పనిచేస్తుంది. మొదటి రైఫిల్‌ను 2023 ఆగస్టు 15న కోర్వా ప్లాంట్‌లో ఉత్పత్తి చేశారు.

# థాయ్‌లాండ్‌లో హనీ ట్రాప్ కలకలం.. బౌద్ధ సన్యాసుల నుంచి రూ.100 కోట్ల దోపిడీ..!

**టీపీఎన్, థాయ్‌లాండ్ :**
థాయ్‌లాండ్‌లో బౌద్ధ మతాధికారులను హనీ ట్రాప్ కుదిపేస్తోంది. విలావన్ ఎమ్సావత్ అనే యువతి బౌద్ధ సన్యాసులను ప్రలోభపెట్టి రూ.100 కోట్లకు పైగా దోపిడీ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. సెక్స్, బ్లాక్‌మెయిల్, నమ్మకద్రోహం వంటి అంశాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ హనీ ట్రాప్ థాయ్‌లాండ్ బౌద్ధ ఆచారాలను కలవరపెడుతోంది.విలావన్ విసిరిన వలలో తొమ్మిది మందికి పైగా సన్యాసులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. 80,000 ఫొటోలు, ప్రైవేట్ వీడియోలతో గత మూడేళ్లుగా బెదిరించి, సన్యాసుల నుంచి రూ.100 కోట్లకు పైగా సొమ్ము సమర్పించుకున్నట్లు సమాచారం. ఈ మహిళను థాయ్ పోలీసులు 'మిస్ గోల్ఫ్' అని పిలిచారు. జూన్‌లో ఒక బాధిత సన్యాసి సన్యాసం నుంచి తప్పుకోవడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టి, ఈ లైంగిక బ్లాక్‌మెయిల్ వ్యవహారం బయటపడింది.2024 మేలో విలావన్ ఒక సన్యాసితో లైంగిక సంబంధం ఏర్పరచుకొని, ఆ బంధం వల్ల బిడ్డకు జన్మనిచ్చానని చెప్పి, ఖర్చుల కోసం 7 మిలియన్ బాట్ (రూ.1.85 కోట్లు) డిమాండ్ చేసింది. ఇదే తరహాలో మరికొందరు సన్యాసులను బెదిరించి భారీ మొత్తాలు స్వాహా చేసినట్లు పోలీసులు గుర్తించారు. బ్యాంకాక్‌లో థాయ్‌లాండ్ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో, విలావన్ మూడేళ్లలో 385 మిలియన్ బాట్ (సుమారు రూ.101 కోట్లు) మనీలాండరింగ్ చేసినట్లు వెల్లడించారు.



ఆమెను బ్యాంకాక్ ఉత్తర ప్రాంతంలో అరెస్టు చేశారు. ఈ సొమ్ములో కొంత ఆన్‌లైన్ బెట్టింగ్ కోసం ఖర్చు చేసినట్లు తెలుస్తోంది.
ఈ డబ్బులో ఎక్కువ భాగం ఆలయ ఖజానా నుంచి వచ్చినట్లు పరిశోధకులు అనుమానిస్తున్నారు. విలావన్ ప్రలోభపెట్టిన సీనియర్ సన్యాసులలో కొందరు మఠాధిపతి హోదా కలిగినవారని సమాచారం. డిజిటల్ ఫోరెన్సిక్ నివేదికలు, ఆమె హార్డ్ డిస్క్‌లలో నిల్వ చేసిన వేలాది ఫొటోలు, మెసేజ్‌లు, వీడియోలను పరిశీలిస్తే బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.
థాయ్‌లాండ్ ప్రభుత్వం ఈ హనీ ట్రాప్‌పై అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. తాత్కాలిక ప్రధానమంత్రి ఫుమ్తామ్ వెచాయాచాయ్, ఆలయ ఆర్థిక వ్యవహారాలను సమీక్షించాలని, సన్యాసుల ప్రవర్తనను నియంత్రించేందుకు కఠిన నియమాలు ప్రవేశపెట్టాలని కోరారు. మతాధికారుల అనైతిక ప్రవర్తనను నివేదించడానికి ప్రత్యేక పబ్లిక్ పోర్టల్‌ను కూడా ప్రారంభించారు.ఈ వ్యవహారం థాయ్ ప్రజలను మానసిక క్షోభకు గురిచేసిందని, సన్యాసులు అనుచితంగా ప్రవర్తించారని థాయ్ రాజు మహా వజిరలాంగ్‌కార్న్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన 73వ పుట్టినరోజు వేడుకలకు ఆహ్వానించిన 80 మందికి పైగా సన్యాసుల ఆహ్వానాలను రద్దు చేశారు. 11 మంది సన్యాసులను తొలగించినప్పటికీ, బౌద్ధమత జాతీయ కార్యాలయం ఈ లైంగిక వ్యవహారంపై విస్తృత దర్యాప్తుతో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు ప్రతిజ్ఞ చేసింది.




# బ్రిటన్‌లో ఓటు వేసే వయస్సు 16 సంవత్సరాలు

**టీపీఎన్, బ్రిటన్ :** బ్రిటన్‌లో ఓటు వేసే వయస్సు విషయంలో నిబంధనలు మార్చివేసింది. 18 నుంచి 16 ఏళ్లకు తగ్గిస్తున్నట్టు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. పోలింగ్ స్టేషన్లలో గుర్తింపుగా UK జారీ చేసిన బ్యాంక్ కార్డులను ఉపయోగించుకునేలా ఓటరు ID వ్యవస్థను కూడా మారుస్తారు. దీని వలన అర్హత ఉన్న ఏ ఓటరుకు ఓటు హక్కు నిరాకరించబడదు. 2029లో బ్రిటన్ లో సార్వత్రి ఎన్నికలు జరగనున్నాయి. గత ఎన్నికలలో లేబర్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇది ఒక ప్రధాన వాగ్దానం. బ్రిటిష్ ఉప ప్రధాన మంత్రి ఏంజెలా రేనర్ మాట్లాడుతూ, 'చాలా కాలంగా, మన ప్రజాస్వామ్యం .. మన సంస్థలపై ప్రజల విశ్వాసం క్షీణిస్తోందని అన్నారు. ఓటింగ్ వయోపరిమితిని తగ్గించే ప్రణాళికను వివరంగా వివరించే వ్యూహాత్మక పత్రాన్ని ఆమె విడుదల చేశారు.



# పీవోకేలో మసూద్ అజార్.. నిఘా వర్గాల వెల్లడి..!

**టీపీఎన్, పీవోకే :** మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది, జైష్ఎమొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని గిల్గిట్ బాల్టిస్తాన్ ప్రాంతంలో కనిపించినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. మసూద్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో కన్పించినట్లు తెలిపాయి. బహవల్పూర్ బలమైన కోట నుంచి 1000 కిలోమీటర్ల కంటే ఎక్కువదూరంలో ఉన్నట్లు తెలుస్తోంది. పాక్ నేత బిలావల్ భుట్టో ఇటీవల మసూద్ గురించి చేసిన వ్యాఖ్యల్లో.. అతను ఆఫ్ఘనిస్థాన్ లో ఉండి ఉంటాడని అన్నారు. ఒకవేళ అతను పాక్ గడ్డపై దొరికితే భారత్ కు అప్పగిస్తామని కీలక వ్యాఖ్యలు చేశారు.అతను ఇటీవల స్కార్డులో.. ముఖ్యంగా సద్పారా రోడ్ ప్రాంతం చుట్టూ కనిపించినట్లు నిఘా వర్గాలు చెప్తున్నాయి. ఆ ప్రాంతంలో రెండు మసీదులు, అనుబంధ మదర్సాలు, అనేక ప్రభుత్వ, ప్రైవేట్ గెస్ట్ హౌస్ లు ఉన్నాయి. 2016 పఠాన్ కోట్ వైమానిక స్థావరంపై దాడి, 2019లో పుల్వామాదాడిలో 40 మంది సైనికులను బలిగొనడం వెనుక మసూద్ అజార్ హస్తం ఉంది. ఈ దాడులకు ఆయనే ప్రధాన సూత్రధారి.



# డొనాల్డ్ ట్రంప్‌కు అరుదైన వ్యాధి..!

**టీపీఎన్, వైట్‌హౌస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు దీర్ఘకాల సిరల వ్యాధి (వీనస్ ఇన్‌సఫీషియెన్సీ) ఉన్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. ఇది సాధారణ రక్తప్రసరణ సమస్య అని, 70 ఏళ్లు దాటిన వారిలో సర్వసాధారణంగా కనిపించే వ్యాధి అని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు. ట్రంప్ ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నారని, భయపడాల్సిన అవసరం లేదని మీడియాకు వెల్లడించారు.గత కొన్ని రోజులుగా ట్రంప్ కాళ్ల దిగువ భాగంలో, చీలమండ వద్ద తేలికపాటి వాపు గమనించారు. వైద్యులు పరీక్షించగా, ఇది 70 ఏళ్లు దాటిన వారిలో సాధారణంగా కనిపించే సిరల లోపమని తేలింది. ఇది ఆందోళనకరమైన పరిస్థితి కాదని వైద్యులు స్పష్టం చేశారు. ఇది డీప్ వీన్ థ్రోంబోసిస్ (రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం) లేదా ఆర్టీరియల్ వ్యాధి (ధమనులు మూసుకుపోవడం) వంటివి కాదని, గుండె లేదా కిడ్నీ వైఫల్యం వంటి సమస్యలు కూడా లేవని లీవిట్ తెలిపారు.ట్రంప్ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని, ఎలాంటి అసౌకర్యానికి గురవడం లేదని లీవిట్ పేర్కొన్నారు. అధ్యక్షుడి ఆరోగ్యం పట్ల పారదర్శకత కోసం ఈ విషయాన్ని మీడియాతో పంచుకుంటున్నట్లు తెలిపారు. ఇటీవల ట్రంప్ చేతి వెనక భాగంలో కనిపించిన గాయాల గురించి కూడా లీవిట్ స్పందించారు. అవి తరచూ కరచాలనం చేయడం, ఆస్పిరిన్ వాడకం వల్ల వచ్చినవని వివరించారు.ప్రస్తుతానికి చికిత్స వివరాలను వెల్లడించలేదు, కానీ అధ్యక్షుడి వైద్య బృందం ఈ సమస్యపై దృష్టి సారించినట్లు తెలిపారు.



# 25000 దిగువకు నిఫ్టీ

**టీపీఎన్, ముంబై :**

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం రక్తమోడాయి. బెంచ్‌మార్క్ సహా సెక్టోరస్ సూచీలు విలవిల్లాడాయి. భారీ నష్టాల్లో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రావడం, విదేశీ సంస్థాగత మదుపరులు పెట్టుబడులు ఉపసంహరించడం, స్థానిక మదుపరులు లాభాలు స్వీకరిస్తుండటం, అమెరికాతో ట్రేడ్‌డీల్‌పై స్పష్టత రాకపోవడమే ఇందుకు కారణాలు. వీటికి తోడు కంపెనీల క్యూ1 ఫలితాలూ ఆశాజనకంగా లేకపోవడం గమనార్హం. మీడియం టర్మ్‌లో బుల్లిష్‌నెస్ ఉన్నప్పటికీ షార్ట్‌టర్మ్‌లో బేరిష్‌నెస్ కనిపిస్తోంది. నేడు డిఫెన్స్ షేర్లు విపరీతంగా నష్టపోయాయి. మొత్తంగా నిఫ్టీ 143, సెన్సెక్స్ 501 పాయింట్ల మేర నష్టపోయాయి.

క్రితం సెషన్లో 82,259 వద్ద ముగిసిన బీఎస్ఈ సెన్సెక్స్ శుక్రవారం 82,259 వద్ద మొదలైంది. 81,608 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని తాకింది. 82,334 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని అందుకుంది. చివరికి 501 పాయింట్ల నష్టంతో 81,757 వద్ద ముగిసింది. 25,108 వద్ద ఓపెనైన ఎన్ఎస్ఈ నిఫ్టీ 24,918 వద్ద కనిష్ఠ, 25,144 వద్ద గరిష్ఠ స్థాయుల్ని అందుకుంది. మొత్తంగా 143 పాయింట్ల పతనంతో 24,968 వద్ద క్లోజైంది. నిఫ్టీ బ్యాంకు 545 పాయింట్ల నష్టంతో 56,283 వద్ద స్థిరపడింది.

నిఫ్టీ50లో 15 కంపెనీలు లాభపడగా 35 నష్టపోయాయి. విప్రో, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, ఓఎన్జీసీ, నెస్లే ఇండియా టాప్ గెయినర్స్. యాక్సిస్ బ్యాంకు, శ్రీరామ్ ఫైనాన్స్, బీఈఎల్, హెచ్‌డీఎఫ్సీ లైఫ్, భారతీ ఎయిర్‌టెల్ అత్యధికంగా నష్టపోయాయి. నేడు మీడియా, మెటల్ సూచీలు ఎగిశాయి. ఐటీ సూచీ ఫ్లాటుగా ముగిసింది. ప్రైవేటు బ్యాంకు, బ్యాంకు, కన్జూమర్ డ్యురబుల్స్, ఫైనాన్స్, పీఎస్ఈ, పీఎస్‌యూ బ్యాంకు, హెల్త్‌కేర్, ఆటో, ఫార్మా, చమురు రంగాల సూచీలు విలవిల్లాడాయి.

ఎన్ఎస్ఈలో నేడు మార్కెట్ బ్రెడ్త్ సెల్లర్లకే అనుకూలంగా ఉంది. మొత్తం 3038 స్టాక్స్ ట్రేడవ్వగా 1134 లాభపడ్డాయి. 1820 నష్టపోయాయి. 52వారాల గరిష్ఠాన్ని 69 షేర్లు, 52వారాల కనిష్ఠాన్ని 19 షేర్లు తాకాయి. అప్పర్ సర్క్యూటును 66, లోయర్ సర్క్యూటును 33 చేరాయి. డాలరుతో పోలిస్తే రూపాయి స్వల్పంగా బలహీనపడి 86.15 వద్ద స్థిరపడింది. రూ.2100 టార్గెట్ ధరతో టాటా కమ్యూనికేషన్స్‌కు సీఎల్ఎస్ఏ ఔట్ పర్ఫామ్ రేటింగ్ ఇచ్చింది. రూ.6530 టార్గెట్ ధరతో హెచ్‌డీఎఫ్సీ ఏఎంసీకి నువామా బయ్ రేటింగ్ ఇచ్చింది. యాక్సిస్ బ్యాంకు టార్గెట్ ధరను రూ.1180కి తగ్గిస్తూ రేటింగును నువామా హోల్డ్‌కు తగ్గించింది. డిఫెన్స్ మినిస్ట్రీ నుంచి బీఈఎంఎల్ రూ.185 కోట్ల విలువైన ఆర్డర్ పొందింది. ఎల్‌టీఐ మైండ్‌ట్రీ టార్గెట్ ధరను రూ.6000కు పెంచుతూ హెచ్ఎస్‌బీసీ బయ్ రేటింగ్ కొనసాగించింది. రూ.7700 టార్గెట్ ధరతో పాలీక్యాబ్ ఇండియాకు సిటీ బయ్ రేటింగ్ కొనసాగించింది. బాండ్ల రూపంలో రూ.1000 కోట్లు సమీకరించేందుకు సౌతిండియన్ బ్యాంకు ఆమోదం తెలిపింది. రైట్స్ ఇష్యూ ద్వారా రూ.1250 కోట్లు సమీకరించేందుకు ఐనాక్స్ విండ్ ఆమోదం తెలిపింది. రూట్ మొబైల్ క్యూ1 కన్సాలిడేటెడ్ లాభం 27% తగ్గింది. హెచ్‌డీఎఫ్సీ, ఐసీఐసీఐ, యూనియన్, ఆర్బీఎల్, యస్ బ్యాంకులు శనివారం క్యూ1 ఫలితాలు విడుదల చేయనున్నాయి.



**మూర్తి నాయుడు పాదం**
**నిఫ్ట్ మాస్టర్**
**స్టాక్ మార్కెట్ అనలిస్ట్**
**+91 988 555 9709**



# ఎఫ్ఎంసీజీ వ్యాపారం నుంచి నిష్క్రమించిన అదానీ గ్రూప్

**టీపీఎన్, ముంబై :**

ఎఫ్ఎంసీజీ జాయింట్ వెంచర్ ఏడబ్ల్యూఎల్ అగ్రి బిజినెస్ లిమిటెడ్ (గతంలో అదానీ విల్మర్ లిమిటెడ్) నుంచి అదానీ గ్రూప్ పూర్తిగా నిష్క్రమించింది. ఇందులో భాగంగా అదానీ కమోడిటీస్ ఎల్ఎల్‌పీ వద్ద ఉన్న 30.42% వాటాను రూ.10,874 కోట్లకు విక్రయించింది. ఇందులో 20% వాటాను సింగపూర్‌కు చెందిన విల్మర్ ఇంటర్నేషనల్ సబ్సిడియరీ లెన్స్ పీటీఈ లిమిటెడ్‌కు ఒక్కో షేరుకు రూ.275 చొప్పున రూ.7,150 కోట్లకు, మిగిలిన 10.42% వాటా రూ.3,733 కోట్లకు ఎంపిక చేసిన ఇన్వెస్టర్లకు అమ్మేసింది. ఈ ఒప్పందం ద్వారా విల్మర్ ఇంటర్నేషనల్ ఏడబ్ల్యూఎల్‌లో 63.94% వాటాతో మెజారిటీ షేర్‌హోల్డర్‌గా మారింది. 2025, జనవరిలో అదానీ ఆఫర ఫర్ సేల్ రూపంలో 13.5% వాటా విక్రయించి రూ.4,855 కోట్లను సమీకరించిన సంగతి తెలిసిందే. ఇలా మొత్తంగా మొత్తంగా రూ.15,729 కోట్ల నగదు సమీకరణను సాధించింది.

1999లో స్థాపించిన ఈ జాయింట్ వెంచర్ ఫార్చ్యూన్ బ్రాండ్‌తో ఎడిబుల్ ఆయిల్, గోధుమ పిండి, బియ్యం, చక్కెరను ఉత్పత్తి చేస్తోంది. ప్రస్తుతం వచ్చిన నిధులను ఎయిర్‌పోర్ట్స్, గ్రీన్ హైడ్రోజన్, రోడ్లు, కాపర్ వంటి కోర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో పెట్టుబడుల కోసం అదానీ గ్రూప్ ఉపయోగించనుంది. ఈ లావాదేవీ ద్వారా అదానీ ఎఫ్ఎంసీజీ రంగం నుంచి పూర్తిగా నిష్క్రమించి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై దృష్టి సారించనుంది.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు!

**టీపీఎన్, ముంబై :**

వేల సంవత్సరాలుగా తన వన్నె తగ్గని, ఎప్పటికీ ఫేడ్ అవుట్ కాని ఖనిజం బంగారమని చెప్పాలి. రోజురోజుకూ బంగారం డిమాండ్ పెరుగుతూ, ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. జనం బంగారాన్ని నగల రూపంలోనే కాకుండా భవిష్యత్ పెట్టుబడిగా కూడా భావిస్తున్నారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా బంగారంపై పెట్టుబడులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర లక్ష రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

**బంగారం ధరలు**

హైదరాబాద్‌లో నిన్న 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,330, 22 క్యారెట్ల బంగారం ధర రూ.91,050, 18 క్యారెట్ల బంగారం ధర రూ.74,500 వద్ద ట్రేడ్ అయింది. నిన్నటితో పోలిస్తే, నేడు 10 గ్రాముల బంగారం ధరలో గ్రాముకు ఒక రూపాయి చొప్పున, మొత్తం 10 రూపాయలు పెరిగింది. శుక్రవారం ధరలు ఇలా ఉన్నాయి:

- 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం: రూ.99,340
- 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం: రూ.91,060
- 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం: రూ.74,510

**వెండి ధరలు**

బంగారం ధరలతో సంబంధం లేకుండా, వెండి ధరలు రోజురోజుకూ కొంత తగ్గుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్‌లో 100 గ్రాముల వెండి ధర రూ.12,400, కేజీ వెండి ధర రూ.1,24,000 వద్ద ట్రేడ్ అయింది. 100 గ్రాముల వెండిపై రూ.10, కేజీ వెండిపై రూ.100 తగ్గింది. నేటి ధరలు ఇలా ఉన్నాయి:

-100 గ్రాముల వెండి: రూ.12,390
-కేజీ వెండి: రూ.1,23,900



# కెల్వినేటర్‌ను సొంతం చేసుకున్న రిలయన్స్ రిటైల్

**టీపీఎన్, ముంబై :**

హోమ్ అప్లయన్సెస్ బ్రాండ్ కెల్వినేటర్‌ను సొంతం చేసుకున్నట్లు రిలయన్స్ రిటైల్ శుక్రవారం ప్రకటించింది. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న కన్స్యూమర్ డ్యూరబుల్స్ మార్కెట్‌లో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ చర్య ఉపయోగపడనుంది. 1970, 80 దశకాల్లో హోమ్ రిఫ్రిజిరేషన్ పరిశ్రమలో "ది కూలెస్ట్ వన్" ట్యాగ్‌లైన్‌తో కెల్వినేటర్ ప్రసిద్ధి పొందిన సంగతి తెలిసిందే. రిలయన్స్ ఉత్పాదక పోర్ట్‌ఫోలియోకు ఇది బలమైన బ్రాండ్ విలువను జోడిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

"భారతీయ వినియోగదారులకు విశ్వసనీయ ప్రపంచ ఆవిష్కరణలను అందించాలనే మా లక్ష్యంలో ఇది మరో ముఖ్యమైన అడుగు. భారతీయ గృహాలకు అధిక నాణ్యత గల, ప్రపంచ ప్రమాణాలకు అనుగుణమైన అప్లయన్స్‌లను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం" అని రిలయన్స్ రిటైల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ అన్నారు. తమ విస్తృత నెట్‌వర్క్ ఇందుకు దోహద పడుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ ఒప్పందం ద్వారా రిలయన్స్ రిటైల్ ప్రీమియం హోమ్ అప్లయన్సెస్ విభాగంలో లోతుగా చొచ్చుకుపోవాలని, కస్టమర్లకు మరిన్ని ఆప్షన్లు అందించాలని, కన్స్యూమర్ డ్యూరబుల్స్ రంగంలో వృద్ధిని వేగవంతం చేయాలని కంపెనీ యోచిస్తోంది.

**జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్రాఫిట్ రూ.2184 కోట్లు**

జేఎస్‌డబ్ల్యూ స్టీల్ Q1 FY26లో బలమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. ఏకీకృత నికర లాభం 158% YoY పెరిగి రూ. 2,184 కోట్లకు చేరింది. గత ఏడాది రూ. 845 కోట్ల నుంచి 45% QoQ వృద్ధి కనిపించింది. ఆదాయం 11% YoY పెరిగి రూ. 44,588 కోట్లకు చేరగా, Q4 FY25లో రూ. 46,269 కోట్ల నుంచి 4% తగ్గింది. EBITDA రూ. 7,576 కోట్ల వద్ద 17.6% మార్జిన్‌ను సాధించింది. ఆపరేషనల్ కాస్ట్ తగ్గించుకోవడం, సామర్థ్యం జోడింపు ఈ వృద్ధికి దోహదపడ్డాయి. కంపెనీ ఉత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఖర్చులను తగ్గించుకోవడంపై దృష్టి సారించడం వల్ల మార్కెట్‌లో బలమైన స్థానాన్ని సాధించింది.

**హిందుస్థాన్ జింక్**

FY26 Q1లో హిందుస్థాన్ జింక్ నికర లాభం 4.75% తగ్గి రూ. 2,234 కోట్లకు చేరింది. గత సంవత్సరం ఇది రూ. 2,345 కోట్లుగా ఉంది. ఆదాయం 3.8% తగ్గి రూ. 7,591 కోట్లకు పడిపోయింది. ఉత్పత్తి స్థాయుల్లో మిశ్రమ ఫలితాలు కనిపించాయి. మైన్డ్ మెటల్ ఉత్పత్తి 1% పెరిగి 265 కిలో టన్నులకు చేరగా రిఫైన్డ్ మెటల్ 5% తగ్గింది. వెండి ఉత్పత్తి 11% తగ్గి 149 టన్నులకు చేరింది.

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**

నికర లాభం: రూ. 1,111 కోట్లు (76% YoY పెరుగుదల, గత ఏడాది రూ. 633 కోట్లు).
ఆదాయం : రూ. 8,866 కోట్లు (17% YoY పెరుగుదల, గత ఏడాది రూ. 7,568 కోట్లు).
ఆపరేటింగ్ లాభం రూ. 2,358 కోట్లు (గత ఏడాది రూ. 1,676 కోట్లు)
గ్రాస్ NPA 1.97%కి తగ్గింది (గత ఏడాది 2.89%), నెట్ NPA 0.32% (గత ఏడాది 0.51%).

**ఎల్ అండ్ టీ ఫైనాన్స్**

నికర లాభం: రూ. 681 కోట్లు (అంచనా, గత ఏడాది డేటా అందుబాటులో లేదు).
ఆదాయం: రూ. 2,457 కోట్లు (అంచనా).

**బంధన్ బ్యాంక్**

నికర లాభం: రూ. 371.96 కోట్లు (65% YoY తగ్గుదల, గత ఏడాది రూ. 1,063.46 కోట్లు).
ఆదాయం: రూ. 2,805.1 కోట్లు (నెట్ ఇంటరెస్ట్ ఇన్‌కం, 12.6% YoY పెరుగుదల).
ఆపరేటింగ్ ప్రాఫిట్: రూ. 1,941 కోట్లు (24% YoY పెరుగుదల).



# కష్టమైనా.. వైద్యం అందాలనే పట్టుదల

కూలికి వెళితే గానీ పూట గడవని పరిస్థితి. అయినా డాక్టర్ కావాలని కలలుకంది బిహార్‌కి చెందిన తబస్సుమ్ జహాన్. ఇందుకు చిన్నప్పుడు తనకెదురైన పరిస్థితులే కారణమంటోంది. తాను కోరుకున్నట్టుగానే రీసెంట్ గా రిలీజ్ అయిన నీట్ యూజీ ఎగ్జామ్స్ లో 550 మార్కులు తెచ్చుకుని డాక్టర్ సీటు సంపాదించుకుంది. కటికపేదరికం నుంచి వైద్య విద్య అభ్యసించే వరకూ సాగిన తన ప్రయాణం నెట్టింట్లో వైరల్ అవుతోంది. తన కష్టం, ఇష్టం ఆమె మాటాల్లోనే విందాం. రోజు గడవాలంటే ఇంటిల్లిపాదీ కష్టపడాల్సిందే. అందుకే నేను ఓ ఇంట్లో హెల్పర్‌గా పనిచేసేదాన్ని ఓ రోజు సామాన్లు సర్దుతుండగా కిందపడి చేతికి గాయం అయ్యింది. దాంతో మోచేతి లోని నరం కుంచించుకుపోయింది. చికిత్స కోసం అమ్మ పట్నాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లింది. ఆసుపత్రి బిల్లు కట్టడానికీ డబ్బుల్లేవు. అతికష్టం మీద రూమ్ అద్దె, మందుల ఖర్చులు చెల్లించేది అమ్మ. ఏడు నెలలు అయినా నా పరిస్థితిలో మార్పు రాలేదు. దాంతో ఉత్తర్‌ప్రదేశ్ లో ఉన్న ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళితే నయం అవుతుందని తెలిసిన వారు చెప్పారు. కానీ, అంత ఆర్థికస్థోమత లేదు మాకు. అయినా అమ్మ వెనకడుగు వేయలేదు. డబ్బుల కోసం నన్ను ఆసుపత్రిలో ఉంచి బట్టలు కుట్టడానికి వెళ్లేది. ఆమె రేయింబవళ్లు కష్టపడినా ఆ మొత్తం నా మందులకే సరిపోయేవి. తెలిసినవాళ్లని అప్పు అడిగితే, డబ్బులు ఇవ్వకపోగా మా పేదరికాన్నీ, అమ్మనూ చులకన చేసి మాట్లాడేవారు. ఆ సమయంలో నా చెయ్యి నొప్పికన్నా... వాళ్లు అమ్మను అన్న మాటలే నన్ను ఎంతగానో బాధించాయి అంటూ తబస్సుమ్ చెప్పుకొచ్చింది. ఆ తర్వాత వాళ్లున్న ఆసుపత్రి రూమ్ ఫీజు కట్టలేకపోవడంతో వాళ్లని హాస్పిటల్ నుంచి బయటికి పంపేశారు. చేసేదిలేక తల్లీకూతుళ్లిద్దరూ మూడు రోజుల పాటు గోరఖ్ పుర్ రైల్వేస్టేషనులోనే గడిపారు. అప్పుడే తబస్సుమ్ నిర్ణయించుకుందట వైద్యం కోసం తను పడిన కష్టం ఇంకెవరూ పడకూడదని. అనారోగ్య కారణాల వల్ల ఏడాదిన్నర చదువుకి దూరమైనా తబస్సుమ్ తన చదువును కంటిన్యూ చేయాలనుకుంది. డాక్టర్ కావాలన్న ఆమె ఆశయానికి ఫిజిక్స్ వాలా విద్యాపీఠ్ సంస్థ తోడైంది. మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ఆఫ్‌లైన్ ద్వారా ప్రశ్నా పత్రాలు, మాడ్యూల్స్ ఇస్తుంటుందీ సంస్థ. వీటి సహాయంతో నీట్ యూజీ 2025 పరీక్షలో అధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించింది తబస్సుమ్. అంతేకాదు, ఫ్రీ సీటు కూడా సంపాదించుకుంది. దీంతో పీడబ్ల్యూ వ్యవస్థాపకుడు అలఖ్ తన పైచదువుకి ఉపయోగపడేలా రూ.4లక్షల స్కాలర్ షిప్, ల్యాప్‌టాప్ ను అందించారు. అమ్మాయి ఆర్థికంగా ఎవరిమీదా ఆధారపడకూడదు. తన కాళ్లమీద తనే నిలబడాలి. డబ్బు పుస్తకాలను కొనుక్కోవడానికి పనికొస్తుంది. కానీ, జ్ఞానాన్ని కాదు. అది పొందాలంటే మన ప్రయత్నంతోనే సాధ్యం అవుతుంది. ముఖ్యంగా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి అనుకున్నప్పుడు ప్రతి ఒక్కరూ సొంతంగా, కొత్తగా ప్రయత్నించాలి అనే తబస్సుమ్ ఆలోచన ఇప్పుడు ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుంది. ఇంటర్, టెన్త్ లోనే మార్కులు తక్కువ వచ్చాయనో.. ఇంట్లో వాళ్లు ఆర్థికంగా స్థిరంగా లేరనే కారణమో.. చదువులో చిన్నపాటి ఒత్తిడికే ఆత్మహత్యలు చేసుకుంటున్న ఎంతోమందికి యువతకు తబస్సుమ్ ఎన్ని కష్టాలు ఎదురైనా అనుకున్నది సాధించడం కోసం పడిన కష్టం ఆదర్శంగా నిలుస్తుందని అనడంలో ఎలాంటి సందేహం లేదు.


# పుట్టగొడుగుల వల్ల లాభాలు తెలుసా?

మారుతున్న జీవనశైలి వల్ల ప్రజలు అనేక సమస్యల బారిన పడుతున్నారు. రక్తపోటు, థైరాయిడ్, మధుమేహం వంటి సమస్యలు నేటి కాలంలో చాలా కామన్ గా మారిపోయాయి. డయాబెటిక్ రోగులకు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే ఆహారాన్ని తినకూడదని వైద్యులు సూచిస్తున్నారు. దీనివల్ల మధుమేహం సమస్య పెరుగుతుంది. అందుకే చాలా మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు తమ ఆహార పదార్థాల విషయంలో అయోమయంలో ఉంటారు. ఎలాంటి ఆహారం ఎంచుకోవాలో అర్థం కాదు. డయాబెటిక్ రోగులు వారి ఆహారంలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాన్ని చేర్చుకోవాలి. ఇటువంటి ఆహారాలు రక్తంలో చక్కెరను కంట్రోల్ చేయడంలో హెల్ప్ చేస్తాయి. అయితే డయాబెటిక్ పేషెంట్స్ కి పుట్టగొడుగుల వినియోగం సరైనదా కాదా అనేది ఇప్పుడు తెలుసుకుందాం. డయాబెటిస్ ను పూర్తిగా నివారించడానికి, లేదా కంట్రోల్ చేయడానికి పుట్టగొడుగులు బెస్ట్ ఫుడ్స్ లో ఒకటి. పుట్టగొడుగులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మధుమేహాన్ని నివారించవచ్చు. బరువు నియంత్రణ, జీర్ణక్రియ, గుండె సమస్యలతో సహా అనేక ఆరోగ్య పరిస్థితులకు పుట్టగొడుగులు మాత్రమే పరిష్కారం. పుట్టగొడుగులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఆరోగ్యకరమైన శరీరానికి మేలు చేసే ఇలాంటి అనేక అంశాలు ఇందులో ఉన్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డయాబెటిక్ రోగులకు పుట్టగొడుగులు ప్రయోజనకరంగా ఉంటాయి. పుట్టగొడుగులు స్టార్చ్ లేనివి, ఇది రక్తంలో చక్కెర రోగులకు మంచిది. ఇది కాకుండా, ఫైబర్ ఇందులో కరుగుతుంది. ఇది మధుమేహ రోగులకు చాలా మంచిది. పుట్టగొడుగులు వాటి గొప్ప పోషకాహారం కారణంగా చాలా ఆరోగ్యకరమైనవి. పుట్టగొడుగులలో 90% నీరు ఉంటుంది, ఇది బరువు తగ్గడానికి, కేలరీల నియంత్రణకు గొప్పది. ఇంకా, పుట్టగొడుగులు తక్కువ కొవ్వు, అధిక ప్రోటీన్, పోషకాలు అధికంగా ఉండే ఆహారం. పుట్టగొడుగులు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ని కలిగి ఉంటాయి. అంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. మధుమేహం కోసం ఆహారాన్ని ప్లాన్ చేస్తున్నప్పుడు, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఫుడ్స్ ని సూచిస్తారు. ఎందుకంటే కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెరకు చెడ్డవి. పుట్టగొడుగులను తింటే పొట్ట ఎక్కువసేపు నిండుగా ఉంటుంది. మీరు డయాబెటిక్ అయితే, మీకు గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. పుట్టగొడుగులలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు, కొవ్వు తక్కువగా ఉండటం వల్ల గుండెకు మేలు చేస్తుంది. ఇది శరీరంలో కొవ్వు పేరుకుపోవడాన్ని అనుమతించదు, ఇది చివరికి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదనంగా, పుట్టగొడుగులు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉన్నాయని చెబుతారు. పుట్టగొడుగులు రక్తంలో చక్కెరను బాగా గ్రహించేలా చేస్తాయి, ఇది ఇన్సులిన్ నిరోధకతను కలుపుతుంది. మీ రోజువారీ ఆహారంలో పుట్టగొడుగులను చేర్చుకోవడం వల్ల మధుమేహం లేని వారిలో మధుమేహం వచ్చే ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చు. ఒబెసిటీ, షుగర్ కు ఇంటర్ లింక్ కలిగి ఉండటం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులు బరువు పెరిగే అవకాశం ఉంది. అందువల్ల షుగర్ కంట్రోల్ అనేది చాలా ముఖ్యం. పుట్టగొడుగులలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి కానీ ప్రోటీన్ అండ్ ఫైబర్ అధికంగా ఉంటాయి. పుట్టగొడుగులను తినడం వల్ల రోజంతా మీ శక్తి స్థాయిలను పెంచుకోవచ్చు. జీవక్రియ సమస్యలను తగ్గిస్తుంది. పుట్టగొడుగులు జీవక్రియ రుగ్మతలు, అధిక రక్తపోటు ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. ఇది అదనపు కొవ్వును కాల్చడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. పుట్టగొడుగుల వినియోగం మధుమేహంతో సంబంధం ఉన్న అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. క్రమరహిత రక్తంలో చక్కెర స్థాయిలు సమస్యాత్మకంగా ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటానికి సరైన ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. చివరగా మధుమేహాన్ని క్రమం తప్పకుండా కంట్రోల్ లో ఉంచుకోవడం అవసరం.



# కళ్లు మండుతున్నాయా?

కళ్లు మంటగా అనిపించడం, ఎర్రగా మారడం, మసకబారడం, ఉబ్బడం, కన్నీళ్లు రాకపోవడం.. ఇవన్నీ కళ్లు పొడిబారుతున్నాయని తెలిపే లక్షణాలు. ఈ సమస్యను స్టార్టింగ్ లోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని కంటి వైద్య నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే దీర్ఘకాలంలో మరిన్ని కంటి సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. కళ్లు పొడిబారడానికి చాలా రీజన్స్ ఉంటాయి. విటమిన్‌ఏ లోపించడం, హార్మోన్ల ఇంబ్యాలెన్స్, థైరాయిడ్, కంప్యూటర్లు, మొబైల్స్ అండ్ టీవీ ముందు ఎక్కువసేపు గడపడం, వివిధ రకాల ఎలర్జీలు, వృద్ధాప్యం, దుమ్ము, ధూళి ఇలాంటి కారణాల వల్ల కళ్లు పొడిబారతాయి. ఇక కంటి ఆరోగ్యంలో లాక్రిమల్ గ్రంథిది మెయిన్ రోల్. దీని నుంచి ఉత్పత్తయ్యే ద్రవాలే ఎప్పటికప్పుడు కళ్లను శుభ్రపరచి కాపాడుతుంటాయి. అయితే పొడి కళ్ల కారణంగా కంటి ఉపరితలం డీహైడ్రేటెడ్‌గా మారుతుంది. చికాకు, దురద వంటివి ఇబ్బంది పెడతాయి. ఇక చాలామంది కళ్లకు వేసుకునే మేకప్ ను క్లియర్ చేసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తారు. ఇది కూడా కళ్లు పొడిబారడానికి కారణమవుతుంది. కంప్యూటర్లు, మొబైల్స్‌ను ఉపయోగిస్తున్నప్పుడు చాలామంది కనురెప్ప వేయకుండా కళ్లు పెద్దవి చేసి మరీ స్క్రీన్ వైపు చూస్తుంటారు. ఇలా చేయడం వల్ల కళ్లు పొడిబారి, బాగా మంట పెడతాయి. అందుకే వీటికి సాధ్యమైనంత దూరంగా ఉంటూనే.. ఉపయోగిస్తున్నప్పుడూ తరచుగా రెప్పలు వాల్చుతూ ఉండాలి. ల్యాప్‌టాప్స్, కంప్యూటర్లు వంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ను ఉపయోగిస్తున్నప్పుడు మధ్య మధ్యలో కాస్త విశ్రాంతి తీసుకోవాలి. మరీ చల్లని నీరు లేదా వేడి నీటితో కాకుండా గోరువెచ్చని నీటితో కళ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలి. కళ్లలోని లాక్రిమల్ గ్రంథులు సమర్థంగా పనిచేయాలంటే ఎక్కువ మొత్తంలో నీళ్లు తాగాలి. అదేవిధంగా నీటి శాతం ఎక్కువగా ఉండే కీరా, పుచ్చకాయ, స్ట్రాబెర్రీ.. మొదలైన పండ్లను ఆహారంలో చేర్చుకోవాలి. పొడి కళ్ల నుంచి ఉపశమనం పొందాలంటే ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉండే చేపలు ఎక్కువగా తినాలి. వీటితో పాటు వాల్‌నట్స్, బాదం, అరటి పండ్లు, ఎండు ద్రాక్ష, అవకాడోలను తరచూ తీసుకోవాలి. హెయిర్ డ్రయర్స్, ఏసీలు, కూలర్లు, హీటర్ల నుంచి వచ్చే గాలులు నేరుగా కళ్లపై పడకుండా జాగ్రత్త పడాలి. కంప్యూటర్లు, మొబైల్స్ నుంచి వచ్చే నీలి కాంతి నుంచి రక్షణ పొందడానికి బ్లూ లైట్ ఫిల్టర్ గ్లాసెస్ వాడడం మంచిది. కళ్లకు మేకప్ వేసుకునే అలవాటు ఉన్న వారు తప్పనిసరిగా కనురెప్పలు, కనుబొమ్మలు, కళ్ల చుట్టు పక్కల చర్మాన్ని మంచి నీటితో శుభ్రం చేసుకోవాలి. అలాగే పడుకునే ముందు మేకప్‌ను తొలగించుకోవడం తప్పనిసరి. బయటకు వెళ్లే సమయంలో సన్‌గ్లాసెస్ ధరించడం మంచిది. దీనివల్ల దుమ్ము, ధూళి, కాలుష్యం నుంచే కాకుండా సూర్యుని నుంచి వెలువడే అతినీల కిరణాల నుంచి కళ్లను కాపాడుకోవచ్చు.



# సరికొత్త డిజైన్ తో ఫోన్ లాంచ్ చేస్తున్న వివో!

వివో కొత్త ఫోన్ లాంచ్ కోసం టీజింగ్ మొదలు పెట్టింది. అదే వివో టి4 ఆర్ స్మార్ట్ ఫోన్ అండ్ ఈ ఫోన్ ను అతి సన్నని డిజైన్ తో అందిస్తున్నట్లు వివో తెలిపింది. రీసెంట్ గా వివో ఎక్స్ 200 FE, వివో ఎక్స్ ఫోల్డ్ 5 స్మార్ట్ ఫోన్ రెండు ప్రీమియం స్మార్ట్ ఫోన్లు విడుదల చేసిన వివో ఇప్పుడు బడ్జెట్ సిరీస్ అయిన టి సిరీస్ నుంచి కొత్త ఫోన్ లాంచ్ చేస్తోంది. వివో టి4 ఆర్ స్మార్ట్ ఫోన్ ను త్వరలో లాంచ్ చేస్తున్నట్లు కమింగ్ సూన్ ట్యాగ్ తో టీజింగ్ చేస్తోంది. ఈ అప్ కమింగ్ ఫోన్ కోసం ఫ్లిప్ కార్ట్ ను సేల్ పార్టనర్ గా సెలెక్ట్ చేసుకుంది. అంతేకాకుండా ఫ్లిప్ కార్ట్ నుండి స్పెషల్ టీజర్ పేజీతో టీజింగ్ కూడా చేస్తోంది. ఈ వివో ఫోన్ యొక్క రెండు మెయిన్ ఫీచర్స్ ను టీజర్ పేజీ ద్వారా అందించింది. అదేమిటంటే, ఈ ఫోన్ ను ఇండియాలో సన్నని ఫోన్ గా లాంచ్ చేస్తున్నట్లు వివో టీజింగ్ చేస్తోంది. అంటే, ఈ ఫోన్ ఇండియాలో ఇప్పటివరకు విడుదల చేసిన క్వాడ్ కర్వ్డ్ ఫోన్స్ కంటే మరింత సన్నని డిజైన్ తో లాంచ్ చేస్తున్నట్లు వివో టీజింగ్ చెబుతోంది. ఈ అప్ కమింగ్ స్మార్ట్ ఫోన్ డిస్ప్లే గురించి కూడా వివో కన్ఫర్మ్ చేసింది. వివో టి4 ఆర్ స్మార్ట్ ఫోన్ ను క్వాడ్ కర్వ్డ్ స్క్రీన్ తో లాంచ్ చేస్తున్నట్లు వివో తెలిపింది. ఈ ఫోన్ డిజైన్ ను తెలిపే టీజర్ ఇమేజ్ కూడా వివో విడుదల చేసింది. ఇందులో పెద్ద రౌండ్ కెమెరా బంప్ ఉన్నట్లు కూడా కనిపిస్తుంది. వివో టి4 ఆర్ అంచనా ఫీచర్స్ కూడా నెట్టింట్లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ రూమర్స్ ప్రకారం, ఈ వివో ఫోన్ మీడియాటెక్ డైమెన్షన్ 7400 చిప్ సెట్ తో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ ఫోన్ 50 MP సోనీ IMX882 మెయిన్ కెమెరా కలిగిన డ్యూయల్ రియర్ కెమెరా అండ్ 32 MP సెల్ఫీ కెమెరా ఉంటుందని చెబుతున్నారు. అంతేకాదు, ఈ ఫోన్ 6500 mAh బిగ్ బ్యాటరీ తో పాటు 90W ఫాస్ట్ ఛార్జ్ సపోర్ట్ ను కూడా కలిగి ఉంటుందని ఈ రూమర్స్ చెబుతున్నాయి. మరి ఈ ఫోన్ లాంచింగ్ కోసం మొబైల్ లవర్స్ చాలా ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు.




# వైరల్.. మరీ ఇంత మర్చిపోతారా?

కొంతమందికి మతిమరుపు ఉంటుంది. చేతిలో పెన్ను పెట్టుకుని ఇల్లంతా వెతికినట్లు అన్నంతగా మతిమరుపు ఉంటుంది. మతిమరుపుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. అయితే కొన్ని ఇన్సిడెంట్స్ మాత్రం నిజంగానే మతిమరుపుతో చేశారా? లేక కావాలనే నటిస్తున్నారా అర్థం కాకుండా ఉంటాయి. అలాంటి వీడియోనే ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. స్కూటీ నడుపుతున్నప్పుడు అమ్మాయిలు ఏదో ఒక తప్పు చేయడం మనకు కనిపిస్తుంది. ఇక సోషల్ మీడియా ఈ వీడియోలను వైరల్ చేస్తారు. ప్రజలు దానిని చూడటమే కాకుండా ఒకరితో ఒకరు షేర్ చేసుకుంటారు కూడా. ఇక లేటెస్ట్ గా ఇలాంటి వీడియో ఒకటి వెలుగులోకి వచ్చింది. స్కూటీలో పెట్రోల్ పోసుకున్న తర్వాత ఒక అమ్మాయి చేసిన తప్పు ఇప్పుడు అందరినీ నవ్విస్తుంది. వైరల్ అవుతున్న ఈ వీడియో ఒక పెట్రోల్ బంకుకు సంబంధించినది. అక్కడ ఒక అమ్మాయి పెట్రోల్ నింపి ముందుకు వెళుతుంది. అయితే పెట్రోల్ నింపేటప్పుడు పైకి లేపిన స్కూటీ సీటును మళ్లీ సర్దకుండానే అలాగే వెళుతుంది. దీని తర్వాత వీడియో తీస్తున్న వ్యక్తి ఆమెను ఆపి ఆమె తప్పు గురించి చెబుతాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఆ అమ్మాయికి తన తప్పు గురించి కూడా తెలియదు. అయితే, అబ్బాయి ఆమెకు అలా చెప్పినప్పుడు, ఆమె అతనికి ఆ తప్పు చెప్పినందుకు థ్యాంక్స్ చెబుతుంది. వీడియోలో, ఒక అమ్మాయి పెట్రోల్ నింపిన తర్వాత పెట్రోల్ బంకు నుండి వెళ్తున్నట్లు మీరు చూడవచ్చు, కానీ ఇంధనం నింపడానికి తాను ఎత్తిన సీటును తగ్గించడం మర్చిపోయింది. ఒక వ్యక్తి ఈ మొత్తం వీడియోని తన కెమెరాలో రికార్డ్ చేస్తున్నాడు అంతేకాకుండా చివరికి అతను వెళ్లి తన తప్పు ఏమిటో చెబుతాడు. అప్పటి వరకు ఆ మహిళ తాను సీటుపై కూర్చోలేదని ఆ మహిళ గ్రహించదు. ఈ వీడియోను చూసిన తర్వాత వేలాది మంది దీన్ని లైక్ చేస్తూ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు.



# నాలుగో టెస్టులో అతడికి దక్కనుందా?



ఇంగ్లం తో జరుగుతున్న టెస్టు సిరీస్ లో భారత్ కాస్త తడబాటుకు గురవుతుంది. మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్టులో గెలిస్తేనే సిరీస్ సొంతమయ్యేది. ఈ క్రమంలో టీమిండియా కెప్టెన్ శుభ్ మన్ గిల్, హెడ్ కోచ్ గంభీర్ పై తీవ్ర ఒత్తిడి ఉందని అనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. అయితే, నాలుగో టెస్టులో విజయం సాధించేందుకు కుల్ దీప్ యాదవ్ ను రంగంలోకి దించాలని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ సూచించాడు. టీమిండియా స్క్వాడ్ లో భాగమైనప్పటికీ కుల్ దీప్ కు ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఇంకా చోటు దక్కలేదు. ఇప్పటివరకూ అతడు ఇంగ్లండ్‌పై ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఈ నేపథ్యంలో కుల్‌దీప్‌ను రంగంలోకి దించాలని క్లార్క్ సూచించాడు. ఇండియా అద్భుతంగా ఆడింది. ముఖ్యంగా జడేజా ప్రదర్శన అద్భుతం. అయితే నేనొక విషయం పబ్లిక్ గా చెప్పదలుచుకున్నాను. ప్లేయింగ్ ఎలెవెన్‌లో కుల్‌దీప్‌కు చోటివ్వాలి. అతడిని రంగంలోకి దించండి. ఎలాగోలా ఈ పని చేయండి. నిజానికి వాషింగ్టన్ సుందర్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అవసరమైనప్పుడు రన్స్ కూడా స్కోర్ చేశాడు. ఇక జడేజా పర్‌ఫార్మెన్స్ అద్భుతం. ఎన్నో సందర్భాల్లో జట్టుకు అండగా నిలిచాడు. జట్టు విజయాల్లో కీలక రోల్ పోషించాడు. అయితే, మూడో టెస్టులో అతడికి మరో ఎండ్‌లో సపోర్ట్ గా ఎవరైనా ఉంటే బాగుండేది. అతడికీ ఇదే అనిపించి ఉంటుంది అని అన్నాడు. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో భారత్ 22 పరుగుల తేడాతో ఓటమి చవి చూసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో క్లార్క్ సూచనను గిల్, గంభీర్ స్వీకరిస్తారో లేదో తెలియాల్సి ఉంది. ఇక మాంచెస్టర్‌లో జరగనున్న నాలుగో టెస్టులో బుమ్రా అందుబాటులోకి వస్తాడా రాడా అన్న టాపిక్ పై కూడా సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ సిరీస్‌లో భారత్ గెలవాలంటే నాలుగో టెస్టులో భారత్‌కు విజయం తప్పనిసరి. అయితే, బుమ్రాను బరిలోకి దించేందుకు టీమిండియా కూడా పాజిటివ్ గా ఉన్నట్టు తెలుస్తోంది. చివరి రెండు టెస్టుల్లో ఏదోక దాంట్లో అతడిని రంగంలోకి దించుతాము. కీలకమైన నాలుగో టెస్టులోనే బుమ్రాను దింపే అవకాశం ఉంది. అయితే, ఈ విషయంపై మాంచెస్టర్‌లోనే నిర్ణయం తీసుకుంటాము అని అసిస్టెంట్ కోచ్ రియనె టెన్ డోస్కాటే తెలిపాడు.

# ప్రజ్ఞానందకు ఊహించని ఓటమి

ఫ్రీ స్టైల్ గ్రాండ్ స్లామ్.. ఈ సీజన్‌లో సూపర్ ఫామ్‌లో ఉన్న భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఎరిగేసి విశ్వ వేదికపై మరోసారి తన సత్తా చూపించాడు. ప్రతిష్ఠాత్మక ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్ లో అదరగొడుతున్న అతడు దర్జాగా సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. లాస్ వేగాస్ లో గ్రాండ్‌గా జరిగిన క్వార్టర్స్‌లో ఉజ్బెకిస్థాన్ స్టార్ నొద్రిబెక్ అబ్దుసత్తోవ్‌ను తెలంగాణ కుర్రాడు చిత్తు చేశాడు. అయితే వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్ సన్ ను ఓడించి రెట్టించిన ఉత్సాహంతో క్వార్టర్స్ చేరిన ప్రజ్ఞానంద మాత్రం అనూహ్యంగా టైటిల్ రేసులో వెనకబడ్డాడు. తన సూపర్ ఆటతో అందర్నీ సర్‌ప్రైజ్ చేస్తున్న అర్జున్.. ఫ్రీస్టయిల్ గ్రాండ్‌స్లామ్ టూర్‌లోనూ మెరిశాడు. నొద్రిబెక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తూ 1.50.5తో విన్నర్ గా నిలిచాడు. తన అద్భుతమైన ప్లానింగ్ తో ప్రత్యర్థిని మట్టికరిపించి సెమీస్ లో అడుగుపెట్టి టైటిల్ వేటకు అడుగు దూరంలో నిలిచాడు. గత మ్యాచ్‌లో వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్ కు ముచ్చెమటలు పట్టించిన ప్రజ్ఞానంద సెమీస్ బెర్తు సాధించలేకపోయాడు. క్వార్టర్స్‌లో అతడు కరౌనా చేతిలో 34తో పరాజయం చెందాడు. దాంతో, టైటిల్ రేసు నుంచి వైదొలిగాడు. అమెరికా గ్రాండ్‌మాస్టర్లు లెవొన్ అరొనియన్, హన్స్ మొకే నీమన్‌లు సెమీస్‌లో బరిలో నిలిచారు. కాగా ప్రస్తుతం అర్జున్ పేరు చెస్ వరల్డ్ లో మార్మోగుతుంది.





# మరో వివాదంలో షమీ మాజీ భార్య

భారత పేసర్ మహ్మద్ షమీ మాజీ భార్య హసిన్ జహన్ మరో వివాదంలో చిక్కుకుంది. షమీ నుంచి విడాకులు, భరణం కోరుతూ కోర్టును ఆశ్రయించిన ఆమె ఎదురింట్లో ఉండే మహిళపై దాడి చేసింది. దాంతో ఆ మహిళ జహన్ పై డలియా ఖాటూన్ పోలీసులకు కంప్లైంట్ చేసింది. తనపై దాడి చేయడమే కాకుండా కుట్ర పన్నడం, హత్యా ప్రయత్నం చేసిందని ఆమె తన కంప్లైంట్ లో తెలిపింది. ప్రస్తుతం జహన్ ఆ మహిళపై చేయి చేసుకుంటున్న వీడియో నెట్టింట వైరలవుతోంది. జహన్ కు, పొరుగుంటి మహిళకు మధ్య భూ వివాదమే ఈ గొడవలకు కారణమని తెలుస్తోంది. బెంగాల్ లోని సురీ పట్టణంలో ఉన్న ఒక స్థలం విషయంలో ఇరువురి మధ్య వివాదం నడుస్తోంది. దాంతో, తనకు చెందిన భూమిని లాక్కునేందుకు ప్రయత్నిస్తోందని ఆ మహిళపై జహన్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టింది. తర్వాత ఆ భూమిని తన కూతురు పేరుతో రిజిస్టర్ చేసి ఇంటి నిర్మాణం చేపట్టింది. అయితే.. స్థలం వివాదం కొలిక్కి రాకపోవడంతో అక్కడ ఎలాంటి నిర్మాణం చేపట్టవద్దని ఆమెను హెచ్చరించే ప్రయత్నం చేసింది ఆ మహిళ. ఆమె తీరుతో కోపం తెచ్చుకున్న జహన్ చేయి చేసుకుంది. మోడల్ అయిన హసిన్ జహన్‌ను షమీ 2014లో పెండ్లి చేసుకున్నాడు. మరుసటి ఏడాది ఈ జంటకు అమైరా జన్మించింది. అయితే.. 2018లో షమీపై గృహ హింస కేసు పెట్టిన జహన్.. ఆ తర్వాత విడాకులకు దరఖాస్తు చేసింది. అప్పటి నుంచి ఇద్దరూ విడిగా ఉంటున్నారు. ఆరేళ్లకు పైగా సాగుతున్న కేసులో స్పీడ్‌స్టర్‌ను భరణం చెల్లించాల్సిందిగా హైకోర్టు ఈమధ్యే ఆదేశించింది. జహన్, కూతురు ఐరా ఖర్చుల కోసం ప్రతి నెల రూ.4 లక్షలు ఇవ్వాలని కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది. ఇరువురి వాదనలు విన్న జస్టిస్ అజయ్ కుమార్ ముఖర్జీ భరణం కింద భార్యకు రూ.1.5లక్షలు, కూతురుకు రూ.2.5లక్షలు ఇవ్వాల్సిందేనని షమీకి స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

# మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ గా జడేజా!

లార్డ్స్‌లో గెలవాల్సిన మ్యాచ్‌ను భారత జట్టు చేజార్చుకుంది. మెయిన్ బ్యాటర్లు ఫెయిల్ అయిన స్టేజ్ లో సీనియర్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా తన అసమాన పోరాటంతో టీమ్‌ను గెలిపించేందుకు సర్వశక్తులు ప్రయత్నించాడు. టెయిలెండర్లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పిన అతడు ఇంగ్లండ్ వెన్నులో వణుకుపుట్టించాడు. చరిత్రలో నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడిన జడ్డూ శ్రమకు తగిన గుర్తింపు దక్కింది. ఈ వెటరన్ ప్లేయర్‌ను ఆకాశానికెత్తేసిన ప్రధాన కోచ్ గౌతం గంభీర్ మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ ట్యాగ్ ఇస్తున్నామని చెప్పాడు. లార్డ్స్ టెస్టులో ఐదోరోజు భారత టెయిలెండర్లు గొప్ప ప్రదర్శన చేశారు. ముఖ్యంగా జడేజా అద్భుత పోరాటం కనబరిచాడు. అందుకే అతడు టీమిండియాకు మోస్ట్ వాల్యూబుల్ ప్లేయర్ అని అన్నాడు. సహాయక కోచ్ రియాన్ టెన్ డస్కేట్ సైతం ఇదే అభిప్రాయం వెలిబుచ్చాడు. లార్డ్స్ మైదానంలో జడేజా బ్యాటింగ్ వేరే లెవల్‌లో సాగింది. గత రెండు మ్యాచుల్లో అతడు నిలకడగా రాణించాడు. జడ్డూ డ్రెస్సింగ్ రూమ్‌కు ప్రశాంతత తీసుకొచ్చాడు. నేను కొన్ని ఏళ్లుగా అతడిని గమనిస్తున్నా. జడేజా ఆటలో ఎంతో పరిణతి సాధించాడు. నిఖార్సైన బ్యాటర్‌గా అవతరించాడు అని డస్కేట్ చెప్పుకొచ్చాడు. అండర్సన్, టెండూల్కర్ ట్రోఫీలో ఫస్ట్ టెస్టులో కంగుతిన్న భారత జట్టు బర్మింగ్‌హామ్‌లో పంజా విసిరింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండు ఇన్నింగ్స్‌ల్లో సెంచరీలతో కదం తొక్కగా.. పేసర్ ఆకాశ్ దీప్ 9 వికెట్లతో ఇంగ్లండ్ కు షాక్ ఇచ్చాడు. ఎడ్జ్ బాస్టన్ లో చరిత్రాత్మక విజయంతో సిరీస్ సమం చేసిన టీమిండియా.. లార్డ్స్‌లోనూ ప్రత్యర్థికి దడ పుట్టించింది. ఇక ఐదో రోజు మిడిలార్డర్ కూడా అదే తడబాటు కొనసాగించగా రవీంద్ర జడేజా 61 రన్స్ నాటౌట్ తో ఒంటరి సైనికుడిలా పోరాడాడు. ఏడో స్థానంలో క్రీజులోకి వచ్చిన అతడికి నితీశ్, బుమ్రా, సిరాజ్‌లు సహకరించగా విజయానికి చేరువైంది. 22 పరుగులు అవసరమైన వేళ బషీర్ బౌలింగ్‌లో చివరి బంతిని సిరాజ్ సమర్థంగా అడ్డుకున్నాడు. కానీ, బంతి బౌన్స్ అవుతూ లెగ్ సైడ్ వికెట్లను తాకింది. దీంతో ఒక్కసారిగా టీమిండియా కల చెదిరిపోయింది.






# డ్యూక్ బంతులపై స్పెషల్ ఫోకస్

టెండుల్కర్.. అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, టీమిండియా మధ్య ఇప్పటి వరకు మూడు టెస్టులు జరిగాయి. ఈ మ్యాచ్‌ల్లో డ్యూక్ బంతుల క్వాలీటీపై రెండు టీమ్స్ ప్లేయర్లు, మాజీలు సందేహాలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో మూడు మ్యాచుల్లోనూ ఉపయోగించిన డ్యూక్ బంతులను క్వాలిటీ చెక్ చేస్తామని తయారీదారులు తెలిపారు. ఎడ్జ్‌బాస్టన్ టెస్టు మ్యాచ్ సందర్భంగా టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ డ్యూక్ బంతుల క్వాలిటీ విషయంలో తన అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఈ బంతులు చాలా త్వరగా గట్టిదనాన్ని కోల్పోతున్నాయని కామెంట్ చేశారు. ఇది బ్యాటర్లకు అనుకూలంగా మారుతోందని విమర్శించాడు. బంతి త్వరగా ఆకారం మారిపోతే బౌలర్లకు చాలా కష్టం అవుతుంది. పిచ్ కంటే కూడా వేగంగా బంతి షేప్ ఔట్ అయితే బౌలర్లకు వికెట్లు తీయడం ఇబ్బందికరం. బంతి మెత్తబడితే పేసర్లకు ఎలాంటి సహకారం లభించదు. ఎందుకు ఇలా మారుతున్నాయో అర్థం కావడం లేదు అని శుభ్‌మన్ గిల్ అన్నాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా డ్యూక్ బంతుల మీద దాదాపు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. మేం ఎప్పుడైనా విదేశాలకు వెళ్లినప్పుడు అక్కడ బంతుల విషయంలో సమస్య వచ్చేది. సాఫ్ట్‌గా తయారై ఆకారం మారిపోవడం చూసేవాళ్లం. ఇప్పుడు డ్యూక్స్ విషయంలో ఇలా అవడం సరిగ్గా అనిపించడం లేదు. దీనిపై ఏదో ఒక పరిష్కారం కనుక్కోవాల్సిందే అని బెన్ స్టోక్స్ అన్నాడు. డ్యూక్ బంతుల్లో క్వాలిటీ చెక్ విషయంలో తగ్గుతున్నాయని ఇంగ్లాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్టువార్ట్ బ్రాడ్ కూడా అభిప్రాయం వ్యక్తం చేశాడు. తక్షణం దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని కోరాడు. మొదట డ్యూక్ బంతుల తయారీ సంస్థ క్రికెటర్ల వాదనలతో విభేదించి.. కాస్త భిన్నంగా స్పందించింది. ఎప్పుడైనా సరే బంతి చెడిపోవాలి. ఇదేమీ రాయి కాదు. ఇలాంటి సమయంలో మ్యాచ్ అధికారులు కొత్త నిబంధనలు తీసుకొస్తే బాగుంటుందేమో ఆలోచన చేయాలి. రెండో కొత్త బంతిని 60 నుంచి 70 ఓవర్ల మధ్యే ఇచ్చేలా రూల్స్ మార్చుకోవచ్చు అని బ్రిటిష్ క్రికెట్ బాల్స్ లిమిటెడ్ యజమాని దిలీప్ జగ్‌జోడియా అన్నాడు. మేం ఆ మూడు మ్యాచుల్లో ఉపయోగించిన బంతులను పరిశీలిస్తాం. దానిపై మా తయారీ నిపుణులతో రివ్యూ చేస్తాం. బంతుల తయారీకి వాడే ముడిసరుకులపై కూడా రివ్యూ నిర్వహిస్తాం. ఆపై ఏమైనా మార్పులు చేయాల్సిన అవసరం ఉందని భావిస్తే.. మేం ఆ దిశగా చర్యలు తీసుకుంటాం అని జగ్‌జోడియా అన్నారు. టెస్టు క్రికెట్‌లో బంతిని ఎంచుకునే అవకాశం ఆతిథ్య దేశానికి ఉంటుంది. మరి ఈ బాల్స్ క్వాలిటీ చెక్ పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# కూలీపై వెయ్యి కోట్ల అంచనాలు




కోలీవుడ్ సినిమాలు ఎన్నో ఏళ్లుగా సౌత్ లో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నప్పటికీ హిందీ ఇండస్ట్రీలో సాలిడ్ కలెక్షన్లు రాబట్టడంలో ఫెయిల్ అవుతున్నాయి. దీనికి అనేక సమస్యలు ఉన్నాయని బాలీవడ్ ట్రేడ్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. సరైన డబ్బింగ్ ఉండకపోవడం, అట్రాక్టివ్ ప్రమోషన్స్ చేయకపోవడం, 8 వారాల ఓటీటీ అగ్రిమెంట్ కు అంగీకరించకపోవడం లాంటివి మెయిన్ రీజన్స్. దీంతో నేషనల్ లెవెల్ లో మల్టీప్లెక్స్ చైన్ లలో సినిమాలు ఆడడం లేదు. అయితే సూపర్ స్టార్ రజినీకాంత్ ఇప్పుడు కూలీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సన్ పిక్చర్స్ ఈ సినిమాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఆగస్టు 14న ఈ సినిమా రిలీజ్ కానుంది. దీనిపై అంచనాలు భారీగా ఉన్నాయి. కూలీ వరల్డ్ వైడ్ గా రూ.1000 కోట్లు వసూల్ చేస్తుందని అంచనాలు ఉన్నాయి. కానీ, అది నెరవేరాలంటే మాత్రం హిందీలో మంచి వసూళ్లు సాధించడం చాలా అవసరం. అందుకే పాత పద్ధతులకు గుడ్ బై చెప్పి, సన్ పిక్చర్స్ తమ కొత్త సినిమా కూలీ హిందీ రిలీజ్ విషయంలో పక్కాగా ముందుకెళ్తున్నారు. ఈ సినిమాను ప్రముఖ సంస్థ జయంతిలాల్ గడా పెన్ మరుధర్ బ్యానర్స్ డిస్ట్రిబ్యూట్ చేస్తోంది. గతంలో ఆర్ఆర్ఆర్, పొన్నియన్ సెల్వన్ 1, విక్రమ్, సీతా రామం వంటి సౌత్ సూపర్ హిట్ సినిమాలు హిందీలో రిలీజ్ చేసింది. 2.0 తర్వాత రజినీకాంత్ కు కూలీ హిందీలో భారీ స్థాయిలో రిలీజ్ కానుంది. అయితే అదే రోజు, వార్ 2 రిలీజ్ కూడా ఉండడంతో హిందీలో టఫ్ కాంపిటీషన్ ఉండడం పక్కా. ఇది అతిపెద్ద బాక్సాఫీస్ ఫైట్ కానుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే కూలీ కంటెంట్ బలంగా ఉంటే కూలీ హిందీలోనూ రాణించే అవకాశం ఉంది. అమీర్ ఖాన్ ఉండడం నార్త్ లో కలిసొచ్చే టాపిక్. గతంలో భారీ వసూళ్లు సాధించిన సౌత్ ఇండియా భారీ సినిమాలు బాహుబలి 2, కేజీఎఫ్: చాప్టర్ 2, పుష్ప 2, ఆర్ఆర్ఆర్, కల్కి 2898 AD బాలీవుడ్ ఇండస్ట్రీలో సక్సెస్ వల్లే రూ.1000 కోట్ల మార్క్ దాటాయి. ముఖ్యంగా కేజీఎఫ్ 2, పుష్ప ఓవరాల్ వసూళ్లలో 50% కంటే ఎక్కువ నార్త్ నుంచి వచ్చిందే. జైలర్ తో మంచి విజయం సాధించడం, లోకేష్ కనగరాజ్ చివరి సినిమా లియో మల్టీప్లెక్స్ సపోర్ట్ లేకున్నా రూ. 25 కోట్లు సాధించడం కూలీకి కలిసొచ్చే అంశాలు. మౌత్ టాక్ బాగుంటే హిందీలో కూలీ ఈజీగా రూ.100 కోట్లు వసూల్ చేయవచ్చని కూడా తెలుస్తుంది. కాబట్టి మొదటిసారి ఒక తమిళ సినిమా 1000 కోట్ల వరకు వెళ్లే అవకాశం ఉంది. మరి హిందీ రెస్పాన్స్ ఎలా ఉంటుందో చూడాలంటే ఆగస్ట్ 14 వరకు వెయిట్ చేయాల్సిందే. ఇక రజనీకాంత్ యాక్టింగ్ మీద, లోకేష్ కనగరాజ్ డైరెక్షన్ మీద ఇప్పటికే భారీ అంచనాలు క్రియేట్ అయిన సంగతి తెలిసిందే.



## వీరమల్లు టికెట్ ధరలు..
# తెలుగు రాష్ట్రాల్లో ఎంతంటే?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ మూవీ హరిహర వీరమల్లుకు సంబంధించి ఇప్పుడు టాలీవుడ్ లో హాట్ టాపిక్‌గా మారింది టికెట్ ధరల టాపిక్. ఎప్పట్నుండో వాయిదాలు పడుతూ వచ్చిన ఈ సినిమా చివరకు జూలై 24న రిలీజ్ కు రెడీ అవుతుంది. మెగా అభిమానులే కాదు.. సాధారణ ప్రేక్షకుల్లో కూడా ఈ సినిమా గురించి మంచి ఆసక్తి నెలకొంది. భారీ స్కేల్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాని గ్రాండ్ గా రిలీజ్ చేయడానికి మేకర్స్ రెడీ అవుతున్నారు. సినిమాకు మంచి ఓపెనింగ్స్ రావాలంటే టికెట్ ధరలు మెయిన్ అవుతాయనడంలో ఎలాంటి డౌట్ లేదు. గతంలో పెద్ద సినిమాలకు ప్రభుత్వం టికెట్ ధరలు పెంచడానికి అనుమతించింది. ఇప్పుడు అదే రూట్ లో హరిహర వీరమల్లు నిర్మాతలు కూడా స్పెషల్ రేట్ల కోసం ప్రభుత్వ అప్రూవల్ కోసం వెయిట్ చేస్తున్నారు. ముందస్తు సమాచారం ప్రకారం ఏపీలో ఈ సినిమా టికెట్ ధరలు భారీగా ఉండనున్నాయి. ఏపీ సింగిల్ స్క్రీన్స్ లో టికెట్ ధర రూ. 236గా ఉండే అవకాశం ఉంది. మల్టీప్లెక్సుల్లో అయితే ఇది రూ.295 వరకు వెళ్లనుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ పెర్మిషన్ ఇచ్చిన తర్వాతే ఫిక్స్ అవుతుంది. ఇక తెలంగాణలో అయితే టికెట్ల ధరలు మరింత ఎక్కువగా ఉండనున్నాయనే టాక్ నడుస్తుంది. అక్కడ సింగిల్ స్క్రీన్ టికెట్ ధర రూ.265.50గా, మల్టీప్లెక్స్ ధర రూ.413గా ఉండే అవకాశం ఉంది. ఈ మొత్తాలు ఖచ్చితంగా రావాలంటే సంబంధిత ప్రభుత్వల జీవో రావాలి. ఇప్పటి వరకు మేకర్స్ నేరుగా ఈ విషయంపై అఫిషియల్ అనౌన్స్ మెంట్ చేయలేదు. కానీ ట్రేడ్ వర్గాల నుంచి వస్తున్న టాక్ ప్రకారం ప్రకారం వీటిని ఫైనల్ గా భావిస్తున్నారు. సాధారణంగా పవన్ కళ్యాణ్ సినిమాలకు ఫ్యాన్స్ క్రేజ్ ఎక్కువగా ఉండటం వల్ల ప్రీమియం రేట్లకు కూడా డిమాండ్ ఉండటం పక్కా. పీరియాడిక్ యాక్షన్ ఎలిమెంట్స్, పవన్ కళ్యాణ్ లుక్, భారీ విజువల్స్, సంగీతం అన్నింటికీ మంచి హైప్ ఉన్న నేపథ్యంలో టికెట్ రేట్ల పెంపు సహజమేనన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇక టికెట్ ధరల పెంపుతో సినిమా ఓపెనింగ్స్ ఎలా ఉంటాయన్న దానిపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. పవన్ అభిమానులు ఖచ్చితంగా ఎలాంటి రేట్లైనా ఫస్ట్ డేకు భారీగా థియేటర్లకు వెళ్లే అవకాశం ఉంది. ఇక ఫ్యామిలీ ఆడియన్స్ ఎలా రెస్పాండ్ అవుతారు అనేది చూడాలి. ఏదేమైనా ఈ టికెట్ ధరలు సినిమాకు మరింత హైప్ తెచ్చేలా మారాయి. మరి వీటిపై అఫిషియల్ జీవో వచ్చాక ఎలా రెస్పాన్డ్ అవుతారో చూడాలి.




# అప్పుడు ఆదిపురుష్.. ఇప్పుడు రామాయణ?

బాలీవుడ్ సినిమా తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక సినిమా రామాయణ. రణబీర్ కపూర్ అలాగే సాయి పల్లవి మెయిన్ లీడ్స్ లో యష్, కాజల్ అగర్వాల్, సన్నీ డియోల్ లాంటి ఇండస్ట్రీ బిగ్ స్టార్ మరో మెయిన్ క్యారెక్టర్ లో దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న ఈ సినిమా భారీ హంగులతో తెరకెక్కిస్తున్నారు. అయితే దీనికి ముందు బాలీవుడ్ నుంచి వచ్చిన ఆదిపురుష్ సినిమాకి అప్పట్లో మేకర్స్ ఇచ్చిన ఓ స్టేట్మెంట్ ఇప్పుడు రామాయణ విషయంలో వైరల్ గా వినిపిస్తుంది. రామాయణ సినిమాలో వానర సైన్యం కోసం ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్ లో కనిపించే తరహా టెక్నాలజీతో చేస్తున్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే సరిగ్గా ఆదిపురుష్ కి కూడా ఇదే మాట అప్పట్లో వినిపించింది. తాము కూడా మోషన్ క్యాప్చర్ టెక్నాలజీతోనే అవతార్ తరహాలో చేస్తున్నాం అన్నట్టుగా పలు వార్తలు వినిపించాయి. ఒకింత ఇలాంటి గ్రాఫిక్స్ వల్లే ఎక్కువ బడ్జెట్ కూడా అని వినిపించింది. మరి ఇప్పుడు రామాయణకి కూడా అదే తరహా రూమర్ వినిపిస్తుంది. మరి ఇందులో ఏ రేంజ్ ఆఫ్ అవుట్ పుట్ ఉంటుందో చూడాలి. ఆదిపురుష్ లో మాత్రం ఆ వానర సేన ఎపిసోడ్స్ నుంచే విజువల్స్ తేలిపోయాయి. మరి రామాయణకి 4000 కోట్ల బడ్జెట్ అంటున్నారు కాబట్టి మరింత నాచురల్ విజువల్స్ నే ఎక్స్ పెక్ట్ చేయొచ్చు.

# వార్ 2 ట్రైలర్ రన్ టైం ఎంతంటే?

ప్రస్తుతం పాన్ ఇండియా ఆడియెన్స్ ఎంతో ఇంట్రెస్టింగ్ గా వెయిట్ చేస్తున్న సెన్సేషనల్ మల్టీ స్టారర్ మూవీ ఏదన్నా ఉంది అంటే అది మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కాంబోలో దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన సాలిడ్ యాక్షన్ సినిమా వార్ 2 మాత్రమే అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అంతగా ఈ సినిమాపై ఆడియన్స్ ఫోకస్ చేస్తున్నారు. అందుకే సోషల్ మీడియాలో ఈ సినిమా నుండి వచ్చే చిన్న అప్డేట్ అయినా సరే ఫ్యాన్స్ తెగ వైరల్ చేస్తున్నారు. అయితే లేటెస్ట్ గా ఈ ట్రైలర్ పై సాలిడ్ అప్డేట్ ఇపుడు బయటకి వచ్చింది. దీనితో వార్ 2 ట్రైలర్ రన్ టైం సహా ట్రైలర్ ఎప్పుడు విడుదల అనే తేదీలు తెలుస్తున్నాయి. లేటెస్ట్ గా వార్ 2 ట్రైలర్ సెన్సార్ ముంబైలో పూర్తి చేసుకున్నట్టు తెలుస్తుంది. మేకర్స్ 2 నిమిషాల 39 సెకండ్ల డ్యూరేషన్ ఉన్న వార్ 2 ట్రైలర్ కట్ ని లాక్ చేశారట. ట్రైలర్ రిలీజ్ పై టాక్ మొదలు కావడంతోనే బాలీవుడ్ వర్గాలు రానున్న వారంలో రిలీజ్ చేస్తారని కన్ఫర్మ్ చేశారు. అయితే లేటెస్ట్ స్ట్రాంగ్ బజ్ ప్రకారం ఈ అవైటెడ్ వార్ 2 ట్రైలర్ ని మేకర్స్ జూలై 23న తెలుగు, హిందీ, తమిళ భాషల్లో విడుదల చేస్తారని తెలుస్తుంది. యష్ రాజ్ ఫిల్మ్స్ తాలూకా స్పై యూనివర్స్ నుంచి వస్తున్న ఈ పర్టిక్యులర్ సినిమాపై మాత్రం అంచనాలు పతాక స్థాయిలో ఉన్నాయి. పైగా ఎన్టీఆర్, హృతిక్ లు కలయిక కాబట్టి ట్రైలర్ పై మరిన్ని అంచనాలు పెరుగుతూ వస్తున్నాయి. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ యాక్షన్ అండ్ పర్ఫార్మెన్స్ ను ఎప్పుడెప్పుడు చూస్తామా అని ఆడియన్స్ తెగ వెయిట్ చేస్తున్నారు.



# AA22×A6: వర్క్ స్టార్ట్ చేసిన అట్లీ!




పాన్ ఇండియా లెవెల్ లో ఎక్కడికక్కడ హైప్ క్రియేట్ చేస్తున్న ఓ ప్రాజెక్ట్ అంటే అది అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్లో తెరకెక్కనున్న AA22XA6 మూవీ. జవాన్ తో సూపర్ సక్సెస్ తర్వాత అట్లీ ఫోకస్ కంప్లీట్ గా ఈ సినిమాపైనే ఉంది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ జోరుగా జరుగుతోంది. బన్నీ అట్లీ కాంబో నుంచి వస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ పై ఆడియన్స్ లో భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈ సినిమా స్టైల్, కంటెంట్, మేకింగ్ ఎలా ఉంటుందోనని అభిమానులు ఇంట్రెస్ట్ గా వెయిట్ చేస్తున్నారు. ఈ సినిమా గురించి వస్తున్న అప్డేట్స్ లో లేటెస్ట్ హైలైట్ సాయి అభ్యంకర్ హైలెట్ అవుతున్నాడు. ప్రస్తుతం ఇండస్ట్రీ లో యంగ్ మ్యూజిక్ డైరెక్టర్స్ లో అతడే టాప్ టాక్. వయసు కేవలం 20 ఏళ్లు మాత్రమే అయినా ఇప్పటి వరకూ ఏ సినిమా కూడా రిలీజ్ కాకముందే ఎనిమిది ప్రాజెక్ట్స్ తన ఖాతాలో వేసుకున్నాడు. అలాంటి కుర్రవాడిని అట్లీ తన డ్రీమ్ ప్రాజెక్ట్ AA22కి సెలెక్ట్ చేయడం సినిమాకి ఓ స్పెషల్ టచ్ కలిపినట్లైంది. ఇది టాలెంట్ ను ఎలా గుర్తించాలో అట్లీకి తెలిసినట్టు మరోసారి ప్రూవ్ అయ్యింది. లేటెస్ట్ గా అట్లీ, సాయి అభ్యంకర్ మధ్య ఓ మ్యూజిక్ సెషన్ వీడియో కాల్ లో జరిగిందని తెలుస్తోంది. ఆన్ లైన్ జ్యామ్స్ అంటూ సాయి అభ్యంకర్ తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన స్క్రీన్‌షాట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అట్లీ కూడా ఈ పోస్టును రీషేర్ చేస్తూ ప్రీ ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయని సిగ్నల్స్ ఇస్తున్నాడు. దీనివల్ల ఇప్పుడే మ్యూజిక్ పనుల స్టేజ్ లోకి వెళ్తున్న AA22 ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగిపోయాయి. ఈ వీడియో కాల్‌ను చూసి అట్లీ సాయి అభ్యంకర్ కాంబో నుంచి డిఫరెంట్ ట్యూన్స్ వస్తాయనే ఫీలింగ్ జనాల్లో క్రియేట్ అయ్యింది. సాయి అభ్యంకర్ ఇప్పటికే సూర్య, కార్తీ, శివకార్తికేయన్, శింబు, లారెన్స్, షేన్ నిగమ్‌లతో ప్రాజెక్ట్స్ చేస్తున్న విషయం తెలిసిందే. కానీ అల్లు అర్జున్ తో AA22 ప్రాజెక్ట్ అతడి కెరీర్‌లోనే బిగ్గెస్ట్ మూవీగా మారే అవకాశం ఉంది. ఈ సినిమాలో మ్యూజిక్ భారీగా ఉండబోతుందని ట్రేడ్ వర్గాల అంచనా. మాస్, క్లాస్ రెండు టోన్లను మిక్స్ చేస్తూ సాయి అందించే సంగీతం సినిమా విజువల్స్ కు సపోర్ట్ గా నిలవనుందని తెలుస్తోంది. పాన్ ఇండియా ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఈ ఆల్బమ్ ఉంటుందని టీమ్ భావిస్తోంది. ఇక సినిమా విషయానికొస్తే, AA22 హై బడ్జెట్‌తో తెరకెక్కనున్న మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోంది. బన్నీని ఎప్పుడూ చూడలేని పవర్ ఫుల్ రోల్‌లో చూడబోతున్నాం. ప్రస్తుతం అట్లీ స్క్రిప్ట్, సెట్ డిజైన్, మ్యూజిక్ పనులపై దృష్టి పెట్టగా, రెగ్యులర్ షూటింగ్ కి రంగం రెడీ అవుతుంది. ఈ సినిమాతో అట్లీ, బన్నీ ఇద్దరూ కొత్త రికార్డులు సెట్ చేయాలనే లక్ష్యంతో ఉన్నారని తెలుస్తోంది. ఇక మ్యూజిక్ పక్కాగా ఉంటే హైప్ మరింత పెరగడం ఖాయం అనే టాక్ కూడా వినిపిస్తుంది.